నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
అనంతపురం | శ్రీ సత్యసాయి
బుధవారం | 05 ఫిబ్రవరి 2025 | పేజీలు 17

## అనంత హార్టికల్చర్ కాంక్లేవ్ కార్యక్రమం కోసం
# పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలి

**అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**



అనంతపురం, మేజర్ న్యూస్ ప్రతినిధి

ఈనెల 5వ తేదీన జాతీయస్థాయిలో నిర్వహించే అనంత హార్టికల్చర్ కాంక్లేవ్ కార్యక్రమం కోసం పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. మంగళవారం అనంత పురం నగరంలోని బళ్లారి రోడ్ లో ఉన్న ఎంవైఆర్ కన్వెన్షనల్ హాల్ లో ఈనెల 5వ తేదీన నిర్వహించే అనంత హార్టికల్చర్ కాంక్లేవ్ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలోని బళ్లారి రోడ్ లో ఉన్న ఎంవైఆర్ కన్వెన్షనల్ హాల్ లో బుధవారం ఉదయం 9 గంటల

మిగతా 3లో



## రాష్ట్రమంతా
# ఒక లెక్క..
## అనంతలో
# మరో లెక్క..

**రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికీ రేషన్ సరుకుల సరఫరా అత్యంత సాఫీగా కొనసాగుతోంది. కానీ అనంతపురం జిల్లా కేంద్రంలోని అర్బన్ నియోజకవర్గ పరిధిలో మాత్రమే ఇంటింటికి రేషన్ సరుకుల సరఫరా వ్యవహారం అటకెక్కింది. ఈ అంశానికి సంబంధించి అనంతపురం అర్బన్ నియోజకవర్గం పరిధిలో 50 డివిజన్లు, నాలుగు మేజర్ పంచాయతీలు ఉన్నాయి.**

అటకెక్కిన ఇంటింటికి రేషన్ సరఫరా

**చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు**

**రేషన్ బియ్యం తప్పుదారి పట్టించేందుకు కుట్ర**

**తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రేషన్ కార్డుదారులు**



అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :

జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా సివిల్ సప్లై అధికారి కూడా ఇక్కడే ఉంటున్నారు. అయితే అత్యంత సాఫీగా రాష్ట్రవ్యాప్తంగా ఎలాంటి ఆటంకం లేకుండా ఇంటింటికి రేషన్ సరుకుల సరఫరా కార్యక్రమం వాహనాల ద్వారా సాగిపోతుంటే అనంతపురం అర్బన్‌లో మాత్రం ఆ వ్యవహారం పూర్తిగా అటకెక్కింది. ఈ వ్యవహారంలో కనీసం ఉన్నతాధికారులు కూడా పట్టించుకోకుండా చూసి చూడనట్లు చోద్యం చూస్తున్న అంశంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**ఏది అడ్డంకి :** గత ప్రభుత్వ హయాంలో జగనన్న వాహనాల ద్వారా రేషన్ సరుకులను అత్యంత ప్రతిష్టాత్మకంగా లబ్ధిదారులకు ఎలాంటి ఆటంకం కలగకుండా వారి ఇంటి వద్దనే సరుకులను ఎంతో సాఫీగా అందించేవారు. ఈ పథకాన్ని న్ని రాష్ట్రంలో ఏర్పడిన కొత్త ప్రభుత్వం కూడా కొనసాగించేందుకు చర్యలు తీసుకుంది.

మిగతా 3లో




సూర్య కథనానికి స్పందన

డబ్బులు వసూలు చేస్తే
# కఠిన చర్యలు..
## ఆర్ఐఓ వెంకటరమణ నాయక్..

**ప్రకటనలకు మాత్రమే పరిమితం అవుతారా.. కార్యాచరణలోకి దిగుతారా..?**

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్రాక్టికల్ వసూల్.. శీర్షికన నేటి దినపత్రిక సూర్యలో మంగళవారం ప్రచురితమైన కథనానికి స్పందన వచ్చింది. ఆర్ ఐ ఓ వెంకటరమణ నాయక్ స్పందిస్తూ... పత్రికా ప్రకటన విడుదల చేశారు.

మిగతా 2లో

## సబ్ రిజిస్ట్రార్ శాఖలో...
## స్టాంప్ వెండర్ల
# వసూళ్ల దందా..

## నాన్ జ్యుడిషియల్ పేపర్లు అధిక ధరలకు విక్రయాలు..

**డాక్యుమెంట్ రైటర్లు హవా..**

**వచ్చిన ఆదాయంలో అధికారులకు వాటాలు....**

**ధరలపై ప్రశ్నిసై స్టాంప్ పేపర్లు లెవంటున్న వెండర్లు**

**అధికారులు పరివేక్షణ లోపం..**

గుత్తి, మేజర్ న్యూస్:

నిబంధనలు విరుద్ధంగా నాన్ జ్యుడీషియల్ పేపర్లు విక్రయాలు సాగుతున్నాయి.. అస్తులు రిజిస్ట్రేషన్లు బ్యాంకు ఇతర రుణాలు స్థిరాస్తి బప్పంద పత్రాలు విద్యార్థుల ఉపకార వేతనాలు.ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు అఫిడపిట్. తదితర అవసరాలకు.. ఏంతో అవసరం అదే అసరగా తీసు కున్న స్టాంప్ వెండర్ల ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నారు.. ప్రభుత్వం నిర్థేంచించిన ధర కంటే ఆధిక ధరలం విక్రయా లు చేస్తు సామాన్యుల నడ్డివిడుస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్ లో రూ.50, రూ.100 విలువైన స్టాంప్ పేపర్లు. అమ్మకాలు జరుగుతున్నాయి..వెండర్ల ఒక్కొక్క స్టాంప్ పేపరు ధర కంటే మూడింతలు అధిక ధరలు విక్రయాలు చేస్తున్నారు.. ఇప్పటికే ప్రభుత్వం అందిస్తున్న కమీషన్ తోనే విక్రయాలు చేపట్టాల్సిన వెండర్ల అందినకాడికి. దండుకుంటున్నారు...

మిగతా 2లో



**ఇటీవల ఆన్లైన్ స్టాంప్ పేపర్లు విక్రయాలపై రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్. పేపర్లు విక్రయాలు అమల్లో వచ్చింది. భూమి క్రయ విక్రయాలకు స్టాంప్ పేపర్లు కొనాలంటే అధిక మొత్తంలో చెల్లించాల్సి వస్తున్నదని బాధితులు వాపోతున్నారు.**

## సూర్య దేవాలయంలో వైభవంగా రథసప్తమి వేడుకలు

**కమనీయం... శ్రీ ఛాయా, ఉష సమేత సూర్యనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవం**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బూదగవిలో వెలసిన అతి ప్రాచీన సూర్యదేవాలయంలో రథసప్తమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ జీర్ణోద్ధరణ వ్యవస్థాపకులు శ్రీ కాశీభట్ల అనంత రామ శర్మ పర్యవేక్షణలో, శ్రీ సూర్యనారాయణ స్వామి సేవా సమితి అధ్యక్షులు చిత్రగుడి చిరంజీవి, మహేంద్ర గౌడ్, సేవా సమితి ప్రతినిధుల ఆదేశాల మేరకు ఆలయ అర్చకులు ప్రకాష్ స్వామి ఉదయం ఐదు గంటల నుంచి 7గంటల వరకు షోడశోపచార, ఈశ్వరునికి పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, సూర్యునికి మహాసార పూర్వక అరుణ రుద్రాభిషేకం, మహా మంగళహారతి నిర్వహించారు. తదుపరి శ్రీ చాయ ఉష సమేత శ్రీ సూర్యనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని అర్చకులు వేదమంత్రాల నడుమ వేడుకగా, అత్యంత వైభవంగా జరిపించారు. ఉదయం 9.30 నుంచి 12గంటల వరకు మహాగణపతి హెూమం, నవగ్రహ హెూమం, మృత్యుంజయ హెూమం, ఆయుష్య హెూమం, రుద్ర స్వాహాకార హెూమం,

మిగతా 3లో

## కరాటేలో సత్తా చాటిన
# శ్రీ చైతన్య విద్యార్థిని ప్రణతి



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం ఆదిమూర్తి నగర్ శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం 9 వ బ్రాంచి పాఠశాలకు చెందిన ఆర్. ప్రణతి 4వ తరగతి విద్యార్థిని వైజాగ్‌లో జరిగిన ఇంటర్నేషనల్ కరాటే ఈవెంట్ లో తన ప్రతిభను చాటి ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ ను సాధించింది. ఈ సందర్భంగా ఏజీఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రణతి కరాటే లో ప్రతిభకనపరిచి ప్రథమ స్థానములో నిల్వడాన్ని హర్షించారు. అమ్మాయిలు అన్ని రంగాల లో తమ ప్రతిభను చాటాలని తెలియచేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శాంత, డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్ తిరుమలేశ్వర రెడ్డి, డీన్ గంగాధర, ప్రైమరీ ఇంచార్జి దీప ప్రీ-ప్రైమరీ ఇంచార్జి బతుల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ ఢీకొని యువకుడు దుర్మరణం
### ఇద్దరికి తీవ్ర గాయాలు



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం పట్టణ శివారు ప్రాంతంలోని అనంతపురం రోడ్డు ప్రధాన రహదారిపై ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న సంఘటనలో గుమ్మగట్ట మండలం భూప సముద్రం గ్రామానికి చెందిన గొల్ల మంజునాథ (32) అనే యువకుడు దుర్మరణం పాలయ్యాడు. స్థానికులు , పోలీసులు తెలిపిన వివరాల మేరకు శివమాల ధరించిన గొల్ల మంజునాథ రాయదుర్గం నుండి తన సొంత గ్రామమైన భూప సముద్రానికి ద్విచక్ర వాహనంపై శివమాల ధరించిన తన తోటి మిత్రులతో కలిసి వెళుతూ స్పీడ్ బ్రేకర్ వద్ద వాహనం స్పీడ్ తగ్గించాడు. అతిగా మద్యం సేవించిన మత్తులో ట్రాక్టర్ డ్రైవర్ వేగంగా వచ్చి వెనుక నుండి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంలో వెళుతున్న ముగ్గురు యువకులు కింద పడ్డారు. ట్రాక్టర్ టైర్లు మంజునాథ ఛాతి పై వెళ్ళడంతో తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. చిత్రలింగ, మంజు అనే యువకులు తీవ్రంగా గాయాలపాల య్యారు. గాయపడిన మంజునాథ, చిత్రలింగలు చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై అర్బన్ సీఐ జయ నాయక్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# రాతిదూలాల లాగుడు పోటీ విజేత ఆత్మకూరు ఎస్విఎం బుల్స్



కుందుర్పి, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన కుందుర్పిలో మంగళ వారం నిర్వహించిన రాతిదూల లాగుడు పోటీలలో ప్రథమ విజేతగా ఆత్మకూరుకు చెందిన ఎస్వియం బుల్స్ (3013 ఆడుగులతో) దక్కించు కున్నాయి. మండల కేంద్రమైన కుందుర్పిలో ప్రతి సంవత్సరం జరిగే వెంకటేశ్వరస్వామి బ్రహ్మ రథోత్సవాలలో భాగంగా ఆనవాయితీ నిర్వహించే రాతిదూలాలు లాగుడు పోటీలు మంగళవారం స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో నిర్వహించారు. ఈ రాతిదూలం లాగుడు పోటీలలో మొదటిబహుమతి (3003 అడుగులు) ఆత్మకూరు మండలం తోపుదుర్తి ఎస్విఎం బుల్స్ మొదటి బహుమతి రూ.30,000ను గ్రామ పెద్దలు అందచేశారు. రెండవ బహుమతి కర్ణాటక రాష్ట్రం బళ్ళారి ఆనందరెడ్డి ఎద్దులు (1513 అడుగులు)కి ఏపిటిఎప్ ఉపాధ్యాయ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో సంఘం నేత బీసీ తిమ్మప్ప చేతులు మీదుగా ఇరవైవేలు అందించారు. తృతీయ బహుమతి కళ్యాణదుర్గం మండలం గొళ్ళవెంకన్న ఎద్దులు (661అడుగులు)కు కుందుర్పి ఎస్కే గంగాధర పదివేలు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మారుతీశ్వరి రామ్మూర్తి, ధర్మకర్త సత్యనారాయణ శాస్త్రి కుందుర్పి మాండ్లిచెరువు అధ్యక్షులు రామ్మూర్తి నాయుడు, ఉపాధ్యక్షులు లోకేష్, హెడ్ కానిస్టేబుల్ అక్కులన్న గ్రామపెద్దలు మల్లికార్జున, లక్ష్మణమూర్తి రాజగోపాల్, వార్డ్ మెంబర్లు మంజునాథ్, ఈరలింగ, హనుమంతరాయుడు, ఎపిటిఎఫ్ నాయకులు బొమ్మయ్య, ఈరప్ప, మంజునాథ్, రామకృష్ణ రవికుమార్, మైలారప్ప మారుతీష్, రామన్న తదితరులు పాల్గొన్నారు.

# సబ్ రిజిస్ట్రార్ శాఖిలో.. స్టాంప్ వెండర్ల వసూళ్ల దందా..

▸▸ మొదటి పేజీ తరువాయి



**అసలు ధర కంటే అదనంగానే...**

పట్టణంలోని సబ్ రిజిస్టర్ శాఖ పరిధిలో 14 మంది స్టాంప్ వెండర్లు ఉన్నారు వీరు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఇండెంట్ పెట్టి స్టాంప్ పేపర్లు కొనుగోలు చేస్తుంటారు.ప్రభుత్వం వీటి విలువ ఆధారంగా స్టాంప్ పేపరు విక్రయాలపై నిర్ధేంచించిన కమీషన్ ను కొనుగోలు సమయంలోనే చెల్లిస్తోంది..కాగా అధిక ధరలు విక్రయింతడం గమనార్హం. చేస్తున్నారు.. నిబంధనలు ప్రకారం విక్రయాలు చేయాల్సిన స్టాంప్ పేపర్లు ను ఇష్టారాజ్యంగా అమ్ముతున్న అధికారులు తేలిసి తెలియనట్టు వ్యవహరిస్తున్నాట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్టాంప్ పేపరు మీద 50 శాతం గరిష్టంగా 75 శాతం తీసుకుంటున్నారు. ల రూ 50 ల స్టాంప్ పేపరు రూ 250 ల కు,రూ100 ల స్టాంప్ పేపరు రూ 400 నుండి 600 వరకు అధికంగా ధరకు విక్రయింస్తున్నారన్నారు. ఈ తతాంగం సబ్ రిజిస్టర్ అధికారి కి తేలిసిన తేలియనట్టు వ్యవహరించడం అంతార్యం ఏమటని అనుమానం వ్యక్తం అవుతున్నాయి....అధిక ధరలపై ప్రశ్నిసై వారికి స్టాంప్ పేపర్లు లేవని చేప్పడంతో తప్పని పరిస్థితి లలో స్టాం ప్ వెండర్ల చేప్పినంత ఇవ్వాల్సిందే..

**పిర్యాదు చేస్తే లైసెన్స్ రద్దు చేస్తాం : సబ్ రిజిస్ట్రార్**

స్టాంప్ వెండర్లు అధిక ధరలకు స్టాంప్ పేపర్లు విక్రయాలు చేస్తున్నాట్లు. పిర్యాదు చేస్తే వారిపై చర్యలు తీసుకోని వారి లైసెన్స్ రద్దు చేస్తామని.సభ్ రిజిస్టర్ అహమ్మద్ అలీ తేలియజేశారు.. అంతేకాకుండా స్టాంప్ వెండర్లు నిబంధనల మేరకు లైసెన్స్ ప్రకారం వారి కేటాయించిన ప్రాంతాల్లో మాత్రమే స్టాంప్ పేపర్లు విక్రయాలు చేయాలి అలా కాకుండా ఏక్కడపడితే అక్కడ విక్రయాలు. చేయకూడదు.. స్టాంప్ పేపర్లు అధిక ధరల.విక్రయాలపై విచారణ. చేపడుతామని అయన పేర్కొన్నారు.

**ఆధికారులు దృష్టి పెట్టాలి...**

ఆధికారులు స్టాంప్ పేపర్లు అధిక ధరల.విక్రయాలపై దృష్టి పెట్టాలి.. స్టాంప్ వెండర్లు కమీషన్ పైనే విక్రయించుకోనేలా చర్యలు తీసుకోవాలి .ఆధికారులు లే వారికి కొమ్ము కాస్తుండటంతో వెండర్లు మరింత రేచ్చిపోతున్నాట్లు అరోపణలు..



# వాసవి మాత నూతన వెండి ఉత్సవ విగ్రహం
### కనేకల్ ఆర్యవైశ్యులు చేయూత



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రంలో వెలిసిన శ్రీ కన్యకా పరమేశ్వరి వాసవి మాత దేవాలయం నందు నేటి వరకు పంచలోహములతో అమ్మవారు ఉత్సవ విగ్రహం ఉండేది. ఆర్యవైశ్యులు చేయూతతో దాదాపు 15 కేజీల వెండితో అమ్మవారి విగ్రహం ప్రభావలి చేయించారు. మంగళవారం శ్రీ కన్యకా పరమేశ్వరి వాసవి మాత వెండి ఉత్సవ విగ్రహాన్ని ప్రభావలిని ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఏడి తిమ్మప్ప రాఘవేంద్ర గుప్తా చంద్రశేఖర్ గుప్తా బద్రీనాథ్ ఆర్యవైశ్యులు అందుకున్నారు. గతంలో అమ్మవారి ఊరేగింపునకు పంచలోహములతో ప్రతిష్టించిన అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగించే వారని తెలిపారు. ఆర్యవైశ్యులు సాయ సహకారాలతో శ్రీ కన్యకా పరమేశ్వరి వాసవి మాత వెండి ఉత్సవ విగ్రహం ప్రభావలి చేయించడం జరిగిందన్నారు. వీరితోపాటు రాజా సుబ్బయ్య, సత్యనారాయణ, సతీష్, యోగేశ్వర్, సాయి చరణ్ తదితర ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు..

▸▸ మొదటి పేజీ తరువాయి

అనంతపురము జిల్లాలోని అన్ని ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యలకు ప్రిన్సిపల్స్ రాబోయే ప్రయోగ పరీక్షలకి సంబంధించి విద్యార్థులను మభ్యపెట్టి అనవసరమైన ప్రలోభాలకు గురిచేసి ఎక్కువ మార్కులు వేయిస్తామని, విద్యార్థుల నుండి లేదా వారి తల్లిదండ్రుల నుండి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని ఆర్ ఐ ఓ కార్యాలయానికి ఫిర్యాదు అందింది. కావున జిల్లాలోని అన్ని ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యలకు, ప్రిన్సిపల్స్ లకు తెలియచేయడం ఏమనగా ఎటువంటి ఫిర్యాదు అయిన ధ్రువీకరించబడితే చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని కళాశాల గుర్తింపును రద్దు చేసేందుకు సిఫార్సు చేస్తామని పేర్కొన్నారు. అయితే ఆర్ ఐ ఓ ప్రకటనలకు మాత్రమే..? లేక క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి కార్యాచరణలోకి దిగుతారా వేచి చూడాలి..

# సుంకులమ్మ రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలవ



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్లు మండల పరిధిలోని మాల్యం గ్రామం నందు సుంకులమ్మ దేవి రథోత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ రథోత్సవంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ విప్ రాయదుర్గం శాసనసభ్యులు కాల్వ శ్రీనివాసులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఉదయాన్నే మడుగు తేరు ముందు ప్రత్యేక ముగ్గులు వేయించి బలిహారం సమర్పించి రథోత్సవం కి ప్రత్యేక పూజలు నిర్వహించి మడుగు తేరు లాగారు. ఈ కార్యక్రమంలో శరభన గౌడ, ప్రభాకర, అశోక్, చంద్రశేఖర్, ఎల్లప్ప, బసవరాజు, వన్నూరు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రథ సప్తమి



**పామిడి, మేజర్ న్యూస్ :** రథసప్తమి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనంత గజ గరుడ లక్ష్మినారాయణస్వామి ఆలయ ంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం స్వామి వారి ఉత్సవ విగ్రహానికి రథోత్సవం నిర్వహించారు. ఈ రథోత్సవంలో సరస్వతీ విద్యా మందిరం నిట్టూరు నిలయం విద్యార్థులు కోలాటం ఆడడం ఎంతగానో ఆకట్టుకుంది. భక్తులకు తీర్థ, ప్రసాదాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, అర్చకులు, ఉ పాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల బోధన, అభ్యసనకు ఉపయోగించే సాధనలను పరిశీలించిన జిల్లా కో ఆర్డినేటర్ రాజ్ కుమార్





**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ఎస్టీ కాలనీ ప్రాథమిక పాఠశాల నందు మంగళవారం ఉపాధ్యాయుల బోధన మరియు అభ్యసనకు ఉపయోగించే సాధనలను పరిశీలించిన జిల్లా కోఆర్డినేటర్ రాజ్ కుమార్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోధన అభ్యాసాలతో విద్యార్థులకు పాఠాలు ఆసక్తికరంగా రూపొందించవచ్చు అని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రపంచ స్థాయి ప్రమాణాలు కూడిన విద్యా బోధన అందించేందుకు విద్యార్థులకు టీచ్ అండ్ టూల్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. మొదటగా ఆయన మండలంలోని ఎస్టీ కాలనీ ప్రాథమిక పాఠశాలను సందర్శించి నాలుగవ తరగతి తెలుగు బోధన ఎలా జరుగుతుంది అని దాదాపు 40 నిమిషాల పాటు ఓపికగా పరిశీలన చేశారు. ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ బడులలో జరుగుతున్నదని అన్నారు. ఇందులో తరగతిలో ఉపాధ్యాయుడు బోధించే అంశాలను నమోదు చేయడం ద్వారా విద్యార్థులకు ఏ స్థాయిలో పాఠ్యాంశాలను గుర్తు చేసుకుంటారు, మరియు తరగతిగదిలోఉపాధ్యాయుడు ఎటువంటి పొరపాట్లు తావులేకుండా సరైన బోధన పరికరాలను ఉపయోగించి పాఠ్యాంశాలను వివరించడం ద్వారా విద్యార్థులకు సులభతరంగా అర్థమవుతుందని అన్నారు. తరగతి గదిలో జరిగే బోధన ప్రక్రియ ఎప్పటికప్పుడు అసెస్ చేయడం ద్వారా భవిష్యత్తులో జరిగే ఉపాధ్యాయుల శిక్షణ మరియు పాఠ్యాంశ నిర్మాణాలకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఎనిమిదవ తరగతిలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు దాదులురయ్య చేసిన పాఠ్యాంశ బోధనను పరిశీలించారు, వారికి తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది కార్యక్రమంలో ఉపాధ్యాయుడు శివయ్య చారి, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ లు ఆదిలక్ష్మి, వెంకట రమణ పాల్గొన్నారు.

# గందరగోళం.. సర్వ సభ్య సమావేశం

## కోరం లేకుండా ఎలా సమావేశం నిర్వహిస్తారు?

## నేలపై బైఠాయించి నిరసన తెలిపిన ఎంపీటీసీలు

### కోరం ఉండడంతోనే సమావేశం నిర్వహించామంటున్న ఎంపీడీఓ

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** స్థానిక మండలపరిషత్ కార్యాల యంలో ఎంపీపీ విద్యావతి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో గందరగోళం నెలకొంది. కోరం లేకుండానే సమావేశం ఎలా నిర్వహిస్తారంటూ వడ్రహెు న్నూరు ఎంపీటీసీ అరుణ్ కుమార్, పల్లేపల్లి ఎంపీటీసీ రాజు నేలపై బైఠాయించి నిరసనకు దిగారు. కుర్చీలలో కూర్చోవాలని అధికారులు కోరినా మా పనులు జరగనప్పుడు, మాతో సంబం ధం లేకుండా ఎంపీటీసీ నిధులు ఇతరులకు కెటాయించి మాకు విలువ ఇవ్వనప్పుడు కుర్చీలపై ఎందుకు కూర్చోవాలని వారు ప్రశ్నించారు. కోరం కూడా లేకుండా సమావేశం నిర్వహించడంలో ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదన్నారు. 11 మంది సభ్యులలో కేవలం ముగ్గురు మాత్రమే హాజరైతే సమావేశం ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. ఇందుకు ఎంపీడీఓ కొండన్న స్పందిస్తూ కోరం కోసం 12 గంటల వరకు వేచి చూసి, మూడవ వంతు సభ్యులు (నలుగురు) హాజరైన తరువాతే సమావేశం ప్రారంభించామన్నారు. రిజిష్టర్ లో ఎంపీపీ



విద్యావతితో పాటు ఉడేగోళం ఎంపీటీసీ లక్ష్మి, వేపరాల ఎంఎంటీసీ మదీనా, జుంజురాంపల్లి ఎంపీటీసీ సురేష్ సంతకాలు చేసిన తరువాతే సమావేశం ప్రారంభించినట్లు తెలిపారు. అందులో ఎంపీటీసీ సురేష్ సంతకం చేసి బయటకు వెళ్లారని వివరణ ఇచ్చారు. అంతకు ముందు జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో అధికారుల తప్పిదాల వల్ల తమ పంచాయితీ బ్యాంక్అకౌంట్ బ్లాక్ అయి నాలుగు నెలలు గడుస్తున్నా పట్టించు కోవడం లేదని అధికారుల తీరుపై వడ్రహెున్నూరు సర్పంచ్ అశోక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మా పార్టీ అధికారంలో ఉండి, టీడీపీ కి చెందిన సర్పంచ్ గా ఏ చిన్న పనులు చేయలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. చేసిన పనులకు బిల్లులు కూడా జమ కావడం లేదని మండిపడ్డారు. టీడీపీ సర్పంచ్ గా నాకే ఈ పరిస్థితి ఉంటే, మిగిలిన పంచాయితీల్లో పరిస్థితి ఎలా ఉంటుందో అంటూ అనుమమానం వ్యక్తం చేశారు. అధికారులు చేసిన తప్పుల వల్ల క్లాప్ ఉద్యోగుల (పారిశుధ్య కార్మికుల) కు వేతనాలు ఇవ్వలేక పోతున్నామని ఆందోళన చెందారు. ఇప్పటికైనా అధికారులు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. అనంతరం ఆయా శాఖల అధికారులు తమ తమ నివేదికలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఓ శ్రీనివాస్ రెడ్డి, ఈఓపీఆర్డీ మురళీ కృష్ణ, ఎంఈఓ2 రమేష్‌తో పాటు ఆయాశాఖల అధికారులు హాజరయ్యారు.

## బిసి కార్పొరేషన్ సబ్సిడీ రుణాల యూనిట్లను పెంచాలి

### - ధర్మ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** బిసి కార్పొరేషన్ సబ్సిడీ రుణాల యూనిట్లను పెంచాలని బీసీ కార్పొరేషన్ కార్యనిర్వాహక అధికారి సుబ్రహ్మణ్యంకి ధర్మ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సంధర్భంగా ధర్మ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరాంజనేయులు మాట్లాడుతూ అనంతపురం జిల్లా వెనుకబడినటువంటి జిల్లా బీసీలు ఎక్కువ సంఖ్యలో ఉన్నటువంటి జిల్లా నిరుద్యోగులు ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నారు. స్వయం ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్నటు వంటి బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల యూనిట్లను మండలానికి 35 చొప్పున కేటాయించడం అయినది ఈ యొక్క కేటాయింపుల వలన చాలామంది నిరుద్యోగులు ఈ అవకాశాన్ని కోల్పో యే అవకాశం ఉన్నది. కావున బిసి కార్పొరేషన్ ద్వారా మంజూరైనటు వంటి సబ్సిడీ రుణాల యూనిట్లను పెంచి ఒక్కొక్క గ్రామానికి 15 నుంచి 20 మంది లబ్ధిదారుల కు సబ్సిడీ ద్వారా రుణాలు ఇచ్చే అవకాశం కల్పించాలని కోరడం జరిగింది. అలాగే ఈ సబ్సిడీ రుణాలకు దరఖాస్తులు చేసుకోదలచి నటువంటి నిరుద్యోగులు అందరూ కూడా కేవలం మూడు రోజులు మాత్రమే గడువు ఉన్నందువలన ప్రతి ఒక్కరు కూడా త్వరగా దరఖాస్తులు చేసుకోవాలని చెప్పి ప్రతి ఒక్కరికి తెలియజేస్తున్నారు.

## అనంత హార్టికల్చర్ కాంక్లేవ్ కార్యక్రమం కోసం పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

నుంచి సాయంత్రం 5 గంటల వరకు అనంత హార్టికల్చర్ కాంక్లేవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అన్ని శాఖల అధికా రులు వారికి కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి అందరూ సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్లను, ఐడి కా ర్డులను సిద్ధం చేయాలని డిపిఓకు సూచించారు. ఈ కార్యక్రమానికి ఎవరెవరు వస్తున్నారు అనేది ముందు గానే చూసుకొని వారికి ఒక అధికారిని అటాచ్ చేయాలని, అతిథులకు వసతి సౌకర్యాలు కల్పించా లని, ఇందుకోసం 23 మంది లైజన్ అధికారులను నియమించగా, వారికి శిక్షణ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే వారికోసం భోజన ఏర్పాట్లు చక్కగా చేయాలని డిఎస్ఓను ఆదేశించారు. స్టేజిపై సీటింగ్ ఏర్పాట్లు చేయాలని అనంతపురం తహసీ ల్దార్‌కు సూచించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి పిపిటిని ఫైనలైజ్ చేయాలని, స్టాల్ ఏర్పాట్లు జాగ్రత్తగా చేయాలన్నారు. స్టేజిపై పుష్పాలంకరణ ఆకర్షణీయంగా చేపట్టాలన్నారు. అవసరమైన ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని, రిజిస్ట్రేషన్ డెస్క్ ఏర్పాటు చేయాలని, కార్పొరేట్ స్థాయిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్ల లేకుండా ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, ఆర్డీఓ కేశవనాయుడు, అడిషినల్ ఎస్పి రమణమూర్తి, డిఎస్పి వెంకటేశ్వర్లు, హార్టికల్చర్ డిడి నరసింహారావు, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఉమామహేశ్వరమ్మ, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ మల్లికార్జున, జడ్పి సిఈఓ ఆర్.రామచంద్ర రెడ్డి, సిపిఓ అశోక్ కుమార్, డ్వామా పిడి సలీమ్ భాష, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, డిఐపిఆర్ఓ గురుస్వామి శెట్టి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిపిఓ నాగరాజు నాయుడు, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, ఎన్ఐసి డిఐఓ రవిశంకర్, డీఎస్డిఓ ప్రతాపరెడ్డి, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, మార్కెటింగ్ ఏడి సత్యనారాయణ చౌదరి, హార్టికల్చర్ ఎడిఏ ఫిరోజ్ ఖాన్, హార్టికల్చర్ అధికారి పల్లవి, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రమంతా ఒక లెక్క... అనంతలో మరో లెక్క...

▸▸ మొదటి పేజీతరువాయి



అయితే అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో మాత్రమే దీనికి అడ్డంకిగా చర్యలు చేపట్టారు. దీంతో జిల్లా కేంద్రంతో పాటు చుట్టుపక్కల ఉన్న పంచాయతీలోని వారు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రేషన్ షాపుల వద్ద ఉదయం నుంచి సాయంత్రం రాత్రి సమయాలలో కూడా రేషన్ కోసం క్యూ లైన్ లలో వేచి ఉండాల్సిన దౌర్భాగ్య పరిస్థితి నెలకొంది.

### చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు

రేషన్ సరుకుల వ్యవహారం అనేక జిల్లాలలో అత్యంత సాఫీగా కొనసాగుతోంది. అక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రజలకు సేవ చేసే దృక్పథంతో ఈ అంశాన్ని కొనసాగిస్తున్నారు. కానీ అనంతపురం అర్బన్ లో మాత్రం ఈ వ్యవహారం పూర్తిగా భిన్నంగా తయారైంది. దీంతో జిల్లా కేంద్రానికి సంబంధించిన ఉన్నతాధికారులు ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోకుండా గప్ చుప్ గా వ్యవహరించడం పై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇందులో భాగంగా ఉన్నతాధికారులకు పూర్తి నివేదికలతో వారు అడ్డంకి చెబుతున్నారా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఈనెల ఎలాంటి పరిస్థితుల్లోనూ తప్పనిసరిగా వాహనాల ద్వారా రేషన్ సరుకులను సరఫరా చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఉత్తర్వులను కూడా అందించినట్లు వాహన యజమానులు చెబుతున్నారు. కానీ రేషన్ షాపుల వద్ద వాహనదారులకు సరుకులు అందించే లేదు అని వారు తెగేసి చెబుతున్నారు. జిల్లాలో రేషన్ సరుకుల సరఫరా వ్యవహారం అత్యంత సాఫీగా సాగాల్సిన తరుణంలో ఇలా ఎందుకు అడ్డుకుంటున్నారు అనే అంశంపై విభిన్న ప్రశ్నలు పెద్ద ఎత్తున ఉత్పన్నమవుతున్నాయి.

### తప్పుదారి పట్టించేందుకు కుట్ర పన్నారా?

ప్రభుత్వం సరఫరా చేస్తున్న సరుకుల ఇంటింటికి రవాణా అంశానికి సంబంధించి అడ్డు చెప్పడానికి అనేక కారణాలను చెబుతున్నారు. ఒక్కొక్క రేషన్ డీలర్ 10 నుంచి 20 బస్తాల బియ్యం వారికి అందించాలని దీంతో గత నెల 1200 నుంచి 1500 బియ్యం ప్యాకెట్లను తప్పుదారి పట్టించి ఇతర రాష్ట్రానికి యదేచ్ఛగా తరలించారని తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి. ఇందులో పెద్దల హస్తం ఉండడంతో తీవ్రమైన విమర్శలు వచ్చినప్పటికీ ఉన్నతాధికారులు ఎలాంటి జోక్యం చేసుకోకుండా చోద్యం చూస్తున్నారని తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఈ వ్యవహారంలో ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి ఇంటింటికి రేషన్ సరుకుల సరఫరా వ్యవహారం సాఫీగా సాగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## కమనీయం... శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం

### వందలాదిగా తరలివచ్చిన భక్తజనం





**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహెూబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో రథసప్తమి పర్వదినం సందర్భంగా మంగళవారం శ్రీదేవి, భూదేవి సమేత నరసింహ స్వామి కళ్యాణ మహెూత్సవం కమనీయం, నయన మనోహరం, నేత్రానందంగా ఆలయ అర్చకుల వేద మంత్రోక్షరణల నడుమ అశేష జన వాహిని మధ్య అత్యంత వైభవంగా జరిపించారు. దేవాలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్ బాబు దంపతుల చేతుల మీదుగా వివాహ క్రతువు నిర్వహించగా ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యులు శ్రీవారి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. వేకువ జామునే ఆలయ అర్చకులు మయూరం బాలాజీ చార్యులు, గుండురావు, రామకృష్ణ, సత్య, సాయి శ్రీనివాస్ నరసింహ స్వామి మూలమూర్తికి విశేష పూజలు జరిపారు. అనంతరం ఆమిద్యాల గ్రామం నుంచి ఊరేగింపుగా ఆలయానికి చేరిన సతీసమేత నరసింహస్వామి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలు, సుగంధ పరిమళాలతో అందంగా అలంకరించి కళ్యాణ వేదికపై కొలువు దీర్చారు. అర్చకుల వేదమంత్రాల నడుమ కళ్యాణ మహెూత్సవం ప్రారంభించారు. ద్వారకానాథ్ చార్యులు మంగళసూత్రాన్ని భక్తులకు చూపించి వారి ఆశీస్సులతో శ్రీదేవి, భూదేవి సమేత నరసింహ స్వామి కళ్యాణ వేడుకను కమనీయంగా జరిపించారు. స్వామి కళ్యాణాన్ని తిలకించేందుకు హాజరైన భక్తులు శ్రీదేవి, భూదేవి సమేత నరసింహస్వామి వారికి పెళ్లి కానుకలు సమర్పించారు. అంతకు మునుపు సతీ సమేత స్వామివారు సూర్యప్రభ వాహనం, గోవాహనం, హనుమంత వాహనం, గరుడ వాహనంపై కొలువుదీరి ఆలయ పురవీధుల వెంబడి విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. రథసప్తమిని పురస్కరించుకొని స్వామి కళ్యాణానికి హాజరైన సమస్త భక్తజనానికి ఇంద్రావతి గ్రామానికి చెందిన డాక్టర్ శ్రీరాములు వారి సతీమణి సాయి లీల ఉచిత అన్నదాన సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది దీపక్, మారుతి ప్రసాద్, లీలావతి, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, నాగేంద్ర, విశ్రాంత బ్యాంకు ఉద్యోగి ఓబులేసప్ప, తెదేపా నాయకులు గుర్రం నరేష్, మాజీ ఎంపీటీసీ చలపతి, కోనాపురం నరేష్, రామాంజనేయులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## సూర్య దేవాలయంలో వైభవంగా రథసప్తమి వేడుకలు

▸▸ మొదటి పేజీ తరువాయి



మహా సౌర పూర్వక అరుణ హెూమం, దుర్గాసూక్త హెూమం, మహా పూర్ణాహుతి, క్రతువు వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ శాస్త్రంగా నిర్వహించారు. రథసప్తమిని పురస్కరించుకొని రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక నుంచి వేలాదిగా భక్తజనం తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం విశేషంగా తరలివచ్చిన భక్తులతో నూతన శోభను సంతరించుకుంది. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వై మధుసూదన్ రెడ్డి ఆదిత్యన్ని దర్శించుకుని స్వామి ఆశీర్వచనం తీసుకున్నారు. పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. అదేవిధంగా హరీష్ కుమార్ యాదవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి, వైద్యులు భక్తులకు అన్ని రకాల వైద్య పరీక్షలు జరిపి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. శ్రీ సూర్యనారాయణ స్వామి సేవా సమితి సభ్యులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన సంతర్పణ జరిపించారు. సూర్యనారాయణ స్వామి దర్శనార్థం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గుంతకల్ డిఎస్పి ఆదేశాల మేరకు ఉరవకొండ అర్బన్ సీఐ మహానంది, ఎస్సై జనార్ధన్ నాయుడు పర్యవేక్షణలో ప్రత్యేక పోలీసు బందోబస్తు నిర్వహించారు.

**CHANGE OF NAME**

I, CHAND SAHEB MAHAMAD SAJID (Old Name) Residing at D.No-240-3, Main Road, Gandlapenta, Sri Satya Sai District, AP - 515521, do hereby declare that I have changed my name From CHAND SAHEB MAHAMAD SAJID (Old Name) to **CHAND SAHEB MUHAMMAD SAJID** (New Name) hence forth my name being called as **CHAND SAHEB MUHAMMAD SAJID** for all purposes S/o CHAND SAHEB ABDUL QADIR.

**CHANGE OF NAME**

I, KODUKUREPALLI HASINABI (Old Name) Residing at D.No-10-823, Setty sab street, Kadiri Town, Sri Satya Sai District, AP-515 591, do hereby declare that I have changed my name From KODUKUREPALLI HASINABI (Old Name) to **KOLIMI HASINA** (New Name) hence forth. my name being called as **KOLIMI HASINA** for all purposes W/o USMAN.

### సూర్యప్రభ వాహనంపై

# విహరించిన ఖాద్రి లక్ష్మీ నారసింహుడు



**కదిరి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో మంగళ వారం రథసప్తమినీ పురస్కరించుకొని ఉదయం స్వామి వారికి నిత్య కైంకర్ రములు ఆస్థాన పూజలు ఆలయ అర్చకులు నిర్వహించారు. ఆపై స్వామి వారికి విశేష పుష్పాలంకరణ చేసి సూర్యప్రభ వాహనంపై కొలువుదీర్చి తిరుమాడ వీధులలో స్వామివారు భక్తులకు దర్శనం ఇచ్చారు. చీకటి నీ చీల్చి సమస్త లోకాలకు వెలుగులు పంచే వారు సూర్య భగవానుడని, ఉదయం బ్రహ్మ గా, మధ్యాహ్నం మహేశ్వరుడిగా, సాయంకాలం విష్ణువుగా తెల్లటి ఏడు గుర్రాల కతంపై శ్వేత పద్మాన్ని ధరించి దర్శనమిచ్చే భగవానుడు సూర్యుడు అని ఆలయ అర్చకులు వివరించారు. బాగా మాసంలో శుక్లపక్ష సప్తమని సూర్యుడు అవతరించిన రోజుగా సూర్య జయంతిగా జరుపుకుంటామని.. ఆ రోజునే రథసప్తమి గా పిలవబడుతోందని తెలియజేశారు. సూర్య ప్రభ వాహనంపై ఉన్న స్వామివారిని భక్తులు దర్శించుకొని పునీతులయ్యారు. కార్యక్రమంలో ఆలయ అధికారులతో పాటు అర్చకులు పాల్గొన్నారు.

### కరెక్షన్ చేయాలన్నా

# కరప్షనే..

**ప్రాక్టికల్స్ రికార్డులు దిద్దేందుకు డబ్బులు డిమాండ్ చేస్తున్న యాజమాన్యాలు...**

**ప్రయోగ పరీక్షల్లో మార్కులు రావాలంటే పైకం ఇవ్వాల్సిందేనా..**

**ఆర్ఐఓ ఉదాసీనతతో చెలరేగిపోతున్న యాజమాన్యాలు**

**ప్రకటనలకు పరిమితం కాకుండా చర్యలు తీసుకునేరా..?**







**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి**

కరెక్షన్ చేయాలన్నా కరెప్షనే.. ఏంటి దౌర్భాగ్యం.. ప్రైవేట్, కార్పొరేట్ ఇంటర్మీడియట్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థుల దుస్థితి ఇది. ప్రాక్టికల్స్ పరీక్షలు దగ్గర పడుతుండడంతో రికార్డులు కరెక్షన్ చేసేందుకు కూడా డబ్బులు డిమాండ్ చేయడం ఆయా విద్యాసంస్థల యాజమాన్యాలకు పరిపాటిగా మారింది. మరికొన్ని విద్యాసంస్థలు అయితే మొత్తం ఫీజు చెల్లిస్తేనే ప్రయోగ పరీక్షలకు అనుమతిస్తామని అల్టిమేటం జారీ చేశాయి. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు. పెండింగ్ ఉన్న అరకొర ఫీజులు కూడా కాస్త గడివిస్తే పూర్తిస్థాయిలో చెల్లిస్తామని వేడుకుంటున్నా.. ఆయా విద్యాసంస్థలు వినే పరిస్థితుల్లో లేకపోవడంతో విద్యార్థులు తల్లిదండ్రులు అధిక వడ్డీలకు అప్పులు చేయాల్సి వస్తుంది.

**ప్రయోగ పరీక్షల్లో మార్కులు వేయాలంటే పైకం చెల్లించాల్సిందే..**

ప్రయోగ పరీక్షల్లో మార్కులు వేయాలంటే డబ్బులు ఇవ్వాలని కొన్ని కళాశాలలోని ఇన్విజిలేటర్లు డిమాండ్ చేస్తుండడం గ్రహనీయం. తాము ఏం చేసినా జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు చర్యలు తీసుకోకపోవడం.. మరి ముఖ్యంగా ఇక్కడి ఆర్ఐఓ చూసి చూడనట్లు ఉదాసీనంగా వ్యవహరిస్తుండడంతో వారు చెలరేగిపోతున్నారు. ఈ విద్యా సంవత్సరం దాదాపు జిల్లా వ్యాప్తంగా 148 జూనియర్ కళాశాలలకు సంబంధించి 22,605 మంది విద్యార్థులు 73 పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు రాస్తున్నారు. మరి అన్ని వేల మంది విద్యార్థుల నుంచి డబ్బులు డిమాండ్ చేస్తున్నా.. తమకు ఫిర్యాదు వస్తే మాత్రమే చర్యలు తీసుకుంటామని ఇంటర్ బోర్డు అధికారులు సెలవిస్తుండడం సిగ్గుచేటు. ఇప్పటికైనా.. ఉదాసీనతను విడనాడి ప్రయోగ పరీక్షల కొరకు డబ్బులు డిమాండ్ చేస్తున్న విద్యాసంస్థల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి. అలా కాకుండా కేవలం పత్రిక ప్రకటనలకు మాత్రమే పరిమితమైతే.. జిల్లా కలెక్టర్ తీసుకోవాలి.

### విద్యుత్‌శాఖలో

# ఆధిపత్య పోరు..




**ఎస్ ఈ సీటుకే ఎసురెడుతున్న పైరవీదారులు..**

**దళిత ఉన్నతాధికారిని తప్పించేందుకు రాజకీయ ప్రయత్నాలు...**

**పర్ఫార్మెన్స్ బాగున్నా... పరేషాన్ చేస్తున్న ఇతర అధికారులు...**

**హాట్ టాపిక్‌గా మారిన అనంత సర్కిల్ ఎస్ఈ సీట్**

**అనంతపురం మేజర్ న్యూస్**

**అనంతపురం సర్కిల్ విద్యుత్ శాఖలో రోజురోజుకు ఆధిపత్యం మితిమీరిపోతోంది. ఇప్పుడు అది రాజకీయ రంగు పులుముకునే పరిణితికి రూపాంతరం చెందుతోంది. ఏకంగా ఎస్ ఈ స్థానమే ఇప్పుడు డోలాయమానంలో పడడం అనంత సర్కిల్ లో హాట్ టాపిక్‌గా మారింది.**

**దళిత ఉన్నతాధికారిని తప్పించేందుకు రాజకీయ ప్రయత్నాలు..**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇక్కడ ఎస్ఈ గా పనిచేస్తున్న సురేంద్రబాబును సత్యసాయి జిల్లాకు బదిలీ చేశారు. ఆయన స్థానంలో సౌమ్యుడు మృదుస్వభావి, వివాద రహితుడు, సమర్థవంతమైన అధికారిగా పేరుగాంచిన సంపత్ కుమార్ ను అనంతపురం జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ గా నియమించారు. అయితే ఏముంది గర్వ కారణం.. ఆయన బాధ్యతలు తీసుకొని పట్టుమని ఆరు నెలలు కూడా గడవకముందే దళిత ఉన్నతాధికారి సమర్థ విధులను జీర్ణించుకోలేని కొందరు అధికారులు ఎస్ ఈ సీటుకే ఎసరెడుతున్నారు. ఆయనను ఇక్కడ నుంచి తప్పించేందుకు ముమ్మర రాజకీయ ప్రయత్నాలు చేస్తున్నారు.

**పర్ఫార్మెన్స్ బాగున్నా.. పరేషాన్ చేస్తున్న ఇతర అధికారులు..**

గత వైసిపి ప్రభుత్వం లో విద్యుత్ శాఖ అనంతపురం సర్కిల్ ఆగమగమైంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సూపరింటెండెంట్ ఇంజనీర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎస్ ఈ సంపత్ కుమార్ తన అనుభవాన్ని రంగరిస్తూ.. కూటమి ప్రజా ప్రతినిధుల సహకారం.. అధికారుల సమన్వయంతో అనంతపురం సర్కిల్ ను గాడిలో పెట్టేందుకు వేగంగా అడుగులు వేశారు. ఇదే క్రమంలో రైతులకు ట్రాన్స్ఫార్మర్లు అందజేయడంలో ఆయన ప్రత్యేక చొరవ చూపుతున్నారు. అర్హులైన రైతులందరికీ ట్రాన్స్ఫార్మర్లు అందజేయాలని.. ఆదేశించడంతో కిందిస్థాయి అధికార సిబ్బంది మారుమూల గ్రామాలలో సైతం రైతులకు అవసరమైన ట్రాన్స్ఫార్మర్లను అమర్చ గలిగారు. అదే సందర్భంలో క్రమశిక్షణ రాహిత్యంతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కొందరు అధికార సిబ్బంది పట్ల కూడా ఆయన సీరియస్ కావడంతో ఇప్పుడు వారు సెప్రేట్ అయ్యారు. అంతా బాగుంది ఇక పూర్తిస్థాయిలో అభివృద్ధి దిశగా దృష్టి సాధించే క్రమంలో దళిత అధికారి పర్ఫామెన్స్ బాగున్నా.. జీర్ణించుకోలేని ఇతర అధికారులు పరేషాన్ చేస్తున్నారు. అనంతపురం జిల్లాలో ఇదివరలో ఎస్ ఈ గా పనిచేసి బదిలీపై వెళ్లిన ఓ అధికారి, కళ్యాణదుర్గం డి ఈ గా పనిచేసే ఎస్ ఈ గా పదోన్నతి పొందిన మరో అధికారి రాజకీయ పైరవీలకు తెర లేపారని విశ్వసనీయ సమాచారం. పదవి విరమణకు దగ్గరలో ఉన్నప్పటికీ ఎలాగైనా దళిత సామాజిక వర్గానికి చెందిన ఎస్ ఈ సంపత్ కుమార్ ను అనంత జిల్లా నుంచి పంపించే కుటిల పన్నాగం పన్నినట్లు తెలిసింది. సమర్థవంతమైన విధులే శ్రీరామరక్షగా పనిచేస్తున్న ఎస్ ఈ సంపత్ కుమార్ పైరవీలకు బదిలీ అవుతారా.. లేక పదవీ విరమణ వరకు ఇక్కడే ఉండి అనంత జిల్లా అభివృద్ధిలో విద్యుత్ శాఖను అగ్రగామిగా నిలుపుతారా.. అన్నది ఇప్పుడు అనంత విద్యుత్ సర్కిల్ లో హాట్ టాపిక్..!!

## స్వతంత్ర న్యూస్ ఛానల్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి

**తాడిపత్రి మేజర్ న్యూస్ :** తాడిపత్రి పట్టణంలో మునిసిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి నివాసంలో స్వతంత్ర టీవీ న్యూస్ ఛానల్ క్యాలెండను మంగళవారం మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి చేతులు మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ స్వతంత్ర టీవీ ఛానల్ నిజాలను నిర్భయంగా వెలికి తీయాలని స్వతంత్ర న్యూస్ ఛానల్ రిపోర్టర్ ను ఉద్దేశించి మాట్లాడారు భవిష్యత్తులో స్వతంత్ర న్యూస్ ఛానల్ మరింత ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షించారు. ఆయనతోపాటు నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్నారు.



# బీసీ బాలికల గృహంలో ఆయుష్ యోగా



లేపాక్షి ,మేజర్ న్యూస్ : స్థానిక బిసి బాలికల వసతి గృహం నందు యోగా టీచర్ పి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యం లో వసతి గృహంలోని బాలికలకు రథసప్తమి, ప్రయోగ సూర్య నమస్కారాలు ఎలా చేయాలన్న దానిపై అవగాహన కల్పించడం తోపాటు యోగ ఆసనాలు వేయించారు. అలాగే ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్క రించుకొని, క్యాన్సర్ వ్యాధి బారిన అత్యధిక మంది పడుతున్నారని తెలిపారు. ఫాస్ట్ ఫుడ్, జింక్ ఫుడ్ తీసుకోవద్దని సూచిం చారు. క్యాన్సర్ వారిపట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థినులకు వివరిం చారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ సేవా ట్రస్ట్ సభ్యులు, వార్డెన్, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఘనంగా కల్యంలో హనుమాన్ రథోత్సవం



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్: మండలంలోని కల్యం గ్రామంలో మంగళవారం వైభవంగా ఆంజనేయ స్వామి రథోత్సవం గ్రామస్తులు నిర్వహించారు. ప్రతి ఏటా ఆనవాయితీ మాదిరిగానే ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి స్వామివారికి సుప్రభాత సేవతో మొదలుకొని, ఆకు పూజ, కుమార్చలా ప్రత్యేక పూజలు, విశేష పూజలు నిర్వహించినట్లు గ్రామస్తులు తెలిపారు. అనంతరం సాయంత్రం రథోత్సవంలో విగ్రహ మూర్తిని కొలువు తీర్చి భక్తజన సంగ్రహం మధ్య రథోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు కల్యం తిప్పే స్వామి, మాజీ సర్పంచ్ పరమేశ్వర, బంకు పరమేశ్వర తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన డిప్యూటీ డీఎంహెచ్ఓ



మడకశిర, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని కళ్లుమర్రి గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డిఎంహెచ్ఓ డా.మంజువాణి మంగళవారం పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో సిబ్బంది నిర్వహించిన ఆశా డే సమా వేశం లో ఆమె మాట్లాడుతూ, తల్లి బిడ్డ ల ఆరోగ్య సంరక్షణ అంశాలపై ఆశా వర్కర్లకు ఆమె పలు సూచనలు తెలిపారు. ప్రధా నంగా రీప్రొడక్టివ్ చైల్డ్ హెల్త్ అదేవిధంగా అనీమియా ముక్త భారత్ కార్యక్రమాలను మెరుగుపర్చాలని ఆశవర్కర్ లను ఆమె ఆదేశించారు.అనంతరం ఆరోగ్య సంబంధిత రికార్డులను పరిశీలించి, ప్రగతిపై ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ మాధుర్య, కమ్యూనిటీ హెల్త్ అధికారులు,, సూపర్ వైజర్లు, ఏఎన్ఎమ్ లు, ,ఆశ కార్య కర్త లు సిబ్బంది ,తదితరులు ,పాల్గొన్నారు.

# సిబిఆర్ రిజర్వాయర్‌లో చేపల పిల్లల పెంపక కేంద్రానికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి

## - జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి మేజర్ న్యూస్: సిబిఆర్ రిజర్వాయర్ లో చేపల పిల్లల పెంపక కేంద్రానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన స్కీంపై డీఎల్సీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన అమలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. డిఎల్సి కమిటీ సభ్యులలో ఇద్దరు ఖచ్చితంగా మత్స్యకారులు సభ్యులుగా ఉండాలన్నారు. ఇరిగేషన్ ట్యాంకులలో ఎక్కడెక్కడ చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చెయ్యాలో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద సంపద వృద్ధికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మత్స సంపద వృద్ధితో ప్రజలకు పోషకాహారంతో పాటు ఎన్నో కుటుంబాలకు ఉపాధి లభిస్తుందని తెలిపారు. చేపల పెంపకానికి మహిళలు, ఎస్సీ, ఎస్టీ లకు60 శాతం, ఇతరులకు 30 శాతం రాయితీ వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి,ఉమ్మడి జిల్లా జడ్పీ డిప్యూటీ సీఈవో వెంకటసుబ్బయ్య, డిఆర్డిఏ పిడి నర్సయ్య, ఎల్ డి ఎం రమణ కుమార్, జెడి అగ్రికల్చర్ సుబ్బారావు, పశుసంవర్ధక శాఖ అధికారి, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.



# క్యాన్సర్ నివారణ స్క్రీనింగ్‌తోనే సాధ్యం

## - వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబి దేవి



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** ప్రస్తుత ప్రజలను పీడిస్తున్న క్యాన్సర్ వ్యాధి నివారణ కేవలం స్క్రీనింగ్ తోనే సాధ్యమవుతుందని డి యం హెఛ్ ఓ డాక్టర్ బి దేవి తెలిపారు. ప్రపంచ క్యాన్సర్ అవగాహన దినం సందర్భంగా మంగళవారం ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అనంతపురంలో మేమున్నామని మీకేం కాదని అను నినాదంతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యాలయం నుండి తెలుగు తల్లి విగ్రహం వరకు ర్యాలీనీ కొనసాగించారు. ఈ సందర్భంగా డి ఎం అండ్ హెచ్ ఓ మాట్లాడుతూ క్యాన్సర్లు వివిధ మార్గాల ద్వారా వ్యాపిస్తాయన్నారు. ప్రధానంగా రొమ్ము కాన్సర్, గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ , నోటి క్యాన్సర్లు అత్యధికంగా వ్యాపిస్తాయన్నారు. వీటిని ప్రాథమిక దశలో గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకుంటే నయమవుతాయన్నారు. ప్రభుత్వం కూడా ప్రతి ఒక్కరికి స్క్రీనింగ్ పరీక్షలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. వైద్య సిబ్బంది ఇంటింటికి వచ్చి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ఉచితంగా చేస్తున్నారన్నారు. అసంక్రమిత వ్యాధుల నోడల్ ఆఫీసర్ డాక్టర్ జి. నారాయణస్వామి మాట్లాడుతూ 18 సంవత్సరాలు పైబడిన పౌరులందరూ తప్పకుండా స్క్రీనింగ్ చేయించుకోని తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రతి ఒక్కరు పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని తెలియజేశారు, పొగాకు ఉత్పత్తుల, సిగరేటు, బీడీ గుట్కా కైని, జర్దా వంటి వాడకం వలన నోటి క్యాన్సర్ కు గురి కావద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఐఓ ,డా యుగంధర్, ఫ్లోరోసిస్ ఆంజనేయులు , జిల్లా పొగాకు నియంత్రణ సామాజిక కార్యకర్త బి. శ్రీరాములు, ప్రేమ్, కిషోర్, మౌనిక, శశికల,మెడికల్ ఆఫీసర్స్, CHOs, ANMs స్వస్తి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు కొలంబియా కన్సార్టియం ఆన్ హెల్త్ కేర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఖచ్చితంగా పాస్ అవుతామనే నమ్మకంతోనే చదవండి

## - పదో తరగతి విద్యార్థులకు జిల్లా బీసీ సంక్షేమ శాఖ డీడీ కుష్బూ కొఠారి సూచన

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** పరీక్షల సమయం దగ్గర పడుతుందని.. టెన్షన్... భయంతో చదవద్దని.... కచ్చితంగా పాస్ అవుతామని నమ్మకంతోనే చదవాలని పదవ తరగతి విద్యార్థులకు బీసీ సంక్షేమ శాఖ డిడి కుష్బూ కొఠారి సూచించారు.నగరంలోని కె ఎస్ ఎన్. మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం అనంతపురం డివిజన్ పరిధిలోని బీసీ హాస్టల్స్ లోని పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ-శిక్షణ తరగతులు నిర్వహించారు. బీసీ సంక్షేమ శాఖ డీడీ ఖుష్బూ కొఠారి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా బీసీ హాస్టల్స్ లో 647 మంది 10వ తరగతి విద్యార్థులు ఉన్నారని. ఈ విద్యార్థులకు పరీక్షలపై ఉన్న భయం పోగొట్టడానికి, ప్రేరణ కలిగించడానికి, సబ్జెక్టులపై శిక్షణ ఇవ్వడానికి ఈనెల 2వ తేదీ నుండి 6వ తేదీ వరకు ప్రేరణ-శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా ఈనెల 2న తాడిపత్రి డివిజన్లో ప్రేరణ-శిక్షణ తరగతులు నిర్వహించామన్నారు. అలాగే మంగళవారం అనంతపురం డివిజన్ విద్యార్థులకు నిర్వహించామని, ఈనెల 6వ తేదీన కళ్యాణదుర్గం డివిజన్ పరిధిలోని విద్యార్థులకు నిర్వహించనున్నట్లు తెలిపారు. మార్చి 17వ తేదీ నుండి పదో తరగతి పరీక్షలు ప్రారంభం అవుతాయని, ఇప్పటికి 41 రోజుల సమయం ఉందన్నారు. అందువలన సమయాన్ని వృథా చేయకుండా ప్రణాళిక బద్ధంగా చదువుకోవాలన్నారు. ఉత్తీర్ణులు అవుతామనే నమ్మకంతో చదువుకోవా లన్నారు. అందరు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. అలాగే



క్రియేటర్ క్రిష్ణ విద్యార్థులలో ప్రేరణ కలిగించారు. అలాగే గణితం, సైన్స్, ఇంగ్లీష్ టీచర్లు సత్య ప్రసాద్, శివప్రసాద్, నాగేంద్ర, చంద్రశేఖర్, అబ్దుల్ మునాఫ్, సురేంద్రబాబులు ఆయా సబ్జెక్టులపై శిక్షణ ఇచ్చారు. అనంతరం డీడీ సొంత ఖర్చులతో రైటింగ్ ప్యాడ్స్, పెన్నులు, ఓ దినపత్రిక రిపోర్టర్ తన సొంత ఖర్చుతో రూ.పది వేలు విలువ చేసే జామెట్రీ బాక్సులను 227 మంది విద్యార్థులకు పంపిణీ చేసి... విద్యార్థులకు ప్రోత్సాహం ఇస్తూ బాగా చదువుకొని ఉత్తీర్ణత సాధించాలని సూచిస్తూ... అందరికీ ఆల్ ది బెస్ట్ తెలియజేశారు. అలాగే ఫిజికల్ సైన్స్ ఫోరం కె.ఆనందభాస్కర్రెడ్డి ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీసీడబ్ల్యూవో సుభాషిణి, బీసీ హాస్టల్స్ వార్డెన్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మస్తాన్, జిల్లా అధ్యక్షులు మారుతి ప్రసాద్, ఠాగూర్, నాగరాజు, శ్రీనివాసులు, షహింతాజ్, అరుణ, సుబ్రమణ్యం, నారాయణ నాయక్, శాంతమ్మ, మాధవి సిబ్బంది, పాల్గొన్నారు.

# అగ్నికి ఆహుతైన ఉలవ పంట

## - రూ. 4లక్షల నష్టం వాటిల్లిందని వాపోయిన రైతు



రాయదుర్గం, మేజర్ న్యూస్: ఆరుగాలం శ్రమించి పండించి, మిషన్ కు వేయడానికి నిలువ ఉంచిన ఉలవ పంటకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో మొత్తం పంట కాలి బూడిదయిన ఘటన మండలంలోని 74 ఉడేగోళం గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. మాజీ సర్పంచ్, రైతు గురుసిద్దప్ప తన 20 ఎకరాల పొలంలో ఉలవ పంటను సాగు చేశాడు. పంట బాగా పండడంతో మురిసి పోయాడు. చేతికందిన పది ట్రాక్టర్ల పంటను గ్రామ సమీపంలోని క్రిష్ణ లే అవుట్ లో నిలువ ఉంచాడు. యంత్రానికి వేసి గింజలు తీసి, మార్కెట్ కు తరలించాలనుకున్న తరుణంలో గుర్తు తెలియని వ్యక్తులు పంటకు నిప్పు పెట్టారు. ఈ ఘటనతో రూ.4 లక్షలు విలువ చేసే పంట కాలిపోయిందన్నారు. అగ్నిమాపక యంత్రం వచ్చి మంటలార్పినా ప్రయోజనం లేకుండా పోయిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అదుకోవాలని ఆయన కోరారు.

# శాప్ చైర్మన్‌ని కలిసిన జాతీయ స్థాయి డ్యాన్స్ స్పోర్ట్స్‌లో మెరిసిన కదిరి విద్యార్థులు

కదిరి, మేజర్ న్యూస్: అనంతపురం నగరం లోని క్రీడా జిల్లా ప్రాధికార సంస్థ ఇండోర్ స్టేడియంలో శాప్ చైర్మన్ రవి నాయుడుని జాతీయ డాన్స్ స్పోర్ట్ ఛాంపియన్షిప్ లో సత్తా చాటిన కదిరి మనుస్ డాన్స్ అకాడమి విద్యార్థుల, కోచ్ మనోహర్ కలిశారు. ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షులు డాక్టర్ మురళీకృష్ణ, కోచ్ మనోహర్ మాట్లాడుతూ డాన్స్ ను డాన్స్ స్పోర్ట్స్ గా చేసి 2024లో ఒలింపిక్ గేమ్స్ లో మొదటిసారి పొందుపర్చిన సంగతి ని గుర్తు చేసి, ఈ మధ్య పంజాబ్ లోని ఘర్షంకర్ లో జరిగిన 15వ జాతీయ డాన్స్ స్పోర్ట్ ఛాంపియన్షిప్ 2025 లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి 15మంది పాల్గొని, అందులో 08మంది ద్వితీయ, తృతీయ స్థానాలను మిగిలిన వారు సెకండ్ రన్నరప్ కైవసం చేసుకున్నారని శాప్ చైర్మన్ కు వివరించారు. రాబోయే రోజుల్లో డాన్స్ స్పోర్ట్ కు కావలసిన మౌలిక సదుపాయాలను కల్పిస్తామని, మిగిలిన స్పోర్ట్స్ మాదిరిగా డాన్స్ స్పోర్టుకు నిధులు కేటాయిస్తానని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమం లో డాన్స్ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# అక్రమ లేఅవుట్లపై అధికారుల చర్యలు

సూర్య ఎఫెక్ట్



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో బెంగళూరు – పుట్టపర్తి 342 నెంబరు జాతీయ రహదారి పట్టణ సమీపంలో వేసిన మూడు అక్రమ లేఅవుట్లలో రాళ్ళ తొలగింపు చర్యలు అధికారులు చేపట్టారు. అహుడా నిబంధన లకు తూట్లు అన్న వార్తను 'నేటి దినపత్రిక సూర్య'లో ప్రచురించడం జరిగింది. దీనితో ఇ.ఒ.పి.ఆర్.డి శివన్న ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం ప్లాట్లను గుర్తిస్తూ అందులో పాతిన రాళ్లను పూర్తిగా పెలకలించారు. ఈ ప్లాట్ల రాళ్లన్నీ ట్రాక్టర్ల వేసుకుని సచివాలయానికి తరలించారు. పక్క అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా అక్రమ లే అవుట్లు వేస్తె తగిన చర్యలు తీసుకొంటామని అయన హెచ్చరిక చేశారు. ఇ.ఒ.ఆర్.డి శివన్న, కార్యదర్శి జయపాల్ రెడ్డిలు అక్రమ లేఅవుట్ యజమానులకు నోటీసులు ఇవ్వడానికి సిద్ధమయ్యారు. దీంతో అక్రమ లేఅవుట్ దారులు తమకే ఎందుకు వోటీసులు, ఇతర అక్రమ లేఅవుట్ దారులకు నోటీసులు ఇవ్వాలని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని అధికారులు వెల్లడించారు. దీంతో అధికారులు పంచాయతీ సిబ్బందిని వెంటబెటుకుని ఇ.ఒ.ఆర్.డి, కార్యదర్శి దగ్గరుండి మూడు అక్రమ లేఅవుట్లలోని ప్లాట్ల కోసం పాతిన గ్రానైట్ రాళ్లను పెకలించి వేశారు. ఒక్కరాయి మిగలకుండా అన్ని రాళ్లను పెకలించి ట్రాక్టర్ల ద్వారా సచివాలయానికి తరలించారు. అనుమతులు లేకుండా లేఅవుట్లు వేస్తే ఎవరినీ ఉపేక్షించేది లేదని, తమ పరిధిలో కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు తేల్చి చెప్పారు. ఇదిలా ఉండగా.. ఇతర ప్రాంతాల్లోని అక్రమ లేఅవుట్లోని రాళ్లను సైతం పెకలిస్తామని అధికారులు వెల్లడించారు. అధికారుల చర్యలతో అక్రమ లేఅవుట్ల యజమానుల్లో కలవరం మొదలైంది. ఇదిలా ఉండగా.. ఇందులోని ఒక లేఅవుట్ నిషేధిత 22ఎ భూముల జాబితాలో ఉన్నా లేఅవుట్గా చేశారు. రిజిస్ట్రేషన్ చేయించి ఇచ్చే బాధ్యత మాదే అంటూ కొనుగో లుదారులకు నమ్మబలికిస్తున్నట్లు విమర్శలు వినబడుతున్నాయి.

# వివేకానంద యోగా కేంద్రంలో రథసప్తమి వేడుకలు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** స్థానిక ప్రభుత్వ బాలుర పాఠశాలలో వివేకానంద యోగ కేంద్రం ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక యోగ కేంద్రం 108 సామూహిక నమస్కారాలు. ఆధ్యాత్మిక యోగ కేంద్ర గౌరవ అధ్యక్షులు గుర్రం వేణుగోపాల్, నూతనంగా ఎన్నిక కాబడిన అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, యోగ ఆర్గనైజర్ నరసింహులు ఆధ్వర్యంలో రథసప్తమి వేడుకలు జరిగాయి, ఈ కార్యక్రమంలో ఎనిమిది సంవత్సరాల వయసు నుంచి 70 సంవత్సరాల వయసు వారు కూడా 108 సామూహిక సూర్య నమస్కారాలు వేయడం జరిగింది, పది సంవత్సరాలు వయసుగల గీతికా రెడ్డి, విహాన్ రెడ్డి, యోగ సాయి రెడ్డి, ఎస్ పార్థ, ఎస్ రామ్ చరణ్, 108 సూర్య నమస్కారాలు చేశారు. ఈ ఐదు మందికి మెమొంటోళ్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగభూషణ రెడ్డి, నాగరాజు టీచర్, పోతులయ్య, దాసరి నాగరాజు, సుబ్బయ్య శెట్టి, నాయుడు, లీలావతి, రాధా, యోగ మాస్టర్ శివమ్మ, నాగమణి, యోగ స్టూడెంట్స్ ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేశారు.

## హెల్మెట్ ధరించండి.. ప్రాణాలను కాపాడుకోండి

**-మహిళా హెల్మెంట్ అవగాహనర్యాలీలో జిల్లా ఎస్పీ**






**ధర్మవరం మేజర్ న్యూస్:** ప్రయాణాల్లో హెల్మెంట్ ధరించకపోవడం వల్ల ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతు న్నారని, కావున హెల్మెం ట్ధరించి ప్రాణాల ను కా పాడుకోవాలని సత్యసా యిజిల్లా ఎస్పీ వి.రత్న పేర్కొ న్నారు. మంగళవారం ధర్మవరం పట్టణంలో రోడ్డు భద్రత వారోత్సవాలలో బాగంగా రోడ్డు ట్రాన్స్పోర్ట్ అధికారులు, మహిళా పోలీసులు, పురప్రముఖులు, విద్యార్థినిలతో కలిసి ఎస్పీ హెల్మెంట్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాటా డుతూ....ద్విచక్రవాహనదారుల చిన్నపాటి నిర్లక్ష్యం నిండు ప్రాణాలను బలిగొం టుందన్నారు. ప్రతి ద్విచక్రవాహనదారుడు హెల్మెంట్ దరించాలన్నారు. ప్రదానంగా మహిళలకు ఈ అంశంపై అవగాహన కల్పించడానికి ప్రత్యేకంగామహిళా హెల్మెంట్ అవగాహనర్యాలీని నిర్వహిస్తున్నామన్నారు. కోర్టు సూచనల మేరకు ప్రభుత్వం కూడా ఈ విషయంపై సీరియస్గా తీసుకుందన్నారు. హెల్మెం ట్ ధరించే విషయంలో నిర్లక్ష్యం వహిస్తే ద్విచక్రవాహనదారులకు జరిమానాలను విధించడం జరుగుతుందన్నారు. అనంతరం జూనియర్ కళాశాల ఆవరణంలో హెల్మెట్ వాడకంపై, గంజాయి, మత్తు పదార్థాలపై ఎస్పీ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఓ రాణి, డీఎస్పీ హేమంత్కుమార్, ట్రైనీ డీఎస్పీ ఉదయ్ పావని, సీఐలు నాగేంద్రప్రసాద్, రెడ్డప్ప, ఎస్బీసీఐ బాలసుబ్రమణ్యంరెడ్డి, ఎస్ బి ఎస్ ఐ ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

## మహిళా చట్టాలపై అవగాహన



**చెన్నె కొత్తపల్లి మేజర్ న్యూస్** టింబక్టు కలెక్టిక్ సహకారంతో మహాశక్తి సమైక్య, ఆదిశక్తి సొసైటీ అధ్య క్షురాలు అశ్వత్థమ్మ, ప్రధాన కార్యనిర్వహణ అధికారి ఈ. కవిత ఆధ్వర్యంలో చెన్నె కొత్తపల్లి మండల పరిధిలోని ప్యాధిండి గ్రామంలో ఉచిత న్యాయ సేవా సదస్సు నిర్వహించడం జరిగింది. త్రాగుడు, గృహహింస, మహిళల అనారోగ్యాల పట్ల ఆదిశక్తి సొసైటీ సిబ్బంది నాటక రూపంలో మహిళలకు అవగా హన కల్పించారు.మహిళల సమస్యల పరిష్కారం కోసం ఆదిశక్తి సొసైటీ నీ సంప్రదించి పరిష్కార మార్గం వైపు ముందుకు వెళ్లాలని ఆదిశక్తిసిబ్బంది పేర్కొన్నారు .చట్టాలపై అవగాహన కల్పిస్తూ, హింసకు గురవుతున్న ప్రతి మహిళ చట్టం ద్వారా ఎలా రక్షణ పొందవచ్చునని కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు తెలియజేయడం జరిగింది. ఉచిత న్యాయ సేవా సదస్సులో పాల్గొన్న పలువురు మహిళలు తమ అభిప్రాయాలను వ్యక్తపరి చారు. ఈ కార్యక్రమానికి టింబక్టు కలెక్టివ్ స్వచ్ఛంద సంస్థ నుండి పావని, గౌరీ ,పాలకవర్గ కమిటీ సభ్యులు అలాగే సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

### 7 గంటల తర్వాతే

## పింఛన్లు పంపిణీ చేసేలా వెసులుబాటు

**-మంత్రి సత్య కుమార్యాదవ్కు ధన్యవాదాలు సచివాలయ ఉద్యోగులు**



**ధర్మవరం మేజర్ న్యూస్:.** పింఛన్ల పంపిణీ ఇకనుంచి ఉదయం 7 గంటల తర్వాత పంపిణీ చేసేలా ప్రజలు బాటు కల్పించిన మంత్రి సత్తి కుమార్ యాదవ్ కు సచివాలయ ఉద్యోగుల ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వృద్ధులు, వికలాంగులు , వితంతువులకు వారు నిద్ర లేచే లోపే పింఛన్లు అందజేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం తెల్లవారుజామున 5 గంటల నుండే ఇవ్వాలని ఆదేశించింది. పింఛన్లు పంపిణీ చేసే సచివాలయ ఉద్యోగుల సమస్యను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ వారికి వెసులుబాటు కల్పించారు. వీటివల్ల మహిళా ఉద్యోగులు ఎక్కువగా ఇబ్బంది పడుతున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు వి బి భాస్కర్ రెడ్డి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన మంత్రివర్యులు ఈ సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లగా ఇకపై పింఛన్ల పంపిణీ ఉదయం 7 గంటల తర్వాతే చేయాలని ప్రకటించినట్లు భాస్కర్ రెడ్డి తెలిపారు. తాము సమస్య చెప్పిన వెంటనే స్పందించి దానిని పరిష్కరించిన మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ సచివాలయ ఉద్యోగుల తరఫున ధన్యవాదాలు తెలిపారు.

## అరుణాచలంకు బస్సు సౌకర్యం

**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం ఆర్టీసీ డిపో నుండి ఈనెల 12న పౌర్ణమి సందర్భంగా అరుణాచలం, కాణిపాకంకు ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని ఏర్పాటుచేసినట్టు ఆర్టీసీ డిపో మేనేజర్ సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బస్సు ధర్మవరం డిపో నుంచి ఈనెల 11న ఉదయం 6గం టలకు బయలు దేరి వెళ్తుందన్నారు. రానుపోను చార్జీ రూ.1400 ఉంటుందన్నారు. కావున ధర్శనానికి వెళ్లే భక్తులు ముందుగానే ఆన్లైన్ లేదా బస్టాండ్లోని రిజర్వేషన్ కౌంటర్లో రిజర్వేషన్ చేసుకోవచ్చున్నారు. మరిన్ని వివరాలకు6303151302,9959225859నెంబర్ లకు సంప్రదించాలన్నారు.

## ఫుట్బాల్ క్రీడలో రాణించి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి

**-స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అసోసియేషన్ అనిత**




**ధర్మవరం మేజర్ న్యూస్:** ఫుట్బాల్ క్రీడలో మెళుకువలు పాటించి భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయికి ఎదిగేలా సాదన చేయాలనిస్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అసోషియేషన్ అనిత సూచించారు. ధర్మవరం ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాల క్రీడామైదానంలో కేలో ఇండియా కార్యక్రమంలోభాగంగా ధర్మవరంలో జరుగుతున్న అండర్-13 ఫుట్బాల్ పోటీలను ఆమె తిలకించారు. క్రీడాకారులతో ఫుట్బాల్ క్రీడ గురించి ఆమె అడిగితెలుసుకున్నారు. ఫుట్బాల్ క్రీడలో బాగా రాణిస్తున్న అస్మితను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫుట్బాల్అసోషియేషన్ పట్టణ అధ్యక్షుడు సందా రాఘవ, కార్యదర్శి చందు, వైస్ ప్రసిడెం ట్ సందా రవీంద్ర, కోశాధికారి జనార్దన్, జాయింట్ సెక్రటరీ జింకా పురుషోత్తం. కోచ్లు చైతన్య, దర్గాలు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నిర్మూలనపై ర్యాలీ



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రి నుంచి ప్రపంచ క్షయ వ్యాధి సంద ర్భంగా మంగళ వారం ర్యాలీ నిర్వ హించారు. ఈ ర్యాలీ ఆస్పత్రి సూప రిం టెండెంట్ మాధవి ఆధ్వర్యంలో సిబ్బంది ప్రదాన వీదుల గుండా సాగిం ది. ఈ సందర్భంగా మాదవి మాట్లాడుతూ.. క్యాన్సర్ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్త లపై వివరించారు. గర్భాశయ, రొమ్ము క్యాన్సర్పట్ల అవగాహన కల్పించారు. క్షయ వ్యాధి నిర్మూలనకు టీకాలు వేయించుకోవాలన్నారు. పొగాకు ఉత్పత్తులు వాడరాదన్నారు. ప్రాథమిక దశలోనే స్క్రీనింగ్ ద్వారా తెలుసుకుని వైద్యసేవలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎం అండ్ హెచ్ సెల్వియా సాల్మాన్, డాక్టర్ నజీర్, ఏఎన్ఎం, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు

## రామచంద్రారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని వేమారెడ్డి పల్లి కి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త మలక రామ చంద్రారెడ్డి అకస్మాత్తుగా మంగళ వారం మృతి చెందడం తో ఈ సమాచా రాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. రామచం ద్రారెడ్డి భౌతికాయానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఆయన మృతికి కారణాలను వారి కుటుంబ సభ్యులతో అడిగి తెలుసుకున్నారు. మలక రామచంద్రారెడ్డి లేని లోటు ఆ కుటుం బానికి తీరని లోటు అని ఎమ్మెల్యే అభివర్ణించారు. అన్ని విధాలుగా ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంటా, వ్యక్తిగత కార్యదర్శి, లక్ష్మీ నారాయణ ఉన్నారు.

## గోరంట్లవారిపల్లిలో పొలంపిలుస్తోంది కార్యక్రమం



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఉబిచెర్ల పంచాయతీ గోరంట్లవా రిపల్లి లో మంగళవారం మండల వ్యవసా య దికారిని భారతి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. రైతులు సాగు చేసిన వేరుశనగ, మొక్క జొన్న పంటలును వ్యవసాయధికార్లు పరిశీలించారు. కత్తరే పురుగు దశలో వారీ గా నివారణ చర్యలు, అధిక దిగుబడి కి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విత్తనశుద్ధి, ఎరువులు వివరాలు పట్ల రైతులకు అవగాహన కలిపించి తగు సూచనలు సలహాలం దించారు. రైతుసేవా కేంద్రాల యందు అందుబాటులో ఉన్న ఎరువులు. ను సద్వినియోగం చేసుకోవాలని, వ్యవసాయం పట్ల రైతులకు ఎటువంటి సమస్యలున్న రైతు సేవా సిబ్బంది ని సంప్రదించాలని తెలిపారు. కార్యక్ర మంలో గ్రామస్తులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారులకు ఘన సన్మానం



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని మంగళవారం మధ్యాహ్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ కళ్యాణదుర్గం నాగేశ్వరరావు మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి దాస నాయక్ పరిపాలన అధికారి బలరామ రావు , విస్తరణ అధికారి యోగానంద ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం కింద పశువుల షెడ్ల నిర్మాణంలో 100% పూర్తి చేసిన ఉపాధి హామీ ఇంజనీరు టెక్నికల్ అసిస్టెంట్లకు మరియు పెన్షన్ పంపిణీలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం వచ్చేందుకు కృషి చేసిన అందరూ గ్రామపంచాయతీ కార్యదర్శులకు మరియు మండల పరిషద్ సిబ్బంది కి, నూరుశాతం పెన్షన్ పంపిణీ చేసిన పెన్షన్ పంపిణీ అధికారులకు నిర్వహించడమైనదని తెల్పడమైనది. సీనియర్ అసిస్టెంట్ వెంకటేశులు, ఉపాధి హామీ ఈసీ రవి, సాంకేతిక సహాయకులు నరసన్న, శ్రీనివాసులు, క్షేత్రస్థాయికులు హులికల్లు నాగరాజు, మళ్ళికేతి తిప్పస్వామి, పూల మాలలతో శాలువాతో, ఘనంగా సత్కరించి, ప్రశంస పత్రం అందుకున్నారు.

## సబ్సిడీ రుణాలకు దరఖాస్తులు ఆహ్వానం : ఎంపీడీవో



గుడిబండ మేజర్ న్యూస్:గుడిబండ మండలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం స్వయం ఉపాధి సబ్సిడీ రుణాల మంజూరు కోసం ఫిబ్రవరి నాల్గవ తేదీ మంగళవారం నుండి గ్రామ సచివాలయాలలో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో గంగాధర్ తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాపు కమ్మ రెడ్డి బీసీ ఈ బీసీ తదితర కులాలకు సంబంధించి అర్హులైన వారు ఫిబ్రవరి 7వ తేదీ లోపు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు.

## నాగబాబును కలిసిన జనసేన జిల్లా ఉపాధ్యక్షులు జయరామిరెడ్డి

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆ పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు కొణిదల నాగబాబును జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ జయరామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. రాయలసీమ



రాజకీయాల్లో మార్పు తీసుకొచ్చేందుకు అవినీతి నాయకుల గుండెల్లో ప్రకంపనలో పుట్టించేందుకు జనంలోకి జనసేన కార్యక్రమాన్ని చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలో నిర్వహిస్తున్న నేపథ్యంలో ముఖ్యఅతిథిగా హాజరైన నాగబాబును జయరాం రెడ్డి కలిశారు.

# ప్రభుత్వాసుపత్రిలో కాన్పుల సంఖ్య పెంచాలి

**– డిప్యూటీ డీఎం అండ్ హెచ్ ఓ నాగేంద్ర నాయక్**



తలుపుల, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు, ప్రతి నెలా మొదటి మంగళవారం ఆశా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. డాక్టర్ అఫ్తాఫ్, డాక్టర్ ఆశ్రీత అధ్యక్షతన నిర్వహించిన ఆశా డే మీటింగ్ కు డిప్యూటీ జిల్లా వైద్యాధికారి డాక్టర్ నాగేంద్ర నాయక్ హాజరయ్యారు. ఈ సందర్బంగా డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ నాగేంద్ర నాయక్ మాట్లాడుతూ ఆసుపత్రిలో కాన్పుల సంఖ్య పెంచాలని, హై రిస్క్ గర్భవతులపై సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించి, వారికి అన్ని వైద్య పరీక్షలు చేయించుకునేలా అవగాహన కల్పించాలని, సురక్షిత కాన్పు అయ్యేవరకు నిరంతర పర్యవేక్షించాలని ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం లకు, సూపర్వైజర్లకు సూచించారు. అంతే కాక అనీమియా ముక్త్ భారత్ క్రింద రక్తహీ నత గల గర్భవతులను గుర్తించి, వారికి పౌష్టికాహారం గురించి తెలియజేస్తూ అంగన్వాడీ వారి ద్వారా వారికి పౌష్టికాహార పదార్థాలు అందేలా చూడాలని తెలియజేశారు. అంతే కాక సిబ్బంది సమయ పాలన కచ్చితంగా పాటించాలన్నారు. ఈ 10న జాతీయ నులిపురు గుల నిర్మూలన కార్యక్రమం పై ఆశా కార్యకర్తలకు అవగాహన కల్పిస్తూ సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కదిరి టిబి యూనిట్ సూపర్వైజర్ శ్రీనివాసులు పాల్గొని, క్షయ వ్యాధిపై ఇంటిం టి సర్వే చేసి, టిబి కేసులను గుర్తించాలి అని తెలియజేశారు.

# చిత్తడినేలలను సంరక్షిద్దాం - పర్యావరణాన్ని కాపాడుకుందాం



పరిగి మేజర్ న్యూస్: ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ఎన్జిసి డైరెక్టర్ ఆదేశాల మేరకు పరిగి మండలం లోని ధనాపురం ఉన్నత పాఠశాలలో విద్యార్థు లకు అవగాహన కార్యక్రమం ప్రధాన ఉపాధ్యాయురాలు జ్యోతిర్మాయి ఎన్జిసి కోఆర్డి నేటర్ సుకన్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిన్మయి మాట్లాడుతూ నీటి వనరులు మంచినీటికి మూలాలుగా ఉన్న చిత్తడి నేలలు వ్యర్థాలను వడపోస్తాయని తెలిపారు ఎన్జిసి కోఆర్డినేటర్ సుకన్య మాట్లాడుతూ మనవాళి మనకు చిత్తడి నేలలు చాలా కీలకమని అయితే మానవుడు తన అవాసాల కోసం వీటిని పూర్తి గృహాలుగా నిర్మించటం వల్ల కనుమరు గవుతున్నాయని తెలిపారు చిత్తడి నేలల ప్రాముఖ్యత తెలియజేస్తూ విద్యార్థులకు సమా జంలో అవగాహన కల్పించడం ద్వారానే వీటి పరిరక్షణ సాధ్యమవుతుందని ఇందుకోసం అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని ఇకనైనా మనమందరం మేల్కొని అంతరించిపోకుండా కాపాడుకో వడానికి ప్రతి ఒక్కరూ ప్రయత్నించాలని కోరారు అనంతరం వ్యాసారచన డ్రాయింగ్ పోటీలలో గెలుపొందిన వారికి మెమెంట్లు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బృందం పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు బిజెపి నాయకుల ఫిర్యాదు



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు సంబం ధించిన పౌష్టి కాహారం, కోడిగుడ్లు పక్కదారి పడుతున్నాయని స్కూల్ కమిటీ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని మంగళవారం జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ కు మండల అధ్యక్షుడు షేక్ బాబ్జాన్ ఫిర్యాదు చేశారు. పాఠశాలలో జరిగిన సంఘటనపై విచారణ జరిపించి తదితరులు తీసుకోవాలని కలెక్టర్ ను కోరినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మైనార్టీ మోర్చా మండల అధ్యక్షుడు చాంద్ బాషా, సీనియర్ నాయకులు రమణ, జిల్లా అదనపు కార్యదర్శి గురువు రెడ్డి తదితరులు ఉన్నారు.

## హిందూపురం మున్సిపల్ చైర్మన్ రమేష్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే ఈరన్న



మడకశిర, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణం మున్సిపల్ చైర్మన్ టి డి రమేష్ ను తెదేపా మాజీ ఎమ్మెల్యే ఈరన్న మంగళవారం హిందూపురం పట్టణంలోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనకు ఈరన్న శాలువా కప్పి, పుష్ప గుచ్చం అందచేసి, మున్సిపల్ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్బంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో తెదేపా నాయకులు, పాల్గొన్నారు.

## వీర జవాన్‌కు ఘన నివాళి



లేపాక్షి, మేజర్ న్యూస్: మండల పరిధిలోని కోడిపల్లి గ్రామానికి చెందిన జవాన్ చంద్రశేఖర్ రెడ్డి దేశ సేవలో వీరమరణం చెందగా, వారి 15వ వర్ధంతి సందర్భంగా కోడిపల్లి గ్రామ ప్రజలు, మిత్ర బృందం వీర జవాన్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. తదనం తరం తమ గ్రామ యువకుడు దేశం కోసం చేసిన త్యాగం మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, పోలీస్ , ఇతర శాఖల అధికారులు కోడిపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆశా డే సమావేశం

నల్లచెరువు, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యందు వైద్యాధికారిణి కల్పనా రెడ్డి ఆధ్వర్యంలో ఆశా డే సమావేశం నిర్వహించారు. గుండె పోటుతో మృతి చెందిన ఆశా కార్యకర్త ఉమాదేవి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళు లర్పించారు. జిల్లా నుండి విచ్చేసిన అధికారి బాబా ఫకృద్దీన్ మాట్లాడుతూ ఎన్సిడీ, లెప్రసీ, బిపి, షుగర్, క్యాన్సర్, గుర్తింపు లో ఆశాలు, ఏ. ఎన్.ఎం. , ఎం.ఎల్.ఎచ్.పి ల పాల్గొనాలని సూచించారు. 10వ తేదీ నులి పురుగు నివారణ మాత్రలు పంపిణిలొ గై హాజరైన విద్యార్థిని విద్యార్థులకు 17 సంవత్సరాలు లోపు వారికి అందించాలని, పీహెచ్సీలో కాన్పులు అయ్యే విధంగా చూసుకోవాలని,పలు ఆరోగ్య సమస్యలపై ఆరోగ్య కేంద్రానికి విచ్చేసి వారి పట్ల మర్యాద పూర్వకంగా నడుచుకొని సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో సిహెచ్ రామచంద్రారెడ్డి, సూపర్వైజర్లు సుధాకర్, రెడ్డమ్మ, ఫార్మసిస్ట్ చిన్నయ్య శెట్టి, శంకర్, భాను, సచివాలయ ఏఎన్ఎం, ఎం ఎల్ హెచ్ పి, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



# తాగునీటి సమస్యపై జిల్లాస్థాయిలో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు

## - జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లాలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు. మంగళ వారం కలెక్టర్ కార్యాలయంలో ఆర్డబ్ల్యూఎస్, డిపిఓ ఆధ్వర్యంలో నీటి ఎద్దడి నివారణ కొరకు ముందస్తు ప్రణాళికలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా జడ్పీ డిప్యూటీ సీఈవో వెంకటసుబ్బయ్య, ఆర్డబ్ల్యూ ఎస్సీఈ మల్లికార్జున, డిపిఓ సమత సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే ఆరు నెలల్లో జిల్లాలో తాగునీటి సమస్యకు సంబంధించి ఎటువంటి ఫిర్యాదులు రాకూడదని ఆదేశించారు.

రాబోయే 6 నెలల్లో నీటి సమస్యను నివారించడానికి ప్రాథమిక నిర్వహణ పనుల నిధులకు సంబంధించిన ప్రణాళికలు అమలు చేయాలని డిపిఓను ఆదేశించారు.జిల్లాలో రాబోయే 6 నెలల పాటు నీటి సమస్య తలెత్తకుండా జిల్లాలోని అందరి ఎంపీడీఓ లతో సమన్వయం చేసుకుని సరైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని జెడ్పి డిప్యూటీ సీఈఓ ను ఆదేశించారు.32 మండలాలకు తాగునీటి సరఫ రాకు పంపిన ప్రతిపాదనల నివేదికలు అందజేయా లని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయి, డివిజన్ స్థాయి మరియు మండల స్థాయి లలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి సమస్యలను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలి అధికారులను ఆదేశించారు.పంచాయతీల వారీగా సమస్యలు మరియు నీటి కొరతకు అవకాశం ఉన్న జాబితాను గుర్తించాలని,వచ్చే వారంలో సమర్పించాల్సిన టేబుల్ వారీగా సమర్పించాల్సిన ఎక్సెల్ సీట్ ను పంచాయ తీల వారీగా మరియు మండలాల వారీగా సిద్ధం చేయాలన్నారు. గత సంవత్సరం ఉపయోగించిన ట్యాంకర్ జాబితాలను సేకరించి, ట్యాంకర్లు అవసర మైన చోట ప్రస్తుత నీటి పరిస్థితిని సరిపోల్చాలని, పెండింగ్ బిల్లుల ప్రతిపాదనలను సిద్ధం చేసి అనంతపురం జడ్పీ కార్యాలయానికి అందజేయాలని ఆర్డబ్ల్యూ ఎస్సీఈ ఆదేశించారు. వచ్చే వారంలో నీటి ఎద్దడి నివారణ పై జరిగే సమావేశంలో సంబంధిత ఇంజనీర్లు, శ్రీ సత్యసాయి త్రాగునీటి పథకానికి సంబంధించిన అధికారులు, నీలకంఠారెడ్డి శ్రీరామ త్రాగునీటి ప్రాజెక్టుకు సంబంధించిన అధికారులు, సిబిఆర్, పీఏబీఆర్ ఇంజనీర్లు కచ్చితంగా సమావే శానికి హాజరు అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మడకశిర, హిందూపురం, కదిరి, ధర్మవరం నియోజకవర్గాలలో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు, ఏ ఒక్కరు త్రాగునీటికి ఇబ్బంది పడరాదన్నారు ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి సుబ్బారావు, డీఈవో కిష్టప్ప, జిల్లా వైద్యాధికారి ఫిరోజ్ బేగం, ఐసిడిఎస్ పిడి నాగమల్లేశ్వరి, డిఆర్డిఏ పిడి నరసయ్య, జల వనరుల శాఖ రాజశేఖర్, సంబంధిత ఇంజనీర్లు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# క్రమశిక్షణతో జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురండి - ఎస్పీ




**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** జిల్లా ఆర్మ్డ్ రిజర్వుడు అంటే శ్రీ సత్యసాయి జిల్లా అని చెప్పుకునే విధంగా విధులు నిర్వర్తించి శ్రీ సత్య సాయి జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని జిల్లా ఎస్పీ వి రత్న పిలుపునిచ్చారు. జిల్లా సాయుధ పోలీసు బలగాలకు రెండు వారాల పాటు నిర్వహించిన మొబలైజేషన్ కార్యక్రమం మంగళవారంతో ముగిసింది. స్థానిక పోలీసు పరేడ్ మైదానంలో నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి జిల్లా ఎస్పీ వి.రత్న ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ కి పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ ఆర్ఐ మహమ్మద్ వలి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పరిశీలన వాహనంపై వెళ్లి ఏ.ఆర్ ప్లటూన్లను పరిశీలించారు. ఆతర్వాత ప్లటూన్ల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షించడంలో జిల్లా పోలీసులకు మంచి పేరుందన్నారు. అనేకమైన భద్రత విధులు ప్రజా సేవలను సమర్థవంతంగా నిర్వర్తించారన్నారు. ప్రస్తుతం జిల్లా ప్రశాంతంగా ఉందంటే ఏఆర్ యొక్క విధులు అమోఘం అన్నారు. వృత్తి నైపుణ్యాల పెంపునకు, క్రమశిక్షణ పై నిపుణులచే మొబలైజేషన్ లో భాగంగా ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు. మొబిలైజేషన్ ప్రక్రియ లో కీలకంగా విధులు నిర్వర్తించిన అధికారులు, సిబ్బందికి, మొబిలైజేషన్ లో ఫైరింగ్, టర్న్ అవుట్ అండ్ ప్రొఫిషియెన్సీ పే టెస్ట్, డ్రైవింగ్ లో ప్రతిభ కనబరచిన వారికి ఎస్పీ బహుమతులు అందచేశారు. కార్యక్రమం లో ఎస్పీతో పాటు పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్, ఆర్ఐ లు మహమ్మద్ వలి, మహేష్, ఆర్ఎస్ఐ లు, వీరన్న ప్రదీప్, సింగ్ ప్రసాద్ ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు. బహుమతులు అందుకున్న వారిలో శ్రీధర్, నారాయణస్వామి, ఏవీ రెడ్డి వీరాంజనేయులు, శక్షావలి, చాంద్ బాషా, భాస్కర్, గోవిందు ఎస్పీ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.



## మాజీ ఎమ్మెల్యే సీసీ వెంకటరాముడుని కలిసిన మున్సిపల్ చైర్మన్ డిఇ

**హిందూపురం టౌన్ మేజర్ న్యూస్ :** హిందూపురం పట్టణంలో టిడిపి సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే సీసీ వెంకట రాముడు, వారి నివాసంలో నూతన మున్సిపల్ చైర్మన్ డిఇ రమేష్ కుమార్, ఎన్నికైన అనంతరం ఆయన ను మర్యాదపూర్వకంగా కలిసి వారు ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన డిఇ రమేష్ కుమార్ కి సీసీ వెంకట రాముడు శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ ప్రెసిడెంట్ దుర్గా నవీన్, టిడిపి సీనియర్ నాయకులు జిఆర్ రమేష్ కుమార్, శ్రీకంఠాపురం చెరువు ప్రెసిడెంట్ వెంకటేష్, పాల్గొన్నారు.

## ఘనంగా రథసప్తమి వేడుకలు



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం పట్టణంలో వెలసిన శ్రీ పేట వెంకటరమణ స్వామీ బ్రహ్మోత్సవాలు ఈ నెల 12న శ్రీ పేట వెంకటరమణ స్వామి రథోత్సవం సందర్భంగా మంగళవారం తేరును షెడ్డు నుంచి సింగర్ చౌక్ వరకు తీసుకొచ్చే ప్రక్రియలో మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, జేపికే రాము, టి కె. బాబు, ఆకుల సూర్య నారాయణ, కురుబ భారతి, అంజనప్ప, దుర్గా నవీన్, భగీరథ నవీన్, సిఐ కె.జనార్ధన్, నరసింహమూర్తి, రథోత్సవం కమిటీ సభ్యులు రాఘవేంద్ర, శ్రీనివాస్, రాయల్ గోపాల్, సిఐ కె.జనార్దన్ భక్తులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్‌ను సన్మానించిన జనసేన నాయకులు



**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** హిందూపురంలో కూటమి ప్రభుత్వం తరపున మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన డిఈ రమేష్‌ను హిందూపురం జనసేన ఇన్చార్జ్ ఆకుల ఉమేష్ మరియు జిల్లా కార్యదర్శి ఏవి రమణ, చిలమత్తూరు మండల అధ్యక్షుడు చిన్న ప్రవీణ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి వారికి జనసేన పార్టీ తరపున శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## భోగేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే పరిటాల సునీత..

**రామగిరి మేజర్ న్యూస్:** రాప్తాడు నియోజకవర్గం, రామగిరి మండలం, పేరూరు గ్రామ సమీపంలో కొలువైవున్న పురాతన శ్రీ భోగేశ్వర స్వామి ను మంగళవారం రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ కు పూర్ణకుంభంతో స్వాగతించారు. ఆలయం యొక్క విశిష్టతను అక్కడి ఆలయ అర్చకులను అడిగి తెలుసుకున్నారు. మాఘ మాసం చాలా పవిత్రమైన మాసం ఈ మాసంలో శివునికి ప్రత్యేకమైన పూజలు చేస్తుంటారు. అలాగే ప్రతి సంవత్సరము మండలంలోని పేరూరు గ్రామంలో భోగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేయడం ఆనవాయితీగా వస్తోంది అని అక్కడ ప్రజలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ వెంట కన్వీనర్ సుధాకర్, రాప్తాడు బిసి సెల్ అధ్యక్షుడు చిత్తరంజన్ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రాజీవ్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న ఆలయానికి విరాళం



**లేపాక్షి,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న దండు మరిగమ్మ, ఉత్సవ విగ్రహానికి రూ.1,30,000 భారీ విరాళాన్ని అందజేసి తన ఉదారతను లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానంద స్వామి చాటుకున్నారు. అంతే కాకుండా ఆలయ అభివృద్ధికి రానున్న రోజుల్లో తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నో ఆలయాలకు విరాళాలు అందజేస్తూ, ప్రజల మన్ననలు పొందుతున్నారు. తన సొంత నిధులతో విరాళాలు ఇవ్వడమే కాకుండా సామాజిక సేవలో కూడా తన వంతపు పాత్ర పోషిస్తూ సమాజ సేవలో కూడా ముం దుంటున్నారు. నియోజ కవర్గ వ్యాప్తంగా ప్రజలు ఎంతో గొప్పగా చెప్పుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో 1 ,30,000 నగదును ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, రాజీవ్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ధర్మవరంలో ప్రజా సమస్యలను పరిష్కరించండి

**-విజయవాడలో మంత్రి లోకేష్ ను కలిసిన పరిటాల శ్రీరామ్**
**-చేనేతలు, హాకీ గ్రౌండ్, సిల్క్ రాయితీ ఎంజేపీ పాఠశాల సమస్యల్ని వివరించిన శ్రీరామ్**
**-సానుకూలంగా స్పందించిన మంత్రి నారా లోకేష్**

**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరంలో నెలకొన్న పలు ప్రజా సమస్యలను పరిష్కరించి వాటి అభివృద్ధికి కృషి చేయాలని మంత్రి నారా లోకేష్ ను ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. విజయవాడలోని మంత్రి నివాసంలో మంగళవారం లోకేష్ ను శ్రీరామ్ కలిశారు. నియోజకవర్గంలో ఉన్న ప్రజాసమస్యలు, ఇతర వాటి గురించి చర్చించారు. మంత్రి లోకేష్ కు పలు అంశాలపై శ్రీరామ్ వినతి పత్రాలు అందజేశారు. ఇందులో ముఖ్యంగా శిల్క్ రాయితీ అంశాన్ని ప్రస్తావించారు. చేనేత పరిశ్రమకు కేంద్ర ప్రభుత్వం నుండి నేషనల్ హ్యాండ్ లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎన్ హెచ్ డి సి.) ద్వారా శిల్క్ పై రాయితీ అందేదన్నారు. దీని వలన ధర్మవరంలో ప్రతి చేనేత కార్మికునికి ఉపయోగపడేదన్నారు. ఈ పథకం వర్తిస్తే చేనేతతో అనుబంధంగా ఉన్న డైయింగ్, శిల్క్ మర్చంట్స్, రీలర్స్, ట్విస్టర్స్, వైండింగ్ మొదలైన అన్ని విభాగాలకు ఉపాధి లభిస్తుందన్నారు. వేలాది మంది చేనేతలకు ఉపయోగపడే ఈ పథకాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం అమలుపరచేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు హాకీ ఆస్ట్రో టర్ఫ్ గ్రౌండ్, హాకీ అకాడమీ మంజూరు చేయాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. ధర్మవరం పట్టణంలో 1954 సంవత్సరం లో ధర్మాంభ అథ్లెటిక్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఎంతో మంది హాకీలో శిక్షణ పొంది జాతీయ స్థాయిలో రాణించారన్నారు. అంతే కాకుండా ఇక్కడ జాతీయ, రాష్ట్ర స్థాయి



పోటీలు కూడా జరుగుతున్నాయన్నారు. హాకీ అంటే ఏపీలో ధర్మవరం క్రీడాకారులే గుర్తొస్తారన్నారు. అందుకే హాకీని మరింత ప్రోత్స హించే విధంగా ధర్మవరం పట్టణంలో హాకీ ఆస్ట్రో టర్ఫ్ మైదానం, హాకీ అకాడమీని మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై లోకేష్ స్పందిస్తూ.. వెంటనే శాప్ ఛైర్మన్ ని కలిసి అన్ని అంశాలు వివరించాలని.. త్వరలోనే ధర్మవరంలో హాకీకి ఒక మంచి గ్రౌండ్ నిర్మాణం చేపడుదామని హామీ ఇచ్చారు. అలాగే ధర్మవరం సమీపంలోని రేగాటిపల్లిలో ఉండాల్సిన మహాత్మా జ్యోతిబా ఫూలే బీసీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాల ప్రస్తుతం బత్తలపల్లిలో నిర్వహిస్తున్నారని.. ఇక్కడ అందుకు తగిన విధంగా మౌళిక వసతులు కల్పించాలని కోరారు. ఎస్సీ, బీసీ విద్యార్థులు సుమారు 360మంది ఉన్నారని.. అందుకు తగిన విధంగా బత్తలపల్లిలో సౌకర్యాలు లేవన్నారు. పాఠశాలలో మౌళిక సదుపాయాలతో పాటు విద్యకు సంబంధించిన సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పరిటాల శ్రీరామ్ చెప్పిన అన్ని అంశాల మీద మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించారు. త్వరలోనే వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# పోలీస్, పాత్రికేయులు ఫ్రెండ్లీగా ముందుకు సాగుదాం

**-ఏపీయూడబ్ల్యూజే కమిటీతో నూతన డిఎస్పి**



**ధర్మవరం మేజర్ న్యూస్:** పాత్రికేయులు పోలీసులు ఫ్రెండ్లీగా ముందుకు సాగుతూ అందరి సహకారం తో ధర్మవరం సబ్ డివిజన్ లో శాంతి భద్రతలకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా అవసరం ఉందని నూతన డిఎస్పీ హేమంత్ కుమార్ పేర్కొన్నారు. ధర్మవరం పట్టణంలోని ఎన్ జి ఓ హోమ్ లో మంగళవారం ధర్మవరం డివిజన్ ఏపీయూడబ్ల్యూజే కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో డీఎస్పీ హేమంత్ కుమార్ ను కమిటీ సభ్యులతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.. ముందుగా ధర్మవరం డివిజన్ ఏపీయూడబ్ల్యూజే కమిటీ సభ్యులకు డీఎస్పీ హేమంత్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా ఏపీయూడబ్ల్యూజే పరిచయ కార్యక్రమానికి డివిజన్లోని సభ్యులు రావడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఇలాగే మీ కమిటీ సభ్యులు ఐకమత్యంతో కలిసిమెలిసి ఉండాలన్నారు. ముఖ్యంగా సబ్ డివిజన్ లో ఏమన్నా సమస్యలు వస్తే నా దృష్టికి తీసుకువచ్చి సహకరించాలని డిఎస్పి కోరారు. అనంతరం



డిఎస్పీ హేమంత్ కుమార్ కు ధర్మవరం డివిజన్ ఏపీయూడబ్ల్యూజే కమిటీ సభ్యులు పరిచయం చేసుకున్నారు. డీఎస్పీ హేమంత్ కుమార్ కు ఏపీయూడబ్ల్యూజే కమిటీ సభ్యులు శాలువ మేమొంటో తో సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఏపీయూడబ్ల్యూజే ఏపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ జి.వి. నారాయణ, డివిజన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జానపాటి మోహన్, జంపుల అజయ్ నాయుడు, గౌరవాధ్యక్షులు విజయ్ భాస్కర్ రెడ్డి, జిల్లా కమిటీ నాయకులు రాంప్రసాద్, పూల మూర్తి ప్రసాద్, పామాల నాగేంద్ర, బిల్లే జయశంకర్, నాయకులు మదనపు రామాంజనేయులు, గురు ప్రసాద్, బావిశెట్టి, ఆర్ రామకృష్ణ, తో పాటు ధర్మవరం డివిజన్ లోని ధర్మవరం, బత్తలపల్లి, ముదిగుబ్బ, తాడిమర్రి, చెన్నే కొత్తపల్లి, రామగిరి విలేకరులు పాల్గొన్నారు

## సిమెంటు రోడ్డును
# ఆక్రమించి ఇంటి నిర్మాణం

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మండలంలోని వడిగేపల్లి పంచాయతీ పరిధి బత్తలపల్లి గ్రామంలో పార్లమెంటు సభ్యుల నిధులతో వేసిన సిమెంటు రోడ్డునే పూర్తిగా ఆక్రమించుకున్న అదే గ్రామానికి చెందిన సుబ్బన్న దర్జాగా గది నిర్మాణం చేపట్టారు. గతంలో అప్పటి పార్లమెంటు సభ్యులు నిమ్మల కిష్టప్ప తన ఎంపి నిధులతో ఆ గ్రామంలో సిమెంటు రోడ్డు ఏర్పాటు చేశారు. ఆ వీధి ఒక వైపు నుంచి మొదలై మరో వీధిని కలిపే విధంగా సిమెంటు రోడ్డు వేశారు. చివరలో రోడ్డు ముగింపు ఉందా అంటే అదీ లేదు, ఈ సిమెంటు రోడ్డు ఒక వీధి నుంచి మరొక వీధిని కలుపుతోంది. ఇలాంటి సిమెంటు రోడ్డులోనే ప్రబుద్ధుడు ఏకంగా గది నిర్మాణాలు మొదలెట్టాడు. గ్రామస్తులు, ఆ వీధిలో ఉన్న వారు రాకపోకలు ఎలా సాగించాలి. ఇలా అడ్డంగా కడితే ఎలా అంటూ నచ్చజెప్పడానికి యత్నించగా తాను అడ్డంగా కట్టేదని, ఎవరికి చెబుతారో చెప్పుకోండి, స్టేషన్లో ఫిర్యాదు చేసుకోండి, తాను కట్టితీరుతానని గొడవకు దిగినట్లుతెలుస్తోంది. చేసేది లేక అదే వీధిలో ఉన్న వారు మంగళవారం మధ్యాహ్నం తహశీల్దార్ జి. మారుతి, మండల అభివృద్ధి అధికారి నరేంద్ర కుమార్లకు సిమెంటు రోడ్డు



మొత్తం ఆక్రమించి కడుతున్న నిర్మాణాల ఫోటోలతో సహా ఫిర్యాదు చేశారు. దీన్ని తీవ్రంగా పరిగణించిన తహశీల్దార్ మారుతి వెంటనే సిమెంటు రోడ్డుకు అడ్డంగా కడుతున్న అక్రమ నిర్మాణాలు తొలగించాలని ఫోన్ ద్వారా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇంతలోనే విషయం తెలుసుకున్న వడిగేపల్లి సర్పంచ్ నరశింహమూర్తి అధికారుల సూచనల మేరకు సచివాలయ కార్యదర్శి, ఇంజనీరింగ్ సహాయకులు, సర్వేయర్లతో కలసి గ్రామానికి చేరుకున్నారు. అనంతరం అక్రమ కట్టడాలను నిలుపుదల చేయించారు. సొంత స్థలమైనా ఒక దఫా రోడ్డు ఏర్పాటు చేస్తే అదీ పంచాయతీ అధీనంలోకి వస్తుందని, ఇలా రోడ్డులో రాకపోకలను అడ్డగిస్తే ఇబ్బందులు ఎదుర్కొనాల్సి ఉంటుందని నచ్చజెప్పారు.

## శ్రీభద్రావతి భావనాఋషీంద్రుల
# స్వామి కల్యాణమహోత్సవానికి తరలిరండి

**-ఆలయ కమిటీ పిలుపు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని మార్కొండేయ స్వామి ఆలయంలో ఈనెల 6 నుంచి మూడు రోజుల పాటు శ్రీభద్రావతి భావనా ఋషీంద్రుల స్వామి కల్యాణోత్సవానికి భక్తులతోపాటు కులబాంధవులు తరలిరావాలని పద్మశాలీయ బహుత్తమ సంఘం అద్యక్ష, ఉపాధ్యక్షులు పుత్తారుద్రయ్య, జింకానాగభూషణ కోరారు. ఈ మేరకు మార్కొండేయ స్వామి ఆలయంలో మంగళ వారంస్వామివారి కల్యాణోత్సవ కరపత్రాలను విడుదల చేశారు. 6నగోపూజ,మహాగణపతిపూజ,బిందుసేవ, 7న శ్రీభద్రావతి భావనా ఋషీంద్రుల స్వామి కల్యాణోత్సవం జరుగుతుం దన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. 8న పంచామృతాభిషేకం, అష్టోత్తరం, వసంతోత్సవం, పూర్ణాహుతి కార్యక్రమాలతో ఉత్సవాలు ముగుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీయ బహుత్తమ సంఘం పట్టణ ప్రదానకార్యదర్శి బాలకుళ్లాయప్ప, సభ్యులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి సబ్సిడీ రుణాలకు రఖాస్తు చేసుకోండి

**-మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్**



**ధర్మవరం మేజర్ న్యూస్:** స్వయం ఉపాధి సబ్సిడీ రుణాలకు ధరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీసీ, ఈబీసీకేటగిరికిచెందిన 21 నుంచి60 సం వత్సరాలుమధ్య ఉన్నవారు సచివాలయాల్లో డిజిటల్ అసిస్టెంట్ల ద్వారా వైబ్సైట్లో ఈనెల 7వతేదీలోగా దరఖాస్తు చేసుకోవా లన్నారు. రుణాలకు బీపీఎల్ కుటుంబాల వారు అయిఉండాలన్నారు. జనరిక్ మెడికల్ షాపులకు దరఖాస్తు చేసుకోవడానికి (భీఫార్మ్, డీ ఫార్మ్) చేసిన వారు అర్హులన్నారు. దరఖాస్తు చేసుకునే వారు కుల దృవీకరణపత్రం, డేట్ ఆప్బరసర్టిఫికెట్, రేషన్, ఆదార్కార్డు, పోటో, బ్యాంక్ పాసు పుస్తకం, తదితర డాకుమెంట్స్తో సచివాల యంలోదరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని అర్హత ఉన్న వారు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## చేనేత వస్త్రవ్యాపారుల సమస్యలపై
# సీఎంను కలిసిన ధర్మవరం చేనేత ప్రముఖులు



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరంలో చేనేత వస్త్ర వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలు, బీసీ ఉద్యోగులు సమస్యలపై ధర్మవరం చేనేత ప్రముఖులు మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీసుకెళ్లారు. విజయవాడలో సీఎం చాంబర్లో దృష్టికి ధర్మవరం చేనేత వస్త్ర వ్యాపారులు గిర్రాజురవి,, నీలూరి శీన, శశి, హేమంత్, రమణ, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి నాగరాజులు కలిసి పలు సమస్యలను విన్నవించారు. స్పందించిన సీఎం త్వరలోనే వస్త్ర వ్యాపారులు పడుతున్న ఇబ్బందులపై ఒకకమిటీని నియమించి విధివిదానాలను రూపొందిస్తామి తెలియజేశారని చేనేత వస్త్ర వ్యాపారులు తెలిపారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు అని గిర్రజు రవి తెలిపారు.

## యోగాసనాల వల్ల
# విద్యార్థులకు ఆరోగ్యం.. ఉల్లాసం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** యోగాసనాలు వేయడం వలన విద్యార్థులకు ఆరోగ్యముతో పాటు ఉల్లాసం లభించడంతోపాటు మనసు ఎంతో నిశ్చలంగా ఉంటుందని ఉదయ్ కిరణ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రావు పేర్కొన్నారు. పాఠశాలలో మంగళవారం ఎన్సిసి విద్యార్థులతో రథసప్తమి సందర్భంగా సూర్య నమస్కారాలతో పాటు యోగాసనాలు వేయించారు. వీరికి శిక్షకులు జరీనా బేగం పలు ఆసనాలను వేయించారు. ఎన్సిసి విభాగంలో విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయ్ కిరణ్ పాఠశాల నిర్వాహకులు రిటైర్డ్ ఎంఈఓ సుబ్రహ్మణ్యం, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** నగరంలోని అశోక్ నగర్ లో శంకర్ (29) అనే వ్యక్తి ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. నగరంలోని ఫైనాన్స్ కార్పొరేషన్ లో ఉద్యోగ పని చేస్తున్న అతను తీవ్రమైన మానసిక ఒత్తిడితో సతమతమవుతూ ఇంట్లో ఉరేసుకొని మృతి చెందినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో సంఘటనా స్థలానికి చేరుకున్న నగరంలోని వన్ టౌన్ పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోనే మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## లక్ష్మీ నగర్‌లో వ్యక్తి ఆత్మహత్య



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** నగరంలోని లక్ష్మీ నగర్ లో ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది. రాప్తాడు నియోజకవర్గంలని ఆత్మకూరు మండలం వద్దుపల్లి గ్రామానికి చెందిన సుబ్బారెడ్డి (39) అనే వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. లత ఏడేళ్ల క్రితం అనంతపురం కు వచ్చి జెసిబి డ్రైవర్గా పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గతంలో రెండు సార్లు జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో తనకు జరిగిన ప్రమాదంపై మనస్థాపం చెంది ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు.

## "లక్షల డప్పులు - వేల గొంతులు" కార్యక్రమాన్ని విజయవంతం చేయండి




రాయదుర్గం, మేజర్ న్యూస్: ఈనెల 7వ తేదీన తెలంగాణా రాష్ట్రం హైదరాబాద్ లో సామాజిక ఉద్యమ నేత పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జరిగే "లక్షల డప్పులు- వేల గొంతులు" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు హెచ్. తిప్పేస్వామి పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు తీర్పుకు అనుగుణంగా ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలనే డిమాండ్ తో మందకృష్ణ మాదిగ ఈ కార్యక్రమానికి పిలుపునిచ్చారని తెలిపారు. మాదిగ, మాదిగ ఉపకులాల ఉద్యోగులు మరియు ఎమ్మార్పీఎస్ శ్రేణులందరూ చంకన డప్పు వేసుకుని వేలాదిగా హైదరాబాద్ కు తరలి వెళ్లి, కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## విద్యార్థులతో కలిసి రఘువీరారెడ్డి సూర్య నమస్కారాలు



మడకశిర మేజర్ న్యూస్: మడకశిర మండలం నీలకంఠాపురం గ్రామంలో ని ఆలయంలో రథసప్తమి వేడుకలు వైభవంగా నిర్వహించారు ఈ వేడుకల్లో ఆలయ కమిటీ చైర్మన్ శ్రీ ఎన్ రఘువీరారెడ్డి పాల్గొని అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తాదులు విద్యార్థులతో కలిసి మంగళవారం రోజు సూర్య నారాయణున్ని స్మరించుకుంటూ సూర్య నమస్కారాలు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పవిత్రమైన రథ సప్తమి రోజు సూర్యనారాయణుడికి పూజ చేయడం వల్ల ఏడు జన్మల పాపాలు తొలగిపోతాయని తెలియజేశారు.

## చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి



అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో ఉన్న అత్యవసర వైద్య విభాగంలో చికిత్స పొందుతూ నిప్పంటించుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఎల్లమ్మ (80) అనే వృద్ధురాలు చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందింది. సోమవారం మధ్యాహ్నం తీవ్రమైన వంటి నొప్పులతో బాధపడుతున్న ఆమె జీవితంపై విరక్తి చెంది నిప్పంటించుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. దీంతో ఆమెను అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.






# అనంతపురంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ డివై కుళ్లాయప్ప నేత్ర స్వీకరణ కేంద్రం ప్రారంభం

**- కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి రెడ్ క్రాస్ మేనేజింగ్ సభ్యులు కాపు రామచంద్రా రెడ్డి, అనంతపురం రెడ్ క్రాస్ చైర్‌పర్సన్ కాపు భారతీ**




**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (IRCS) అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో డివై కుల్లయ్యప్ప నేత్ర స్వీకరణ కేంద్రం ప్రారంభమైంది. ఈ కేంద్రం దాతల నుండి నేత్రాలను సేకరించి అంధులకు కాంతిని అందించడానికి సహాయపడుతుంది. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ మేజిస్ట్రేట్, IRCS అనంతపురం జిల్లా శాఖ అధ్యక్షుడు డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ముఖ్య అతిథిగా హాజరై నేత్ర స్వీకరణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డా.పాల్ రవి కుమార్, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డా.మాణిక్యరావు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, ఆర్ఎంఓ డా. హేమలత, జిల్లా అంధత్వ నివారణ సంస్థ డా. సైదన్న, ఆంధ్రప్రదేశ్ రెడ్ క్రాస్ మేనేజింగ్ సభ్యులు కాపు రామచంద్రా రెడ్డి, అనంతపురం రెడ్ క్రాస్ చైర్పర్సన్ కాపు భారతీ, డా. జగన్ మోహన్ (డిప్యూటీ మెడికల్ డైరెక్టర్), ఐఆర్సిఎస్ అనంతపురం వైస్ ఛైర్మన్ డా.లక్ష్మణ ప్రసాద్, జిల్లా రెడ్ క్రాస్ మేనేజింగ్ సభ్యులు డా.జనార్ధన్ రెడ్డి, ఆలంబన జనార్ధన్, ట్రెజెరర్ మల్లికార్జున, సుబ్రహ్మణ్యం, రెడ్ క్రాస్ ఐ ఎంట్రీ కమిటీ సభ్యులు చంద్రకాంత్ నాయుడు, డా.తిరుపతి నాయుడు, డా.భాను కిరణ్, లయన్స్ క్లబ్ ప్రతినిధి విరుపాక్ష రెడ్డి, రోటరీ క్లబ్ ప్రతినిధి భవాని కుమార్, బేగం మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ప్రముఖ నేత్ర వైద్యులు డా.అక్బర్ సాహెబ్, డా. వెంకటరామిరెడ్డి, డా.బాయపు రెడ్డి, డా.సిద్ధన్న పాల్గొన్నారు. అదనంగా, ఎస్ఎస్బిఎన్ ఎన్సిసి, ఎస్కే డిగ్రీ కాలేజ్, నర్సింగ్ కాలేజీల విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి మాట్లాడుతూ జిల్లా రెడ్ క్రాస్ శరవేగంగా దూసుకుపోతోందని, ఇప్పటికే మెంబర్షిప్ మరియు సిఎస్ఆర్ కార్యక్రమములలో రాష్ట్రంలోనే ముందువున్నామన్నారు. ఇక కంటి దాన అంగీకార పత్రముల సేకరణలో కూడా మన రెడ్ క్రాస్ రాష్ట్రంలోనే ముందుండాలని, కొంతకాలం క్రితం రెడ్ క్రాస్ చేపట్టిన కంటి అవగాహన ర్యాలీలోనే తన కుటుంబం మొత్తం ఈ కంటి దాన అంగీకార పత్రములు సమర్పించామని, ప్రజలు, విద్యార్థులు, యువకులు పెద్ద యెత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అదేవిధముగా ప్రస్తుతం కేవలం కార్నియా సేకరణకు పరిమితమైన ఈ రెడ్ క్రాస్ కంటి కేంద్రం అతి త్వరలోనే పూర్తి స్థాయి కంటి మార్పిడి చికిత్స చేయగలిగే కేంద్రంగా కావాలని, తద్వారా జిల్లాలో సేకరించిన కార్నియా జిల్లావారికి ఉపయోగ పడుతుందని, దానికి తన పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. కార్యక్రమములో రెడ్ క్రాస్ పొందిన సర్టిఫికెట్ ను జిల్లా కలెక్టర్ చేతుల్ మీదుగా రెడ్ క్రాస్ కమిటీకి అందచేశారు. కంటి కేంద్రమునకు ఆర్థిక సహాయం అందించటమే కాకుండా నిర్వహణలో సహకరిస్తున్న ఆపిల్ ఐ కేర్ మేనేజింగ్ డైరెక్టర్ డా.జగన్ మోహన్ ని ప్రత్యేకముగా అభినందించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రెడ్ క్రాస్ మేనేజింగ్ సభ్యులు కాపు రామచంద్రా రెడ్డి, అనంతపురం రెడ్ క్రాస్ చైర్పర్సన్ కాపు భారతీ, డా.లక్ష్మణ్ ప్రసాద్, డా.జగన్ మోహన్ మరియు ఇతర ప్రముఖులు నేత్రదానం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. "ఒక్కొక్కరు తమ కన్నులను దానం చేయడం ద్వారా అంధులకు వెలుగును అందించవచ్చు" అని వారు పేర్కొన్నారు. ఈ నేత్ర స్వీకరణ కేంద్రం వల్ల అనేక మంది అంధులకు కాంతిని ప్రసాదించగలమని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం నేత్రదానం అవగాహనను పెంపొందించేదుకు దాతల నుండి నేత్రాలను సమర్థవంతంగా సేకరించి అవసరమైనవారికి అందించేందుకు ఒక గొప్ప ముందడుగు. ఐఆర్సిఎస్ అనంతపురం జిల్లా శాఖ ప్రజలందరినీ నేత్రదానానికి ముందుకు రావాలని కోరుతోంది. నేత్రదానానికి సంబంధించిన మరింత సమాచారం కోసం IRCS DY కుల్లయ్యప్ప నేత్ర స్వీకరణ కేంద్రం, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ,CD హాస్పిటల్ కాంపౌండ్, ఓల్డ్ టౌన్, అనంతపురం" ను సంప్రదించాలన్నారు.

# వాల్మీకి విగ్రహం ఏర్పాటు కోసం కృషి చేయండి

**- ఇన్చార్జి తహసిల్దార్ మునివేలుకు వినతి పత్రం అందజేసిన రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగల్లి రాజు, వాల్మీకులు**



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన హీరేహాళ్‌లో వాల్మీకు విగ్రహ ఏర్పాటు కొరకు స్థలం కేటాయించాలని మంగళవారం తాసిల్దార్ కు వినతిపత్రం వాల్మీకులు అందించారు. ఈ సందర్భంగా వాల్మీకులు అత్యధిక జనాభా కలిగిన వాల్మీకులు విగ్రహం లేకపోవడంతో మండల కేంద్రంలో ఏదో ఒకచోట స్థలం కేటాయించి, తమకు గురువుగా భావించే వాల్మీకి కహని ఏర్పాటు కొరకే స్థలాన్ని కేటాయించాలని ఇన్చార్జి తాసిల్దార్ మునివేలను వాల్మీకులు రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగల్లి రాజు వినతిపత్రం అందించారు. అనంతరం వాల్మీకులు మాట్లాడుతూ పెద్ద ఎత్తున తహసిల్దార్ కార్యాలయానికి విచ్చేసి తమ డిమాండ్లను వినతిపత్ర రూపంలో తాసిల్దార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వాల్మీకులు గంట వెంకటేశులు, కనికి రి వన్నూరు స్వామి, వంద్రప్ప, హనుమంత్, బాబు, తదితరులు పెద్ద ఎత్తున వాల్మీకులు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

## – బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు

రాయదుర్గం, మేజర్ న్యూస్: వచ్చే ఏడాది రాష్ట్రంలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో తమ సత్తా చాటుతామని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజ్ ధీమా వ్యక్తం చేశారు. పట్టణంలోని ఎన్జీవో హోం లో మంగళవారం పార్టీ నాయకులు , కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు, అవినీతి అక్రమాలను వెలికితీస్తూ రాజ్యాంగబద్ధంగా, రాజ్యాధికారం కోసం తమ పార్టీ పనిచేస్తుందన్నారు. పార్టీ బలోపేతం చేయడానికి లక్ష్య సాధనతో బాధ్యత గా పనిచేయాలని పార్టీ నాయకులు , కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో కమిటీలు, సెక్టార్ కమిటీలు, బూత్ కమిటీలను నియమించి, నాయకులు బాధ్యత గా పనిచేసే సామర్థ్యాన్ని పెంపొందించేందుకు తగు కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజా సమస్యల పట్ల పోరాటాలు చేయడంతో నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి యువకులు, మహిళలు 70 మంది పార్టీ తీర్థం పుచ్చుకున్నట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గంలో బడుగు బలహీన వర్గాల వెంట ఉండే ఏకైక పార్టీ బహుజన సమాజ్ పార్టీ అన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన మండలం అధ్యక్షులు, కన్వీనర్లు, కార్యదర్శులు, కార్యకర్తలు, రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఉలుగప్ప, తాలూకా కన్వీనర్ కృష్ణ, రాయదుర్గం మండల అధ్యక్షులు జయచంద్ర, ప్రకాష్, పట్టణ అధ్యక్షులు బసవరాజు, నాయకులు పక్కీరప్ప, పల్లెపల్లి తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జేడి శామ్యూల్‌ను సన్మానించిన గైబువలి



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : హిందీ ప్రచారసభ హైదరాబాద్ ఆధ్వర్యంలో రీజనల్ జాయింట్ డైరక్టర్ శ్యామ్యూల్ ని కడపలో వారి కార్యాలయంలో హిందీ ప్రచారసభ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ఎస్. గైబువల్లి శాలువా, హారముతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను, డైరీని అందించారు. ఈ సందర్భంగా హిందీ ప్రచారసభ జనరల్ సెక్రటరీ ఎస్.గైబువల్లి మాట్లాడుతూ.. ఆర్.జె.డి. శ్యామ్యూల్ గతంలో అనంతపురం జిల్లా జిల్లా విద్యాశాఖాధికారిగా వున్నప్పుడు జిల్లా విద్యాశాఖ, హిందీ ప్రచారసభ సంయుక్త ఆధ్వర్యంలో దక్షిణ భారతదేశ స్థాయిలో నిర్వహించిన హిందీ భాషా దినోత్సవ కార్యక్రమం దేశవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిందని గుర్తు చేశారు. హిందీ భాషాభివృద్ధి కార్యక్రమములకు సహకరించిన శ్యామ్యూల్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఆర్.జె.డి. శ్యామ్యూల్ మాట్లాడుతూ దేశ అధికార భాష హిందీ ప్రచారానికి, హిందీ భాషాభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమములో ఉపాధ్యాయ సత్తా నాయకులు, మాల్యాం జెడ్.పి. హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు పి. ఫయాజుద్దీన్, గోళ్ళ జెడ్.పి. హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎమ్. అజ్మతుల్లా తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయి పరిశీలనను బహిష్కరించిన లబ్ధిదారులు



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : మాజీ నక్సలైట్లు మావులకు పునరావసం కల్పించడానికి 2013లో భూమిని కొనుగోలు చేసి పట్టాల పొందిన లబ్ధిదారులకు క్షేత్రస్థాయిలో పట్టాలను పరిశీలించి లబ్ధిదారులకు న్యాయం చేయాలని శ్రీ సత్య సాయి జిల్లా వ్యవసాయ కార్మిక సంగం ఆధ్వర్యంలో సానుభూతి పరులకు – అండగా నిలిచింది. గత 20 రోజుల నుండి మాజీ సానుభూతిపరుల హక్కు అనుభవం కలిగిన కప్పలబండ 315 – 1 నందు ఇళ్ల స్థలాలను కొంతమంది భూకబ్జా దారులు దౌర్జన్యంగా అన్యాక్రాంతం చేస్తున్నారని కలెక్టరు ,ఆర్డిఓ ,తాసిల్దార్, పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. అందులో భాగంగా సోమవారం ఆర్డీవో క్షేత్రస్థాయి పరిశీలన చేస్తా పర్యటనకు వస్తున్న సందర్భంగా భూ కబ్జాదారులు , పెత్తందారుల ఇరు వర్గాలను ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ నక్సలైట్లు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ ఇప్పటికి అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. ఇరు వర్గాలను పిలవడం వల్ల వివాదాస్పదంగా మారీ గొడవలు జరిగే అవకాశం ఉంది. అందుకు అనుగుణంగా 2 విడతలుగా విచారణ చేయాలని హక్కుదారులకు న్యాయం చేయాలని కోర్టు ఉత్తర్వులు అమలుకు కృషి చేయాలని డిమాండ్ చేస్తూ అప్పటివరకు తమరి పరిశీలన చేయకండిని వారు తెలిపారు. రాతపూర్వకంగా మాజీ సానుభూతిపరులు, ఆర్డిఓ కి వ్యక్తిగత వినతిపత్రాలు అందించారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ స్థలాల దగ్గరకు వస్తే స్థలాలు కేటాయిస్తామని ఎలాంటి గొడవలు జరగకుండా జాగ్రత్త తీసుకుంటామని చెప్పడం జరిగింది , అయినా మాజీ నక్సలైట్లు స్థలాల దగ్గరకు వెళ్లకుండా నిరాకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మాఓ లు బాలు , శ్రీనివాసులు , రత్న కుమార్ , శ్రీరాములు, ఆదినారాయణప్ప ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న ,జిల్లా కోశాధికారి సాకే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ అనుమతులు లేని

# లేఅవుట్‌లో నోటీసు బోర్డులు ఏర్పాటు




పరిగి మేజర్ న్యూస్:పరిగి మండలం యర్రగుంట పంచాయితీ హైవే సమీపంలోని సిఎన్ జి బంక్ పక్కన ఉన్న 5ఎకరాల 58సెంట్లు సర్వే నెంబర్ 96-1 ఏర్పాటుచేసిన లేఅవుట్ గ్రామపంచాయతీ అనుమతులు లేకపోవడంతో ఎంపీడీవో శ్రీధర్ నోటీసు బోర్డు ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి సంబంధించిన ఎవరనేది ఒక ప్రశ్నలాగే మిగిలిపోయింది ఎంపీడీవో మాట్లాడుతూ పంచాయతీ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి. ఇప్పటి వరకు సంబంధించి తీసుకోలేదు. పంచాయతీకి కట్టాల్సిన రాయల్టీ కట్టలేదు. ప్లాట్లు కొన్న లబ్ధిదారులు గృహ నిర్మాణాలు చేపట్టే సమయంలో వారికి అనుమతులు ఇవ్వడం కుదరదు అని తెలియజేశారు.

### కొనుగలుదారుల గుర్తుంచుకోవాల్సిన విషయాలు

పరిగి మండల వ్యాప్తంగా వెలసిన లే అవుట్ కి సంబంధించి వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చారా లేదా. ల్యాండ్ కన్వర్షన్ కింద అధికారులకు దరఖాస్తు చేయాలి. ల్యాండ్ కన్వర్షన్ అనుమతులతో పంచాయతీ అప్రూవల్ ఉండాలి. 10 శాతం భూమిని పంచాయతీకి అప్పగిస్తూ బడి గుడి క్రీడా ప్రాంగణాలకు స్థలం కేటాయించాలి. విశాలమైన వీధులు డ్రైనేజీ నిర్మాణాలకు వీలుగా ఉండాలి. విద్యుత్ సౌకర్యం కోసం పంచాయతీ సెక్రటరీల అనుమతి తీసుకోవాలి. రిజిస్ట్రేషన్ చేసేటప్పుడు సెంట్లు లెక్కలో రిజిస్ట్రేషన్ చేపిస్తున్నారా సైట్ కి సంబంధించి రిజిస్ట్రేషన్ చేపిస్తున్నారా గమనించుకోవాలి ఎందుకంటే వ్యవసాయ భూమిలో సెంట్లు ప్రకారం చేపిస్తే కొనుగోలుదారులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి రానేవస్తుంది ఎందుకంటే ఒక లేఅవుట్ లో సైట్లన్నీ సేల్ చేసిన తర్వాత ఆ యజమానికి ఎటువంటి అర్హతలు ఉండవు పంచాయతీకి సంబంధించిన అధికారులకు రిజిస్ట్రేషన్ చేపించుకున్న వాళ్లకి డెవలప్మెంట్ కి సంబంధించి మాత్రమే ఉంటుంది రియల్ ఎస్టేట్ యజమానులు ఒక సైట్ కొన్న వాళ్ళకి కమిషన్ ఇస్తూ రిజిస్ట్రేషన్ ఫీజులు ఉండవు అంటూ అదనంగా ఒక 10సైట్లు సేల్ చెపిస్తే ఒక సైట్ ఫ్రీగా ఇస్తామని ఆశ చూపడంతో రియల్ ఎస్టేట్ అంటే ఏంటో తెలియని వాళ్లు కూడా యూట్యూబ్ వీడియోస్ చూసి ఇదే నిజమైన సంపాదన అనుకొని ఒక్క రూపాయి పెట్టుబడి లేకుండా లక్షల సంపాదించవచ్చు అని కొత్త తరహాలో వీరు అట్రాక్టివ్ గా మాట్లాడటం రోజుకు ఒక 20 మందికి సైటు భూములు చూపించడం మనం పెట్టేది 10లక్షలు అయితే వచ్చేది 45లక్షలు .మా దగ్గర అంత డబ్బు లేదు బిజినెస్ సంబంధించి మొత్తం తెలుసు. డబ్బులు బ్యాంకులో దాచుకోవడం వల్ల వడ్డీ తక్కువ వస్తుంది భూమి మీద పెడితే ఐదు పది సంవత్సరాలలో లాభాలు తీసుకోనే ఒకే ఒక మార్గం రియల్ ఎస్టేట్. ప్రపంచ జనాభా పెరుగుతుందే తప్ప భూమి పెరగడం లేదు కాబట్టి జనాభా ఎక్కువ అయ్యే కొద్ది లాండ్స్ కు వ్యాల్యూ ఎక్కువ ఉంటుంది అని దీని మీద ఇన్వెస్ట్ చేసే ప్రతి రూపాయి భవిష్యత్తులో ముఖ్యంగా మీరు కోటీశ్వరులు కావచ్చు. అనే ఆవిధంగా ఆలోచనలు వాళ్ళు మెదడులోకి బలంగా వెళ్లేలా వీరి మాట తీరుతో దీనికి మించిన ఇంకో మార్గం లేదు అనేవిధంగా మార్చేయడం వీరి ప్రత్యేకత.

# వివేకానంద యోగ కేంద్రంచే సామూహిక సూర్య నమస్కారాలు






**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : వివేకానంద యోగ కేంద్ర ఆధ్వర్యంలో గత 20 సంవత్సరములుగా ప్రతి సంవత్సరం రథసప్తమికి సామూహిక సూర్య నమస్కారములు ఒక్క రౌండ్ కు12 ఆసనాల తో108 రౌండ్లు మంత్ర ఉచ్చరణ తో చేయుచున్నారు . ఈరోజు ఆర్ట్స్ కాలేజ్ బాస్కెట్బాల్ గ్రౌండ్ లో అనంతపూర్ పట్టణ ప్రజలు, యోగ అభిమానులు ,యోగ సాధకులు , విద్యార్థిని విద్యార్థులు సుమారు ఒక 300 మంది సామూహిక సూర్య నమస్కారాలతో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమము రాజా శేఖర రెడ్డి అధ్యక్షత వహించి పట్టణములో ఉచిత యోగ తరగతులను ప్రజలు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యఅతిథిగా ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మశ్రీ హాజరై యోగసాధకులను అందర్నీ అభినందించారు. రథసప్తమి యొక్క విశిష్టతను విద్యార్థులకు, యోగ సాధకులకు చక్కగా వివరించి, ప్రతిరోజు సూర్య నమస్కారములు చేయటం వలన సంపూర్ణమైన ఆరోగ్యము మానసిక పరిపక్వత మానసిక ఒత్తిడి నుండి దూరము కావటానికి, విద్యార్థులకు ఏకాగ్రత కోసం ఈ సూర్య నమస్కారములు బాగా ఉపయోగకరము అని వారు తమ సందేశంలో పేర్కొన్నారు . అదేవిధంగా వివేకానంద జయంతి సందర్భంగాజరిగిన యోగాసన పోటీలలో పాల్గొన్న విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమాన్ని యోగ ఆర్ట్స్ కాలేజ్, సాధకులు అందరూ సమిష్టిగా నిర్వహించటం, మిగతా వివేకానంద యోగా కేంద్ర సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనే సూర్య నమస్కార మహా యజ్ఞాన్ని చక్కగా నిర్వర్తించారు. ఎస్ఎస్ అసోసియేట్ ఇంజనీర్ ఎస్ .సుధాకర్ అతిథిగా కార్యక్రమంలో పాల్గొని ప్రతిరోజు సూర్య నమస్కారము చేయటం వలన శరీరమునకు కావలసిన విటమిన్ 'డి 'అధిక భాగంలో లభించునని తెలియజేశారు. యోగ కేంద్ర అధ్యక్షులు ఎం.రాజశేఖర్ రెడ్డి , వై ఆంజనేయులు, ఈ.న్.మారుతి ప్రసాద్, సుధాకర్ మూర్తి,పుల్లయ్య, వై.తారకరామయ్య ,గురు రాజారావు, దివాకర్,కృష్ణ కృష్ణ వేణి కమిటీ సభ్యులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.అదే విధముగా ఆర్ట్స్ కాలేజీ యోగ గురువు శ్రీ వై ఆంజనేయులు, మల్లికార్జున, శ్రీనివాస రెడ్డి,రమణ,రాజగోపాల్ కార్యక్రమాన్ని నిర్వహించినారు. డి పీ ర్ ఓ గురు స్వామి కూడా పాల్గొన్నారు.

# మేకలు, గొర్రెలకు పిపిఆర్ వ్యాక్సిన్‌లను వేసిన వెటర్నరీ సిబ్బంది



మడకశిర, మేజర్, న్యూస్ : మండల పరిధిలోని గౌడనహల్లి పంచాయతీ జమ్మానిపల్లి గ్రామంలో మంగళవారం వెటర్నరీ సిబ్బంది మేకలు, గొర్రెలకు వ్యాధులు సంక్రమించకుండా ముందస్తుగా పిపి వ్యాక్సిన్ వేశారు. అనంతరం నులిపురుగు నివారణకు డీ వార్మింగ్ మందలను మేకలు, గొర్రెల కాపరులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో అనిమల్ హస్బెండరి అసిస్టెంట్లు వెంకటేష్, నటరాజ్, భరత్, ప్రసాద్, మేకలు గొర్రెల కాపరులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.



## పీవీకేకే ఐటీలో డిజిటల్ యుగంలో మల్టీమీడియాపై అవగాహన



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** పీవీకేకే ఇంజినీరింగ్ కాలేజ్, అనంతపురం లో సివిల్ ఇంజినీరింగ్ విభాగం, కెరీర్ గైడెన్స్ సెల్ సంయుక్తంగా డిజిటల్ యుగంలో మల్టీమీడియా అవగాహన అనే అంశంపై ప్రత్యేక సెమినార్ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి మాక్ అనంతపురం అనే సంస్థ ప్రతినిధి, పీవీకేకే ఐటీ మాజీ విద్యార్థిని హర్షిణి ముఖ్య వక్తగా హాజరయ్యారు. కార్యక్రమంలో హర్షిణి మల్టీమీడియా ప్రాధాన్యత, డిజిటల్ టెక్నాలజీ పెరుగుతున్న విధానం, విద్యార్థులకు అందుబాటులో ఉన్న అవకాశాలు తదితర అంశాలపై వివరించారు. గ్రాఫిక్స్, యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్ వంటి రంగాల్లో ఉన్న అవకాశాలను వివరించడంతో పాటు, విద్యార్థులు తమ భవిష్యత్‌ను మల్టీమీడియా రంగంలో ఎలా తీర్చిదిద్దుకోవచ్చో స్పష్టంగా తెలియజేశారు. ఈ అవగాహన కార్యక్రమం విద్యార్థులకు మల్టీమీడియా రంగంలోని అవకాశాలను సద్వినియోగం చేసుకోవడంలో ఎంతో ఉపయోగపడుతుందని కళాశాల చైర్మన్ డా.పల్లె కిషోర్ తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.బండి రమేష్ బాబు, కెరీర్ గైడెన్స్ సెల్ కోఆర్డినేటర్ వహీదా, రాము, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో "పోషణ వాటికలు" ఏర్పాటు



లేపాక్షి , మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ వాటికలను ఏర్పాటు చేశారు. మండలంలోని కంచి సముద్రం, నాయన పల్లి, బసవనపల్లి, కల్లూరు, తిమ్మగాన పల్లి తదితర సెంటర్ల లో పోసిన వాటికలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయా అంగన్వాడి సెంటర్లలో ఆకుకూరలు, పండ్లు, కూరగాయలు మొదలగు వాటిని అంగన్వాడి సెంటర్లలో పెంచి బాలింతలకు, చిన్నారులకు ఇవ్వడం వలన మంచి పోషక విలువలతో కూడిన ఆహారం అందుతుందన్నారు. దీంతో బాలింతలు, చిన్న పిల్లలు ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయా సెంటర్లలో పోషణ వాటికలను ఏర్పాటు చేసిన వారికి ప్రభుత్వము నుంచి పదివేల రూపాయలు పారితోషకాన్ని కూడా అందజేశారు. అదే విధంగా ప్రభుత్వం అనేక అంగన్వాడి సెంటర్లలో పోషణ వాటికలు అభివృద్ధి చేస్తామని సిడిపిఓ శాంతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు, ఆయాలు, బాలింతలు, ఆయా గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్క్రాబ్ కమిటీ సభ్యులు కలసి మెలసి వ్యాపారాలు చేసుకోండి



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : గుజరీ వ్యాపారులు నూతన కమిటీ సభ్యులు కలసి మెలసి తమ వ్యాపారాలు చేసుకోవాలని మునిసిపల్ చైర్మన్ రమేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం హిందూపురం పట్టణంలోని ఆర్.యం.యస్ ఫంక్షన్ హాల్ లో స్క్రాబ్ నూతన కమిటీ సభ్యులు పరిచయ వేదిక సమావేశంలో మునిసిపల్ చైర్మన్ రమేష్ కుమార్ మాట్లాడారు. తమ ప్రభుత్వంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆద్వర్యంలో వ్యాపారులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందజేస్తున్నామని కలసిమెలసి వుండి వ్యాపారం చేసుకొంటే ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ముందుకు పోగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘని, కాంగ్రెస్ డిసిసి అధ్యక్షులు ఎంహెచ్ ఇనయ్ తుల్లా, మాజీ మున్సిపల్ చైర్మన్ జె.వి అనిల్ కుమార్, టిడిపి నాయకులు జేవి వేణుగోపాల్, లాయర్ శివశంకర్, ఆర్ఎంఎస్ షఫీ, ఆడిటర్ నూరుల్లా, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు హిందూపురం అసెంబ్లీ కోఆర్డినేటర్ యం.ఇ.కిఫాయతుల్లా కమిటీ సభ్యులు అజ్మతుల్లా తదితర నాయకులు, కౌన్సిలర్లు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 5న కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త నిరసన



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 5న జరిగే నిరసన ర్యాలీ లలో ఉద్యోగ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. ఈ మేరకు సిఐటియు జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ ఎస్ వెంకటేష్ మాట్లాడుతూ కార్మికవర్గానికి ప్రస్తుతం వున్న కొద్దిపాటి హక్కులను కుదించడమే లేబర్ కోడ్ ముఖ్య ఉద్దేశం అన్నారు. సరళీకరణ విధానాల అమలులో భాగంగా ప్రస్తుత కార్మిక చట్టాలు తమకుఅడ్డంకిగా ఉన్నాయని వాదిస్తున్నారు. కార్మికహక్కులు కాలరాసి పెట్టుబడిదారులకు పెద్దపీఠ వేయడానికి లేబర్ కోడ్ ను తెచ్చారన్నారు. కార్మిక చట్టాలు అమలు లోకి తెచ్చి కార్మిక వర్గాన్ని కట్టుబానిసలుగా పనీచేయించి దోపిడీని మరింత తీవ్రతరం చేయబోతున్నదని, అందుకే యావత్తు కార్మిక వర్గాన్ని చైతన్యపరిచి, లేబర్ రోడ్ ప్రమాదాన్ని వివరించడం జరుగుతుందన్నారు. అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధం అయితే కార్మిక వర్గం నిరవధిక సమ్మెలకే సిద్ధంకావాలి, లేకుంటే కార్మికవర్గం బ్రతకడమే కష్టమవుతుందన్నారు. ఎంత కాలమైనా రిజిస్ట్రేషన్ చేయకుండా అలస్యం చేయవచ్చు. అందుకే తమిళనాడులో సామ్సంగ్ కార్మికులు భారీ పోరాటం జరిపారు, యజమాని అనుకూల యూనియన్ అయితే రెండు రోజుల్లోనే రిజిస్ట్రేషన్ చేయవచ్చు, కార్మికులను హైర్ ఫైర్ పద్ధతిలో ఇష్టం వచ్చినట్లు తొలగించవచ్చు. ఫిక్స్ డ్ టెర్మ్ ఎంప్లాయ్ మెంట్ పేరుతో పర్మినెంట్ కార్మికులను నోటీసు ఇవ్వకుండా, తొలగించడానికి అవకాశం ఉందని, మూసివేతలు 100 మంది కి పైగా వుంటేనే ప్రభుత్వ అనుమతి పొందాలని. దీని వల్ల 90% మంది కార్మికులు చట్టపరిధికి బయటకు వెళ్తారు. చట్టం మార్చకుండా ఈ సంఖ్యను ఎంతకైనా భవిష్యత్లో మార్చవచ్చు. కార్మికులు, సూపర్ వైజర్లు నిర్వచనాలు మార్చారు. ట్రైనీల నిర్వచనం లేకుండా చేసి పర్మినెంట్ కార్మికులలాగా పనిచేయించవచ్చు నన్నారు. ప్రభుత్వాలు కార్పొరేట్లు కోరుతున్నట్లు పనిగంటలు ఇష్టం వచ్చినట్లు పెంచవచ్చు. అందుకే ఎల్ టి యజమాని నెలకు 48 గంటల బదులు 90 గంటలు. కార్మికులు పనిచేయాలని డిమాండ్ చేస్తున్నారు. కార్మిక వర్గానికి వ్యతిరేకంగా ప్రభుత్వ విధానాలు అమలు జరిపితే తిరుగుబాట్లు అవుతాయని, సమ్మెలు చేయకుండా గతంలో 10 శాతం అత్యవసర సర్వీసుల్లోనే సమ్మెనోటీసు ఇవ్వాలి కానీ నేడు అన్ని రంగాలకు విస్తరింపచేశారు. చట్టవ్యతిరేక సమ్మెచేస్తే యూనియన్ రిజిస్ట్రేషన్, గుర్తింపు రద్దుతో సహా జరిమానాలు తీవ్రంగా పెంచారు, కాని మరోవైపున యజమానులు ఏ చట్టాల అమలును ఉల్లంఘించినా తనిఖీలు లేకుండా చేశారు. అందువల్లే ప్రతి రోజు కార్మికులు ఫ్యాక్టరీల్లో ప్రాణాలు కోల్పోతున్నారు. లేబర్ కోడ్ వల్ల ప్రాణానికి భద్రత లేకుండా పోయిందని, యజమానులకు గతంలో ఉన్న జైలు శిక్షలు లేకుండా చేశారు. పి.ఎఫ్, ఇఎస్ఐ కనీస వేతనాలు అమలు లాంటి ప్రాథమిక చట్టాల అమలుకు అదోగతి పడుతుందన్నారు. ఏ హక్కులు లేనప్పుడే కార్మిక వర్గం పోరాడే హక్కులు సాధించింది. ఉన్న హక్కులు లేకుండా చేస్తామంటే కార్మికవర్గం కాళ్ళుముకునుకొని కూర్చో దన్నారు కార్మిక వర్గలక్షణం అన్యాయాలపై తిరుగుబాటు కార్మికులను చైతన్యవచ్చి యాపత్తు కార్మికులు ఈ పోరాటంలో పాల్గోవాలని కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ టియు పుట్టపర్తి కోకన్వీనర్ పెదపల్లి బాబా, బుక్కపట్నం మండల కన్వీనర్ బ్యాళ్ళ అంజి కొత్తచెరువు మండల కన్వీనర్ ముత్యాలు ప్రమీల పాల్గొన్నారు.

# శ్రీ సత్యసాయి జిల్లా బిజెపి అధ్యక్షునికి సన్మానం

పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లాలో బీజేపీ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని జిల్లా అధ్యక్షుడు జీఎం శేఖర్ తెలిపారు. మంగళవారం పుట్టపర్తిలోని జానకిరామయ్య కళ్యాణ మండపంలో నూతనంగా బిజెపి అధ్యక్షుడిగా ఎన్నికైన జిఎం శేఖర్ కు బిజెపి నాయకులు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పుట్టపర్తి, కొత్తచెరువు, కదిరి మండలాలకు చెందిన నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. జిఎం శేఖర్ కు పూలమాలలు, దుశ్యాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్ మాట్లాడుతూ బిజెపి మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అందరికీ అందుబాటులో ఉంటూ కార్యకర్తలకు ఎటువంటి సమస్యలు ఉన్న పరిష్కార దిశగా పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఉత్తమ రెడ్డి, బూదిలి సుదర్శన్,



మేకల శ్రీనివాసులు, రాజారెడ్డి, కొండమరాజు, శేషాద్రి నాయుడు, కళ్యాణ్, బాలగంగాధర్, సుదర్శన్ నాయుడు, మహానంద, గంగాధర్ నాయుడు, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# 7న మాదిగల సాంస్కృతిక భారీ ప్రదర్శనకు తరలిరండి

### – ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను తక్షణం అమలు కోసం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్ )వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో "లక్షల డప్పులు - వేల గొంతులు" పేరుతో మాదిగల సాంస్కృతిక భారీ ప్రదర్శనను చేపడుతున్నామని. ఈ భారీ ర్యాలీకి ఉమ్మడి అనంతపురం జిల్లా నుండి మాదిగలంతా డప్పులు సంకన వేసుకొని హైదరాబాద్ కు వేలాదిగా తరలిరావాలని ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఉపాధ్యాయ భవన్లో ఆయన విలేకర్ సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉన్నదని 2024 ఆగస్టు 1 న సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పు మేరకు ఈ తెలంగాణ రాష్ట్ర కేబినెట్ ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని. ఇందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి



కృతజ్ఞతలు తెలిపారు. మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్లు పోరాడి సాధించుకున్న తెలం గాణ మాదిగలకు అభినందనలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా తక్షణం ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి వారు విజ్ఞప్తి చేశారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏర్పాటు చేసిన రాజీవ్ రంజన్ మిశ్రా ఏకసభ్య కమిషన్ వెంటనే రాష్ట్ర ప్రభుత్వానికి తన నివేదికను అందజేయాలని, తద్వారా వర్గీకరణ అమలు అయ్యేందుకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎంఈఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.గంగాధర్, జాతీయ కార్యవర్గ సభ్యుడు అమర్నాథ్, ఎం.ఎస్.పి జిల్లా అధ్యక్షులు బండారు కదిరప్ప, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రెసిడెంట్ బండారు చంద్రశేఖర్ మాదిగ, అధికార ప్రతినిధి నాగభూషణ, ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మన్నెపాకుల రమేష్, మాదిగ యువసేన నాయకులు నరసింహులు, ఓబులేసు, నాగరాజు, కుళ్ళాయప్ప, నరేష్ పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు

**గోరంట్ల మేజర్ న్యూస్:** నిత్యం మద్యం సేవించి వచ్చి పాఠశాలలోని విద్యార్థుల పట్ల అసభ్యంగా అనుచితంగా ప్రవర్తిస్తున్న ప్రధానోపాధ్యాయుడు పై విద్యార్థుల తండ్రి ఫిర్యాదు మేరకు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు గోరంట్ల సీఐ బోయ శేఖర్ తెలిపారు, గోరంట్ల పట్టణంలోని ఎంపీపీ వంక స్కూల్ నందు ప్రధానో పాధ్యాయుడిగా పని చేస్తున్న నాగేశ్వరరావు మద్యం సేవించి వచ్చి విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తించాడని విద్యార్థులు తల్లిదండ్రులకు ఫిర్యాదు చేయడంతో తల్లిదండ్రులు మండల విద్యాధికారికి మరియు పోలీసులకు ఫిర్యాదు చేశారు, అదేవిధంగా పి హసేన్ సాబ్ ఫిర్యాదు మేరకు ప్రధానోపాధ్యాయుడు పై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేయడం జరిగింది అన్నారు,అదేవిధంగా మండల విద్యాధికారులు 1,2 జాన్ రెడ్డప్ప మరియు గోపాల్ సిఐ బోయ శేఖర్ లు ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి తల్లితండ్రులతో విద్యార్థులతో విచారణ చేపట్టారు.

## సీనియర్ కార్యకర్త మృతి..ఎమ్మెల్యే నివాళులు



నల్లమాడ, మేజర్ న్యూస్:మండలంలోని దొన్నికోట గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త ఘని మృతి చెందడంతో బాధాకరమని, ఆయన మరణ వార్త తెలుసుకున్న పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మె ల్యే పల్లె సింధూర రెడ్డి మంగళవారం ఆ గ్రామానికి వెళ్లి ఘని కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఘని భౌతికకాయానికి పూలమాల వేసి నివాళు లర్పించారు . తీవ్ర విషాదంలో ఉన్న సతీమణి మహబూబ్ బి, కుమారుడు కాశీంపీర ను ఓదార్చి ధైర్యం చెప్పారు.అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే తో పాటు స్థానిక టిడిపి నాయకులు బసి రెడ్డి కేశవరెడ్డి, పచ్చర్ల రమణ, మండల కన్వీనర్ మైలే శంకర్, టిడిపి నాయకులు ఉన్నారు.

## మున్సిపల్ చైర్మన్ డి.ఈ.రమేష్ కుమార్‌ను సన్మానించిన జనసేన నాయకులు



హిందూపురం మేజర్ న్యూస్: నూతనంగా ఎంపికైన మునిసిపల్ చైర్మన్ కూటమి నాయకుడు డి.ఈ.రమేష్ కుమార్ ని ఆయన స్వగృహం లో హిందూపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ఆకుల ఉమేష్ ఆధ్వర్యంలో జనసేన నాయకులు ఘనంగా సన్మానించడం జరిగింది. హిందూపురం మునిసిపాలిటీ అభివృద్ధి కి కూటమి ప్రభుత్వం నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో అభివృద్ధి పథంలో ముందుకు పోవాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రమణ,చక్రవర్తి,చిన్నా, ప్రవీణ్,లోకేష్,భాస్కర్,విజయ్, చలపతి,లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం

గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండలంలోని చిన్నమిట్ట వద్ద నిర్మాణ దశలో ఉన్నటువంటి చిన్నమిట్ట శ్రీధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయం నిర్మాణం కొరకు మండలంలోని కొట్లపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు, రిటైర్డ్ టీచర్ అప్పిరెడ్డి వెంకటరమణ రెడ్డి మంగళవారం శ్రీధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయ



పనులు జరుగుతున్న విషయం తెలుసుకొని తనవంతుగా 50,116 విరాళం ఆలయ కమిటీ సభ్యులకు అందించడం జరిగింది. అదేవిధంగా ఆల య అభివృద్ధికి తనవంతు సహాయ, సహకారాలు ఉంటా యని కమిటీ సభ్యు లకు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేయండి

**– ప్రభుత్వ విప్ , ఎమ్మెల్యే కాలవ – ఆసుపత్రి అభివృద్ధి సలహా మండలి సభ్యులతో ప్రమాణ స్వీకారం**



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగులకు వైద్య సిబ్బంది మెరుగైన వైద్య సేవలందించేలా మీ వంతు గా కృషి చేయాలని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సూచించారు. రాయదుర్గం ప్రాంతీయ వైద్యశాల అభివృద్ధి సలహా మండలి తొలి సమావేశం మంగళవారం ఆస్పత్రిలో నిర్వహించారు. ఆస్పత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ హెూదాలో పాల్గొన్న కాలవ ఆసు పత్రి అభివృద్ధి సలహా మండలి సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సమా వేశంలో ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల నుండి పేదలు ఎక్కువ భాగం వైద్య సేవల కోసం వస్తుంటారన్నారు. ఏ చిన్న సేవలు అవసరమైనా బళ్ళారి, అనంతపురం వెళ్లే అవసరం రాకుండా వైద్య సేవల విస్తరణకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నానన్నారు. తాను మంత్రిగా ఉన్నప్పుడే 30 పడకల ఆస్పత్రిని ఒకేసారి వంద పడకల సామర్థ్యా నికి పెంచానన్నారు. అదనపు భవనాల నిర్మాణం పనులు కూడా అప్పుడే ప్రారంభిం చామన్నారు. 22 మంది వైద్యులు పని చేయా ల్సి ఉండగా ప్రస్తుతం ఏడుగురు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారన్నారు. భవన నిర్మాణాలు త్వరగా పూర్తిచేసి పూర్తి స్థాయి వైద్య సిబ్బందిని నియమించుకోగలిగితే అన్ని రకాల వైద్య సేవలు ఇక్కడే లభిస్తాయన్నారు. అప్పుడు మెరుగైన వైద్య సేవల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండ దన్నారు. వందపడకల ఆసుపత్రిని త్వరలోనే ప్రారంభించేలా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, జిల్లా కలెక్టర్, వైద్యశాఖ ఉన్నతాధికా రులతో ఇదివరకే చర్చించానన్నారు. అలాగే త్వరలో భర్తీ చేయనున్న వైద్య పోస్టుల్లో తమ ఆసుపత్రికి పూర్తిస్థాయి సిబ్బందిని నియమించాలని కోరామన్నారు. వారి నుండి సానుకూల సమాధానం వచ్చిందని తప్పక కొత్త సిబ్బంది త్వరలోనే వస్తారన్నారు. ఆస్పత్రి అభివృద్ధి, అవసరాలపై తాను ప్రత్యేక దృష్టి పెట్టానన్నారు. అభివృద్ధి సలహా మండలి సభ్యులు తరచూ ఆస్పత్తికి వస్తూ వైద్య సేవలపై ఆరా తీస్తుండాలని గుర్తు చేశారు. రోగులు, వారి బంధువులు, వైద్య సిబ్బందితో సమన్వయం చేస్తూ సేవలపై చర్చించాలన్నారు. ఏవైనా పొరపాట్లు జరిగితే అధికారుల దృష్టికి తీసుకెళ్లి చక్కదిద్దాలన్నారు. సిబ్బందితో గౌరవంగా మెలుగుతూ రోగులకు ఏ విధంగా మరింత మెరుగైన సేవలు అందించవచ్చో తగిన సూచనలు చేయాలన్నారు. ఆసుపత్రిని ప్రజాలు తమ సొంత ఆస్థిగా బావించి వస్తారని వారికి గౌరవం ఇచ్చి , సంతృప్తి కరమైన వైద్యం అందించేలా చూడాలన్నారు. వైద్య సిబ్బంది కూడా తమ విధులపట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. అప్రమత్తంగా ఉంటూ పొరపాట్లకు ఆస్కారం లేకుండా పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రి అభివృద్ధి నూతన సలహా మండలి సభ్యులచే చైర్మన్ కాలవ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి జె.మెర్సీ జ్ఞానసుధ, మున్సిపల్ కమీషన్ దివాకర్ రెడ్డి, ఆసుపత్రి వైద్యులు ఉమామహేశ్వరరావు , మాధవి , ఏఓ మహబూబ్ భాష , పార్మాసిస్ట్ రాజప్ప , కమిటీ సభ్యులు జయంతి సురేష్, పోగునూలు కళ్యాణ్ చక్రవర్తి, కొండాపురం శ్రీనివాసులు, సంపత్ కుమారితో పాటు టీడీపీ పట్టణ కన్వీనర్ పసుపు లేటి రాజు , నాయకులు పొరాళు పురుషోత్తం, బండి క్రిష్ణమూర్తి , బంగి శంకర్ , ఆనంద్ , మల్లికార్జున, కావలి రవి, ఆర్బీ వంక కిష్ట తో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ లేఅవుట్లలోని ఇంటి స్థలాలను కాపాడండి

**– తహసీల్దార్‌తో బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి**



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం పట్టణ శివారు ప్రాంతాల్లో పేదల ఇళ్ల కోసం ప్రభుత్వం కెటాయించిన లే ఔట్ లలో ఇంటి స్థలాలు అక్రమాలకు గురికాకుండా కాపాడాలని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు స్థానిక తాసిల్దార్ నాగరాజుకు మంగళవారం విన్నవించారు. రాయదుర్గం పట్టణ శివారు ప్రాంతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇంటి స్థలాల కోసం భూములు కొనుగోలు చేసి, లే అవుట్లు వేసి, ఇంటి స్థలాలు కెటాయించిందన్నారు. అయితే అప్పట్లో కొంతమంది పేదలు ఆర్థిక స్థోమత లేక ఇళ్ల నిర్మాణాలు చేపట్టలేదన్నారు. దీంతో ఖాళీగా ఉన్న ఇంటి స్థలాలను కొంతమంది దళారులు, ఆయా పార్టీల నాయకుల అండదండలతో కబ్జా చేసి అమ్ముకుంటున్నారని తహసీల్దార్ దృష్టికి తీసుకువచ్చారు.నాయకులు భూ కబ్జాదారులుగా మారుతూ ప్రభుత్వ స్థలాలను అమ్మకాలు చేపట్టి సొమ్ము చేసుకుంటున్నారని మండిపడ్డారు. పట్టణంలోని మల్లాపురం లేఅవుట్, గౌడ లే అవుట్, బీటీపీ లేఅవుట్ లలో ఇంటి స్థలాలను కబ్జా చేసి రియల్ ఎస్టేట్ దందా చేస్తున్నారన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో కౌన్సిలర్లు గా కొనసాగిన కొంతమంది కౌన్సిలర్లు ప్రస్తుత వైఎస్ఆర్సిపి పార్టీలో కౌన్సిలర్ గా కొనసాగుతూ ఇంటి స్థలాలను వందలాది ప్లాట్లను అక్రమంగా అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నట్లు వివరించారు. తాసిల్దార్ స్పందిస్తూ గతంలో లేఔట్లలో ఇచ్చిన పట్టాల వివరాల లిస్టులను స్థానిక మున్సిపల్ కమిషనర్ కు పంపించినట్లు తెలిపారు. పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వడం తమ బాధ్యత అని , కబ్జాకు గురి అవుతున్నా స్థలాల అంశాలను మున్సిపల్ అధికారులు పట్టించుకోవాలని ఆయన సూచించారు. ప్రస్తుతం లేఔట్లలో సర్వే చేయించి ఖాళీగా ఉన్న ఇంటి స్థలాలను గుర్తించి పేదలకు ఇంటి స్థలాలు కేటాయించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం నాగిరెడ్డిపల్లి పరిధిలో సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూమికి పట్టాదారు పాసు పుస్తకం ఇవ్వాలని గోపులాపురం రైతు కోరగా అది వంకపోరంబోకు భూమి కావున ఫాసు పుస్తకం ఇవ్వడం కుదరదని తహసీల్దార్ నాగరాజు ఖరాఖండిగా చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేహదానం స్ఫూర్తిదాయకం

**– మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు**



అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ : భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం చేతుల మీదుగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు సాధించిన డాక్టర్ అమలదిన్నె వెంకటరాం ప్రసాద్ సతీమణి సుజాత ఆకస్మిక మరణం చెందగా, ఆమె దేహాన్ని మెడికల్ కళాశాల అనాటమీ డిపార్ట్మెంట్కు దేహదానం చేయడం స్ఫూర్తిదాయక విషయమని మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు తెలిపారు. శరీరం మట్టిలో కలిసిపోకుండా, ఆ శరీరం వైద్య విద్యార్థుల జ్ఞానానికి ఉపయోగపడుతుందని తన మరణానంతరం నా దేహాన్ని ఆ వైద్య విద్యార్థుల జ్ఞానానికి ఉపయోగించాలని సుజాత గారు కోరుకోవడం, దానిని తూచా తప్పకుండా వారి భర్త రాంప్రసాద్ దేహదానం చేయడం పూర్తిదాయక విషయం అని తెలిపారు. కార్యక్రమంలో అనాటమి ప్రధాన విభాగాధిపతి ఆచార్య డాక్టర్ ఎస్ ఉమామహేశ్వరరావు, అధ్యాపకులు డాక్టర్ నరేంద్రనాయక్, డాక్టర్ వాల్మీకి పద్మజ, డాక్టర్ బోనాల సహజీర్, డాక్టర్ పునర్జీవన్ కుమార్, డాక్టర్ భాను తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్ఎసి ప్రిన్సిపాల్‌గా దామోదర్ బాధ్యతలు స్వీకరణ

కదిరి రూరల్, మేజర్ న్యూస్ : పట్టణంలోని ప్రభుత్వ బాలుర కళాశాల ఎఫ్ఎసి ప్రిన్సిపాల్ గా దామోదర్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కడప ఆర్జెడి నుంచి తనకు పి ఎస్ సి ప్రిన్సిపాల్ గా బాధ్యతలు చేపట్టాలని ఆదేశాలు వచ్చాయని ఆయన పేర్కొన్నారు. బాధ్యతలు చేపట్టిన ప్రిన్సిపాల్ కు అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

## కార్మికుల గోడు పట్టని ఆసుపత్రి సూపరింటెండెంట్

### - ఆరోపించిన సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం ప్రభుత్వ వైద్యశాలలో సూపరింటెండెంట్ గా పనిచేస్తున్న డాక్టర్. మెర్సీ జ్ఞానసుధ కార్మికుల పట్ల నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తోందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బి.మల్లికార్జున ఆరోపించారు. ప్రభుత్వ వైద్యశాలలో పనిచేసే సెక్యూరిటీ గార్డ్ రవి అనే కార్మీకుడిని ఎటువంటి తప్పు చేయక పోయినా ఇటీవల తొలగించారని , అతడిని తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని జిల్లా డిసిహెచ్ఎస్ అధికారి పంపిన లేఖను ఆమెకు అందజేసి ఆ కార్మికుని తక్షణమే వీధిలోకి తీసుకోవాలని కోరితే, డీసీహెచ్ఎస్ పంపిన లేఖను కనీసం తాకకుండా ఆమె వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. డీసీహెచ్ఎస్ పంపిన లేఖను హాస్పిటల్ సూపరింటెండెంట్ తీసుకోకపోవడంతో అందుకు నిరసనగా డీసీహెచ్ఎస్ పంపిన లేఖను హాస్పిటల్ గోడకు అతికించి సూపరింటెండెంట్ తీరు పట్ల తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. పై స్థాయి అధికారులు పంపిన లేఖను కూడా ముట్టనటువంటి ఇలాంటి సూపరింటెండెంట్ లు రాయ దుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి అవసరమా? అంటూ ప్రశ్నించారు. ఇప్పటికైనా సూపరింటె ండెంట్ స్పందించి డిసిహెచ్ఎస్ ఆదేశానుసారం రవి అనే కార్మికుడిని తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని, లేని పక్షంలో దశల వారిగా ఆ కార్మికుడికి అండగా, సూపరింటెండెంట్ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు.

## పాడి ఆవులను దొంగిలించిన దుండగులు



కొత్తచెరువు మేజర్ న్యూస్ : శ్రీసత్యసాయి జిల్లా కొత్తచెరువు మండలం ఇండ్లవెంకటంపల్లిలో సోమవారం రాత్రి మూడు పాడి ఆవులను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించినట్లు రైతు ఫణిందర్ రెడ్డి తెలిపారు. పూర్తి వివరాల ఈ విధంగా ఉన్నాయి. రైతు ఫణిందర్ రెడ్డి తలమర్లలో కుటుంబంతోపాటు జీవనం కొనసాగిస్తున్నారు. ఇండ్లవెంకటంప ల్లిలో ఉన్న తన వ్యవసాయ పొలంలో ఒక షెడ్డు ఏర్పాటు చేసుకొని మూడు పాడి ఆవులు పోషిస్తున్నారు. సోమవారం రాత్రి ఆవులకు గడ్డి వేసి షెడ్డు కు తాళం వేసి ఇంటికి వెళ్లినట్టు తెలిపారు. మంగళవారం ఉదయం వెళ్లి చూడగానే దుండగులు షెడ్డు తాళాలు పగలగొట్టి ఆవులను ఎత్తుకెళ్లినట్టు వాపోయారు. దీంతో రూ. 2.3 లక్షలు నష్టపోయినట్లు రైతు ఆవేదన చెందారు. ప్రభుత్వం సహాయం చేయాలని కోరారు.

## చలో హైదరాబాద్ గోడపత్రికల ఆవిష్కరణ

కదిరి టౌన్, మేజర్ న్యూస్ :పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నందు మంగళవారం ఈనెల 7వ తేదీన హైదరాబాద్ నందు వేల గొంతులు- లక్ష డబ్బులు కార్యక్రమానికి తరలి రావాలని ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగేంద్రనాథ్, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పలక ఆంజనేయులు గోడపత్రికలను ఆవిష్కరించారు. మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు నాగరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎమ్మార్పీఎస్ నాయకులు, ఎం ఈ ఎఫ్ నాయకులు, మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు చిన్న పయ్య, నాగప్ప, నాగభూషణం, విజయ్, మనోహర, హరి, రామకృష్ణ ,సిద్ధప్ప, పుల్లన్న నాగరాజు, గంగులప్ప, నరసింహులు, తిరుపాల్, జనార్ధన్, శ్రీనాథ్ , రాజు, మురళీ తదితరులు పాల్గొన్నారు.




## హంద్రీనీవా కాలువ వెడల్పు చెయ్యాల్సిందే!!

### - అఖిలపక్షాల మహా ధర్నాలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం అధికారంలో కి రావడానికి రాయలసీమ ప్రజల మద్దతు కూడగట్టడానికి హంద్రీనీవా సుజల స్రవంతి పథకాన్ని తెరమీదకు తెచ్చి హంద్రీనీవా కాలువను పదివేల క్యూసెక్కుల సామర్థ్యము చేపట్టి చివరి ఆయకట్టుకు నీళ్లు అందిస్తామని నమ్మబలికిన పెద్దలు అధికారం రాగానే మాట మార్చడం భావ్యం కాదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మండిపడ్డారు. మంగళవారం అనంతపురం జిల్లా కేంద్రంలోని హంద్రీనీవా సుజల స్రవంతి జిల్లా కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో, అఖిలపక్ష రాజకీయ పార్టీలను, రైతు సంఘాల నాయకులను కలుపుకొని ధర్నా చేపట్టిన కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ప్రధాన వక్తగా హాజరై మాట్లాడుతూ కర్నూలు జిల్లా మల్యాల నుండి చిత్తూరు జిల్లా కుప్పం వరకు కృష్ణా జలాలను మళ్లించడానికి హంద్రీనీవా సుజల స్రవంతి పథకాన్ని తీసుకొచ్చిన ప్రభుత్వాలు రైతుల ఆశయాలకు అనుగుణంగా పనిచేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హంద్రీనీవా కాలువ సామర్థ్యం పెంచి చివరి ఆయకట్టుకు నీళ్లు ఇస్తామని ఎన్నికల వాగ్దానం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు ఇప్పుడు మాట మారుస్తున్నారన్నారని ఆరోపించారు. పదివేల క్యూసెక్కుల సామర్థ్యంతో కాలువ వెడల్పు చేసి 6లక్షల ఎకరాలకు సాగు నీరు అందించడంతో పాటు 30లక్షల మందికి త్రాగు నీరు అందించాలని డిమాండ్ చేశారు.చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించాలని 50 సంవత్సరాలుగా పోరాటం జరుగుతుందని గుర్తు చేశారు. ప్రభు త్వం రైతులకు అనుగుణంగా కృష్ణా జలాలను తోడి అందించాల్సింది పోయి కాంక్రీటు లైనింగ్ చేపట్టి రైతులను నష్టాలకు గురి చేస్తే ఉద్యమిస్తామన్నారు. మారిన రాయలసీమ రైతాంగ సమస్యలు మాత్రం అక్కడే ఉన్నాయన్నారు. మూతి ముందా తోక ముందా అనే చందంగా చంద్రబాబు వ్యవహారం ఉందన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ మాట్లాడుతూ రెండో దశ లైనింగ్ పనులు వెంటనే ఆపివేయాలని కాలువ సామర్థ్యం పెంచి చెరువులకు నీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్ మాట్లాడుతూ హంద్రీనివా ద్వారా సాగునీరు అందించి కరవు రైతాంగాన్ని ఆదుకోవాలని లైనింగ్ పనులు ఆపాలనే ప్రధాన డిమాండుతో రైతాంగ పోరాటం సిపిఐ చేస్తుందన్నారు. సత్య సాయి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం. వేమన్న యాదవ్ మాట్లాడుతూ హంద్రీనివా దీర్ఘ కాలిక సమస్యగా మారిందని గత 40 సవంత్సరాలుగా రాయలసీమ ప్రాంత రైతులు పోరాటం జరిగినా పరిష్కారానికి నోచుకోక పోవడం సిగ్గు చేటన్నారు. ధర్నా నుద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప, మానవ హక్కుల సంఘం నాయకులు బాషా, సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసి నాయకులు నాగరాజు మాట్లాడారు. ధర్నా అనంతరము హంద్రీనీవా డిప్యూటీ కలెక్టరుకు వినతిపత్రం నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతు సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎ. కాటమయ్య ,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు పి. నారాయణస్వామి, సి మల్లికార్జున, కార్యదర్శి వర్గ సభ్యులు జె. రాజారెడ్డి, బి. కేశవరెడ్డి. ఎన్. శ్రీరాములు,పి.రామకృష్ణ వీరభద్రస్వామి, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు చెన్నప్ప యాదవ్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రాక్టికల్స్ పేరుతో డబ్బులు వసూలు చేస్తున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలి...

### - ఆర్ఐఓకి ఎస్ఎఫ్ఐ వినతి..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలో ప్రాక్టికల్స్ దగ్గర పడుతున్న సందర్భంగా విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఆర్ఐవో వెంకటరమణ కి ఎస్ఎఫ్ఐ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతురు పరమేష్ మాట్లాడుతూ.. కరవుకు నిలయంగా ఉన్నటువంటి అనంతపురం జిల్లాలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల విద్య మాఫియా అనేక రూపాల్లో విజృంభిస్తుంది దానికి ప్రధాన నిదర్శనం గత కొంతకాలంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థులపై జరుగుతున్న ఫీజులు వేధింపులు అంతేకాకుండా విద్యార్థులను ఫీజుల కోసం మానసికంగా నైతికంగా ఒత్తిడి గురి చేస్తూ అనేక రూపాల్లో విద్యార్థులు మానసిక ఇబ్బందులకు గురవుతున్న పరిస్థితులు మన కళ్ళు ముందు కనబడుతూనే ఉన్నాయి ఇలాంటి పరిస్థితులన్నీ ఒకవైపు ఉండగా మరొకవైపు పరీక్షలు దగ్గర పడుతున్న సమయంలో విద్యార్థులు పై అనేక రూపాల్లో డబ్బులు వసూలు చేసేటువంటి ప్రయత్నాలు కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థలు చేస్తున్నాయి. అందులో ప్రధాన భాగంగా ఈనెల ప్రారంభమవుతున్న ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ పరీక్షల సందర్భంగా విద్యార్థులకు మీకు మంచి మార్కులు వేయిస్తాం ఇతర కళాశాల నుంచి ప్రాక్టికల్స్ ఇన్విజిలేటర్లుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల పనిచేసే లెక్చరర్స్ వస్తున్నారు వారికే డబ్బులు ఇస్తేనే మీకు మార్కులు వేస్తారు మీకు పూర్తిగా పాస్ అయ్యే విధంగా మార్కులు వేయిస్తాం అని విద్యార్థులకు మాయమాటలు చెబుతూ ఒక్కొక్క విద్యార్థి నుంచి 1500 రూపాయల నుంచి 3000 రూపాయలు వరకు వసూలు చేస్తున్నారు. విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్న కళాశాలపై ఆర్ఐఓ స్పందించి ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలకు ఆర్ఐఓ వెళ్లి విద్యార్థులతో మాట్లాడి పరిశీలన చేసి ప్రాక్టికల్స్ పేరుతో డబ్బులు వసూలు చేస్తున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సిద్దు జిల్లా గర్ల్స్ కన్వీనర్ రజిత ఉపాధ్యక్షుడు గిరిబాబు పట్టణ నాయకులు విజయ్,సాయి, అజయ్, లోకేష్, ధనంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల గ్రేడ్ల పదోన్నతులు చేపట్టాలి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్** : రాష్ట్రంలో పంచాయతీ కార్యదర్శుల గ్రేడ్ల పదోన్నతులను చేపట్టాలని పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర పంచాయతీరాజ్, రూరల్ డెవలప్మెంట్ సెక్రటరీ కృష్ణ తేజకు మంగళవారం అమరావతిలోని రాష్ట్ర కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు వర్ల శంకర్ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శుల గ్రేడ్ ల పదోన్నతులు సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. 11వ పిఆర్సి లోని అషుతోష్ కమిటీ సిఫార్సులు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సెక్రెటరీ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వర్ల శంకర్ , జనరల్ సెక్రెటరీ రమేష్, వ వైస్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, విజయకుమార్ నాయక్, వైజాగ్ నుంచి చిన్ననాయుడు, కర్నూలు వెంకటరమణ , ప్రకాశం జిల్లా నుంచి నరేష్ మళ్లీ,నాగరాజు, రవి, ఖాదర్ భాష, కడప నుంచి అన్వార్ భాష,రాజేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల పట్ల ప్రేమ చూపండి

**- అవగాహనతోనే క్యాన్సర్ నివారణ**
**- ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వర రావు**
**- మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు**




**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** ప్రపంచ క్యాన్సర్ దినం సందర్భంగా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు అధ్యక్షతన, రేడియో తెరపి విభాగం, సామాజిక వైద్యశాస్త్ర విభాగం, ఇండియన్ మెడికల్ అసోసియేషన్, ఎన్ఎస్ఎస్ సంయుక్త సారధ్యంలో క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాన్ని, ర్యాలీని చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు మాట్లాడుతూ క్యాన్సర్ కు ముందుగానే పరీక్షలను చేసుకుని, నిర్ధారించుకుని తగిన వైద్య సలహాలు, సూచనలతో చికిత్స తీసుకోవడం ద్వారా ప్రధమ దశలోనే క్యాన్సర్ ను నివారించగలమని, సర్వైకల్ క్యాన్సర్, కాలేయ క్యాన్సర్ రాకుండా టీకాలు అందుబాటులో ఉన్నాయని కావున ప్రతి ఒక్కరు టీకా తప్పనిసరిగా తీసుకుని క్యాన్సర్ రాకుండా జాగ్రత్త పడాలన్నారు. ధూమపానం, ప్లాస్టిక్ వినియోగం, మితిమీరిన యాంటీబయాటిక్ మందుల వాడకం కూడా కాన్సర్ కు ప్రధాన కారకాలని తెలిపారు. సూపర్ ఇంటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ క్యాన్సర్ పై అవగాహన కొరకు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ప్రజలకు అందుబాటులో సామాజిక వైద్యశాస్త్ర విభాగం తరఫున, క్యాన్సర్ యూనిట్ తరఫున ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేయదలిచామని, కావున క్యాన్సర్ నివారణ లో తగు జాగ్రత్తలను ప్రజలు తీసుకునేందుకు ఇది ఉపయోగ పడుతుందని తెలిపారు. తర్వాత వైద్య విద్యార్థులతో, ఉపాధ్యాయులు మెడికల్ కళాశాల నుంచి ర్యాలీగా ప్రారంభమై సప్తగిరి సర్కిల్ వరకు తిరిగి సాయి నగర్ మీదుగా మెడికల్ కళాశాల వరకు ర్యాలీని చేపట్టి, ప్రజలకు క్యాన్సర్ పై అవగాహన కలిగించారు. ధూమపానం చేస్తున్న వ్యక్తులకు వ్యక్తిగత కౌన్సిలింగ్ కూడా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ తెలుగు మధుసూదన్, రేడియో థెరపీ ప్రధాన విభాగాధిపతి ఆచార్య డాక్టర్ సతీష్, రేడియేషన్ అంకాలజిస్టులు డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ దినకర్, డాక్టర్ నిహారిక, డాక్టర్ సుమన గోపీచంద్, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ శ్రీనివాసరావు, పామన్న, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు, ఫిజికల్ డైరెక్టర్ నరసింహ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలి

**- డిఎస్ ఎం వరప్రసాద్**

**గాండ్లపెంట, మేజర్ న్యూస్ :** రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ద్విచక్ర వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలని కదిరి డి.ఎస్.ఎం వరప్రసాద్ అన్నారు. రహదారి భద్రత మాస ఉత్సవాలలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. డి.ఎస్.ఎం వరప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు రోడ్డుపై ప్రయాణించే సమ యంలో తగు జాగ్రత్త లు తీసుకోవాలని సూచించారు. అలాగే 18 సంవత్సరాలు నిండిన తర్వాతే వాహనాలు నడపాలని, అది డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవడానికి అర్హులని వివరించారు. నిబంధనలు పాటించకుండా వాహనం నడిపితే శిక్షార్హులని పేర్కొన్నారు. అనంతరం ఆటో డ్రైవర్లు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి రహదారి భద్రతపై ప్రమాణం చేయించారు.




కార్యక్రమంలో ఏ ఎమ్ వి ఐ రాజేష్, ఉపాధ్యాయులు విశ్వనాథరెడ్డి, ముంతాజ్ అలీ, విద్యార్థులు, ఆటో కార్మికుల పాల్గొన్నారు

# బడ్జెట్‌పై బీజేవైఎం ధన్యవాదాలు




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:దేశ ప్రజలు గర్వించదగ్గ 2025వ బడ్జెట్ ప్రవేశపెట్టిన నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీ పిలుపుమేరకు మంగళవారం అనంతపురం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలోని విద్యార్థులు , యువతతో కలిసి పోస్టు కార్డులు పంపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు కురుగుంట మనోహర్, దామోదర్, నాయకులు శ్రీనాథ్,కేశవ, మోహన్, హాజరై మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాలకు 2025వ బడ్జెట్ ఎంతో లబ్ది చేకూర్చే విధంగా ఉందని పేర్కొన్నారు, మధ్యతరగతి కుటుంబ ప్రజలకు 12 లక్షల రూపాయల వరకు పన్ను మినహాయింపు ఇవ్వడం ఎంతో ఊరటనిచ్చిందన్నారు. అనేక మంది యువతకు ఉద్యోగమే కాకుండా స్వయం ఉపాధి కల్పనకు అనేకమైన రుణాలు కల్పించే విధంగా వాటికి ప్రత్యేక నిధులు కేటాయించడం యువతకు ప్రోత్సాహన్ని అందించడంలో నరేంద్ర మోడీ ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు, మహిళలు రైతులు అన్ని వర్గాల ప్రజలకు మంచిని చేకూర్చే విధంగా బడ్జెట్ను అందించిన భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి బీజేవైఎం ఆధ్వర్యంలో యువతతో కలిసి ప్రత్యేకమైన ధన్యవాదాలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు వీరేష్, అర్జున్, విద్యార్థులు యువత తదితరులు పాల్గొన్నారు.

# మా ఊరు మన బాధ్యత

**- అభివృద్ధి లక్ష్యంగా అడుగులు వేస్తున్న జేసీ ఫ్యామిలీ అభిమాని, టిడిపి నాయకులు పొలిమేర మురళీమోహన్ రెడ్డి**

తాడిపత్రి మేజర్ న్యూస్: మండల పరిధిలోనిపులిప్రోద్దుటూరు గ్రామం లో 3వ రోజు మంగళవారం కూడ మా ఊరు మన బాధ్యత అనే కార్యక్రమ ని పొలిమేర మురళీ మోహన్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేసీ ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల తో ఊరి అభివృద్ధి లక్ష్యంగా అడుగులు వేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా జెసిబి ఏర్పాటు చేసి 6 ట్రాక్టర్ లను పెట్టి మంచినీళ్ల ట్యాంక్ చుట్టూ మట్టిని తోలి చదును చేపించడం జరిగిందని తెలిపారు. అలాగే పొలాలకి వెళ్లే రహదారులలో ఉన్న గుంతలను పుడ్చడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమం లో ట్రాక్టర్ ల యజమానుల పేర్లు పల్లె జగదీష్ రెడ్డి, మడూరు నాగేశ్వర రెడ్డి,పడమల మహేష్ రెడ్డి, అచ్చమ్మగారి రామచంద్ర రెడ్డి, వీరారెడ్డి,మారుతీ ప్రసాద్ రెడ్డి ట్రాక్టర్ లతో మట్టి తోలడం జరిగింది. సహాయకులు పొలిమేర నారాయణ రెడ్డి, పొలిమేర ఓబుళనారాయణ రెడ్డి, పల్లె విజయ్ రెడ్డి, పొలిమేర రామ్మోహన్ రెడ్డి, దూదేకుల మస్తాన్, పొలిమేర రాజశేఖర్ రెడ్డి,పత్తి నాగముని రెడ్డి, పొలిమేర కేశవరెడ్డి,పాల్గొన్నారు



# లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన పాట్నా హైకోర్టు న్యాయమూర్తి



**లేపాక్షి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ దుర్గా పాపనాసేశ్వర వీరభద్ర స్వామి ఆలయాన్ని పాట్నా హైకోర్టు ఫార్మర్ న్యాయమూర్తి కుటుంబ సమేతంగా లేపాక్షి ఆలయాన్ని సందర్శించారు. న్యాయమూర్తి కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు . తదనం తరం పురావస్తు శాఖకు సంబంధించిన గైడ్ల ద్వారా ఆలయ విశిష్టత గురించి తెలుసుకొని ముగ్ధ లయ్యారు. ఆలయ కమిటీ చైర్మన్ రమా నంద స్వామి శాలువతో న్యాయమూర్తిని సత్కరించి మొ మెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట తహసిల్దార్ సౌజన్య లక్ష్మి, డిప్యూటీ తహసిల్దార్ కుమారస్వామి రెడ్డి ఉన్నారు.

# ఎస్సీ విద్యార్థులు ఎన్ పి సిఎల్ లింక్ చేసుకోండి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** పోస్ట్ మెట్రిక్స్ స్కాలర్షిప్స్ పథకం కింద లబ్ధిదారులుగా గుర్తింపు పొందిన విద్యార్థులకి, 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన పోస్ట్-మెట్రిక్ స్కాలర్‌షిప్స్ స్కీమ్ కింద ఎస్సీ విద్యార్థులకు ఇవ్వాల్సిన (ఫీజు రీయంబర్స్మెంట్) మొత్తం జనవరి మాసములో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని, అనంతపురం జిల్లాలో 598 విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ నిలిపి వేయబడిందని, ఈ సొమ్ము జమ కాని విద్యార్థులు వెంటనే ఎన్ పి సీ ఎల్ లింకు చేసుకోవాలని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడి ప్రతాప్ సూర్యనారాయణ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలు తెలిపారు. బ్యాంకు ఖాతా నంబర్లు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పీసీఎల్)తో లింక్ కానందు వలనే విద్యార్థులకు సొమ్ము జమ కాలేదని తెలిపారు. సంబంధిత తల్లి తండ్రులకు , విద్యార్థులకు , వెంటనే బ్యాంకు ఖాతాలను ఎన్పీసీఎల్ తో లింక్ చేసుకోవాలన్నారు. విద్యార్థులు ఆధార్ కార్డును ఉపయోగించి సమీప బ్యాంకులో ఈ లింకు చేసుకోవచ్చునని. ఈ ప్రక్రియ ద్వారా స్కాలర్‌షిప్ నిధులు సులభంగా మంజూరు చేయబడతాయని ఆయన తెలిపారు .ఇటీవల పోస్టల్ ఖాతాలు ఓపెన్ చేసిన విద్యార్థులు, వాటి ఎన్పీసీఎల్ లింకేజీ ప్రక్రియ రెండు రోజుల్లో పూర్తి చేయబడుతుందని తెలిపారు. సంబంధిత విద్యార్థులు వీలైనంత త్వరగా ఈ పనులను పూర్తి చేయాలని కోరారు.

# ఆశా కార్యకర్తల సమీక్ష సమావేశం.

**- హాజరైన డివిజన్ వైద్యాధికారి... డాక్టర్ మంజువాణి...**



**మడకశిర, మేజర్ న్యూస్** :మండల పరిధిలో నీలకంఠాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మంగళవారం ఆశా కార్యకర్తల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మంజువాణి మాట్లాడుతూ %ా% ఆశాకార్యకర్తలు వారివారి ఏరియా పరిధిలో ప్రభుత్వ ఆరోగ్య పథకాలు, ఆరోగ్య సేవలు అదేవిధంగా ఆరోగ్యశ్రీ, వంటి వాటి గురించి గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా ఆశా కార్యకర్తల పరిధిలో క్షయ రోగులు, కుష్టురోగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులున్నవారిని గుర్తించి పిహెచ్ సి కి తీసుకుని రావాలన్నారు.. ప్రధానంగా గర్భిణీలు నెలవారి టీకాలు వేయించు కుంటున్నారా లేదా మందులు తీసుకుంటున్నారా అని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తు ఉండాలని పిహెచ్ సి సిబ్బంది కి మరియు ఆశ వర్కర్ లకు ఆమె సూచించారు. ఈ సమావేశంలో డాక్టర్ భార్గవి మరియు ఆశ వర్కర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తాండాలో నెలకొన్న
# తాగునీటి సమస్యను పరిష్కరించండి



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం లోని నాగులగుడ్డం తాం డా గ్రామంలో తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు.తాండా పంచా యతీలో తాగునీటి సమస్యతో తాము తీవ్ర ఇబ్బందులు గురవుతున్నామని తాండా వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత కొద్ది రోజుల నుంచి గ్రామంలో తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అధికారులు,ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి తగునీటి సమస్య పరిష్కరించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించాలి

## - సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలో మునిసిపల్ పారిశుధ్య కార్మికుల ద్వారా ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించడం గత పది రోజులుగా నిలిచిపోవడం జరిగిందని మంగళవారం మున్సిపల్ కమీషనర్‌కు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించడం గత పది రోజులుగా నిలిచిపోయిందని, దీంతో ప్రతి ఇంటిలో చెత్తను సంచుల్లో ఉంచుకుంటున్నారని, చెత్తను తీసుకువెళ్లే కార్మికులు వస్తారని ప్రతిరోజు ప్రజలు ఎదురుచూడడం జరుగుతుందన్నారు. కానీ కార్మికులు ఈరోజుటి వరకు కూడా రావడం లేదు, దీనితో కొంతమంది ప్రజలు తమ ఇళ్లలోనే చెత్తను ఉంచుకుంటే బ్యాక్టీరియాలు ఎక్కువై అనారోగ్య పాలవుతామని సంచుల్లో ఉంచుకున్న చెత్తను రోడ్లమీద బహిరంగ ప్రదేశాలలో పారువేయడం జరుగుతున్నది ఇంత జరుగుతున్న మునిసిపల్ అధికారులకు ఎటువంటి సంబంధం లేదనే ధోరణితో తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శించడం జరుగుతున్నది. దీనితో పట్టణ ప్రజలు మున్సిపల్ అధికారుల మీద తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మునిసిపల్ అధికారులు తమ పద్ధతి మార్చుకొని బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరుతున్నాము. వెంటనే ప్రతి ఇంటి నుండి చెత్తను మున్సిపల్ పరిశుద్ధ కార్మికుల ద్వారా సేకరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని తెలుపుతున్నాము. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గుంతకల్ డివిజన్ కమిటీ కార్యదర్శి బి, సురేష్, కమిటీ సభ్యులు రఘునాథ్ రెడ్డి, నారాయణ, విశ్వనాధ్, గోపి, భాషా తదితరులు పాల్గొన్నారు.

### ఆమిద్యాలలో

# ఘనంగా రథసప్తమి వేడుకలు





**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలో వెలసిన అతి ప్రాచీన పురాతనమైన 13వ శతాబ్దపు 800 ఏళ్ల కిందటి చోళ రాజులచే నిర్మించబడిన శ్రీ సూర్య నారాయణ స్వామి దేవాలయం నందు రథసప్తమి వేడుకలు గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని సమూహ ఆలయ కార్యనిర్వహణాధికారి అంగదాల కృష్ణయ్య ఆదేశాల మేరకు ఆలయ అర్చకులు చంద్రమౌళి స్వామి ఆధ్వర్యంలో మంగళవారం సూర్యనారాయణ స్వామికి విశేష పూజలు నిర్వహించారు. వేకువ జామునే ఆదిత్యునికి సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం, అష్టోత్తర శతనామ పూజ, ఆదిత్య హృదయ పారాయణ, విశిష్ట పూజలు శాస్త్రోక్తంగా వహించారు. అనంతరం ఉదయం 9గంటలకు శ్రీ ఛాయా, ఉషా సూర్యనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవం వేదమంత్రోక్ష రణల నడుమ వేడుకగా నిర్వహించారు. గ్రామస్తులతో పాటు జిల్లా వ్యాప్తంగా భక్తులు పెద్ద ఎత్తున హాజరై సూర్యనారాయణ స్వామి కళ్యాణాన్ని తిలకించారు. అంతకు మునుపు భక్తులు ఆదిత్యుని దర్శించుకుని స్వామి ఆశీర్వచనం తీర్థప్రసాదాలు అందుకున్నారు .**ఆలయ చరిత్ర :** ఈ దేవాలయం 3 రాళ్లచే 3 గర్భగుడులచే త్రికోణ ఆధారంగా నిర్మించబడింది. శివ కేశవులకు భేదం లేకుండా శ్రీ లక్ష్మి చెన్నకేశ్వర స్వామి స్వామి, శివుడు కొలువై ఉన్నారు. శ్రీ సూర్యనారాయణ స్వామి పశ్చిమ ముఖంగా, ఈశ్వరుడు తూర్పు ముఖంగా, శ్రీ చెన్నకేశ్వర స్వామి దక్షిణ ముఖంగా వెలసి ఉండుట ఇక్కడి ఆలయ ప్రత్యేకత. శ్రీ సూర్యనారాయణ స్వామి వారికి సహజ సిద్ధంగా ఏడు గుర్రముల రథసారథి అనూరుడు రథచక్రములు హస్తము లందు, పద్మములు శిరస్సునందు, వర్తులాకారం కలదు. భారత దేశంలో ప్రసిద్ధ పురాతన నాల్గవ సూర్య దేవాలయంగా ఇక్కడ నిర్మించినట్లు చారిత్రక ఆధారాలు వెల్లడిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో అర్చకులు నాగరాజు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు వెంకటేశులు, దబ్బర గోపాల్, ఎర్రి స్వామి, మంజు, లక్ష్మీ రెడ్డి, మారుతి, గ్రామ పెద్దలు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



### రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో...

# రిటైర్డ్ ఉద్యోగులకు ఘన సన్మానం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కమ్యూనిటీ ఆర్గనైజర్ భగవాన్ దాస్, ఆశా కార్యకర్త రత్నమ్మ బాధితుల పట్ల ఎంతో బాధ్యతగా విధులు నిర్వర్తించి తమ వంతు సేవలు అందించినట్లు వైద్యాధికారి డాక్టర్ పావని కొనియాడారు. రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం రిటైర్డ్ ఉద్యోగులు కమ్యూనిటీ ఆర్గనైజర్ భగవాన్ దాస్, ఆశ కార్యకర్త రత్నమ్మను వైద్యులు, వైద్య సిబ్బంది ఘనంగా సత్కరించారు. సిఓ భగవాన్ దాస్, ఆశ కార్యకర్త రత్నమ్మ గత ఏడేళ్లుగా వైద్యులు, ఆరోగ్య సిబ్బందికి తోడ్పాటు గా ఉండి తమ వంతు సహకారం అందించినట్లు డాక్టర్ పావని తెలిపారు. సిహెచ్ఓ నాగ రంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండి షఫీ మాట్లాడుతూ కమ్యూనిటీ ఆర్గనైజర్‌గా భగవాన్ దాస్ ఎంతో క్రమశిక్షణ, వృత్తి పట్ల నిబద్ధతగల వ్యక్తి అని కొనియాడారు. ఆశ కార్యకర్త రత్నమ్మ గర్భిణులు, బాలింతల పట్ల బాధ్యతగా సేవలందించినట్లు గుర్తు చేశారు. డాక్టర్ పావని ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య సిబ్బంది రిటైర్డ్ ఉద్యోగులు సిఓ భగవాన్ దాస్, ఆశా కార్యకర్త రత్నమ్మను శాలువలతో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ లు శేఖర్, స్వర్ణలత ఏఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పి, స్టాఫ్ నర్సులు, ఎంపిహెచ్ఏ, ఆశాలు పాల్గొన్నారు.

# హ్యూమన్ రైట్స్ గుర్తింపు కార్డులు పంపిణీ

## పంపిణీ చేసిన స్టేట్ ప్రెసిడెంట్ వై.ఎం. బాషా



**తాడిపత్రి మేజర్ న్యూస్:** హ్యూమన్ రైట్స్ నూతన గుర్తింపు కార్డులను తాడిపత్రి పట్టణంలోని హ్యూమన్ రైట్స్ కార్యాలయం నందు మంగళవారం ఫౌండర్ అయ్యప్ప ఆదేశాల మేరకు స్టేట్ ప్రెసిడెంట్ వై.యం. భాష నూతన సభ్యులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ హక్కుల ఉల్లంఘనలను పరిష్కరించడం మరియు వాటిపై సిఫార్సులు చేయడం మే ఉమెన్ రైట్స్ ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో దాడియాల అమీర్ భాష( అనంతపురం డిస్టిక్ మైనారిటీ వింగ్ ప్రెసిడెంట్ ), మహమ్మద్ ఇషాక్ ఎంపిక చేసి ఐడి కార్డులను పంపిణీ చేశారు.

# విద్యుత్ శాఖ నూతన ఏఈగా నీలకంఠ



**నార్పల,మేజర్ న్యూస్ :** నార్పల మండలంనకు నూతన విద్యుత్ శాఖ ఏఈగా నీలకంఠ మంగళవారం తణ బాధ్యతలు స్వీకరించారు.నార్పల మండలానికి రెగ్యులర్ విద్యుత్ ఏఈ లేక మండల రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండేవారు.విద్యుత్ శాఖ ఏడిగా పనిచేస్తూ నార్పల ఇంచార్జ్ ఏఈగా కొనసాగే వారు. దీంతో రైతులు,ప్రజలు ఇబ్బందులకు గురవుతూ వస్తున్నారు. ఈ సమస్యను టిడిపి నాయకులు, మండల రైతులు, ప్రజలు ఎమ్మెల్యే బండారు శ్రావణశ్రీ దృష్టికి తీసుకెళ్లడంతో విద్యుత్ ఉన్నతాధికారులతో మాట్లాడి నార్పలకు రెగ్యులర్‌గా ఏఈ వచ్చే విధంగా కృషి చేశారు. జిల్లా కేంద్రంలోని విద్యుత్ ప్రధాన కార్యాలయంలో డి వన్ గా విధులు నిర్వహించే నీలకంఠ పదోన్నతి పై నార్పల నూతన ఏఈ గా రావడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు, మండల రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ ఎలాంటి విద్యుత్ సమస్యలు లేకుండా చేస్తామిని తెలియజేశారు.



### కమనీయం...

# భావనారుషి కళ్యాణోత్సవం

## - ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** పట్టణంలోని బళ్లారి రోడ్డులో శ్రీ భక్తమార్కండేయ స్వామి దేవాలయంలో వెలిసిన శ్రీ భావనారుషి భద్రావతి కళ్యాణ మహోత్సవం మంగళవారం కమనీయంగా కనులపండువగా జరిగింది. కళ్యాణోత్సవం సందర్భంగా ఉదయం 7 గంటలకు స్వామి వారికి అర్చకులు రుద్రాభిషేకం గావించి, ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. ఉదయం 9 గంటలకు స్వామి మరియు అమ్మవారి చిత్ర పటాలను ఊరేగించారు. ఉదయం 11 గంటలకు అభిజిన్ లగ్నమందు శ్రీ భావనారుషి, భద్రావతి అమ్మవార్ల కళ్యాణోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వామి వారి కళ్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో వీక్షించారు. కళ్యాణోత్సవం అనంతరం పురోహితులు మహామంగళహారతి గావించి, అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి బహూత్తమ సంక్షేమ సేవా సంఘం సభ్యులు, భక్త మార్కండేయ స్వామి దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# హరీష్ కుమార్ యాదవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

## రథసప్తమి సందర్భంగా భక్తులకు ఉచిత వైద్య సేవలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని బూదగవి సూర్య దేవాలయంలో భక్తుల సౌకర్యార్థం హరీష్ కుమార్ యాదవ్ ఫౌండేషన్, అనంతపురం సన్ రే ఆసుపత్రి ఆధ్వర్యంలో సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి భక్తుల నుంచి విశేష స్పందన లభించింది. మంగళవారం రథసప్తమి సందర్భంగా బూదగవి సూర్య దేవాలయంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సూర్యనారాయణ స్వామి దర్శనార్థం వచ్చిన భక్తులకు వైద్యులు, వైద్య సిబ్బంది ఉచితంగా వైద్య సేవలు అందించి, అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. బిపి, షుగర్, జనరల్ సర్జన్, కీళ్ల నొప్పులు, గుండెకు సంబంధించి, నాడీ సంబంధిత ఆరోగ్య సమస్యలకు సంబంధించి వైద్య నిపుణులు హాజరై వైద్య పరీక్షలు జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హరీష్ కుమార్ యాదవ్ ఫౌండేషన్ చైర్మన్ హరీష్ కుమార్ యాదవ్, జాతీయ యువజన అవార్డు గ్రహీత బీ స్వాతి భరత్, వైద్యులు డాక్టర్ ఏ రోహిత్ మెదడు, వెన్నెముక సర్జన్ రెడ్డి, డాక్టర్ స్రవంతి నివేదితారెడ్డి, డయాబెటాలజిస్ట్, డాక్టర్ గణేష్ రెడ్డి, జనరల్, లాప్రోస్కోపిక్ సర్జన్, డాక్టర్ ఆర్ రామ్మోహన్ న్యూరో సర్జన్, డాక్టర్ ఎం సురేంద్రబాబు నెఫ్రాలజిస్ట్, డాక్టర్ జిపి సంధ్యారెడ్డి ప్రసూతి వైద్య నిపుణులు, ఆప్తమాలజిస్ట్ డాక్టర్ కె అరవింద్ కుమార్ రెడ్డి, ఈ కార్యక్రమంలో శ్రీ సూర్యనారాయణ స్వామి సేవా సమితి అధ్యక్షులు చిత్రగుడి చిరంజీవి, సేవా సమితి సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## మండలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల వెరిఫికేషన్

శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండలంలో ఎన్టీఆర్ భరోసా15వేల రూపాయల పింఛన్ల వెరిఫికేషన్ మంగళవారం మండలంలోని ఎకులనాగేపల్లి,లోలూరు,వెస్ట్ నరసాపురం,చిన్న జలాలపురం గ్రామాలలో చేపట్టారు.కర్నూలు వైద్య బృందం ఆధ్వర్యంలో లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పరిశీలన చేపడుతున్నారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం డీఎంకు వినతి



కదిరి, మేజర్ న్యూస్: కదిరి డిపో లో నెలకొన్న సమస్యలు పరిష్కారం కోరుతూ కదిరి డిపో ఎంప్లాయిస్ యూనియన్ కమిటీ స్థానిక డిపో మేనేజర్ మైనుద్దీన్ కి సమస్యల వినతి పత్రాన్ని మంగళవారం అందజేశారు. ఎంప్లాయిస్ యూనియన్ కదిరి డిపో అధ్యక్షులు కే దివాకర్, డిపో కార్యదర్శి పి శంకరప్ప, డిపో కోశాధికారి కే. హరికుమార్, ప్రచార కార్యదర్శి, సుధీందర్ స్వామి, డిపో మేనేజర్ కి సమస్యల వినతి పత్రాన్ని అందించారు. కదిరి డిపో లో పనిచేస్తున్న ఏ డి సి, కంట్రోలర్లు, సప్లింగ్ వెంటనే చేపట్టాలని, కండక్టర్లు, డ్రైవర్ల నూతన చార్ట్ వేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. గ్యారేజ్ లో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరారు. డిపో మేనేజర్ వెంటనే స్పందించి సమస్యల పరిష్కారం కొరకు చొరవ చూపాలని డిమాండ్ చేశారు.

## మాజీ సీఎం జగన్‌పై మండిపడిన మాజీ టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి రాజేంద్ర



నార్పల,మేజర్ న్యూస్ : రాష్ట్ర మాజీ సీఎం వైయస్ జగన్ పై అనంతపురం మాజీ టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి రాజేంద్ర మండిపడ్డారు.ఈ సందర్భంగా రాజేంద్ర మాట్లాడుతూ వైసిపి 5 ఏండ్లు అధికారంలో ఉన్నప్పుడు విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వడానికి చేతులురాని జగన్ కు అధికారం ఊడిపోయాక విద్యార్థులు గుర్తుకు వచ్చారా అని మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్ మెంట్ ఎగ్గొట్టడంతో విద్యార్థుల తల్లిదండ్రులు అప్పు చేసి ఫీజులు కట్టారని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తీర్ణత సాధించిన కళాశాల యాజమాన్యం ఫీజు కట్టలేదనే కారణంతో సర్టిఫికెట్ లు ఇవ్వడం లేదని జగన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళిన అధికారంలో ఉండి కూడా ఏం చేయలేదనీ విద్యార్థుల ప్రశ్నలకు సమాధానం చెప్పాలని తెలియజేశారు.విద్యార్థుల కోసం నిత్యం విద్యార్థుల వెంట నడుస్తామని తెలుగుదేశం పార్టీ అనుబంధ సంస్థ టిఎన్ఎస్ఎఫ్ నాయకులు తెలియజేశారు.

## 7న బహిరంగ వేలం

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణంలో బాధపడిన తరగతిగది స్థానంలో వికలాంగ పిల్లల కోసం భవిత కేంద్రాన్ని నిర్మించడానికి ఆర్డిటి సంస్థ ముందు కొచ్చినట్లు ఎంపీడీవో రాబర్ట్ విల్సన్ తెలిపారు. అందులో భాగంగానే పాతబడిన భవనం కూల్చివే యడం జరుగుతుం దని సైజ్ రాళ్లు, ఇనుప సామాగ్రి ఈనెల 7వ తేదీన ఉదయం 11 గంటలకు వేలం పాట నిర్వహించడం జరుగుతుందని, వేలంలో పాల్గొనే వారు 5000 చెల్లించి పాల్గొనవచ్చని ఎంపీడీవో తెలియజేశారు.



# స్మార్ట్ మీటర్ల ఏర్పాటుపై కూటమి ప్రభుత్వం వైఖరి విడ్డూరం

### – సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లు వద్దని అధికారంలోకి రాగానే ఇప్పుడు అవేముద్దని ఏపీ ప్రభుత్వం వత్తాసు పలుకుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ ఎద్దేవా చేశారు. మంగళవారం నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లోని జిల్లా కార్యాలయంలో జిల్లా సమితి సమావేశం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సి మల్లికార్జున అధ్యక్షత జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్, సిపిఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్లో ఏపీ డబుల్ ఇంజన్ సర్కార్ కు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో అభివృద్ధి శూన్యమని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి ఏ మాత్రం ప్రాధాన్యత ఇవ్వకపోయినా సీఎం చంద్రబాబు నాయుడు కేంద్రాన్ని పొగుడటం సరైనది కాదన్నారు. స్మార్ట్ మీటర్లు ఏర్పాటుతో 25 సంవత్సరాల పాటు విద్యుత్ వినియోగదారులకు 1,10,000 కోట్ల భారం పడుతుందని,. అతనితో అగ్రిమెంట్ రద్దు చేయమని అడిగితే చంద్రబాబు మాత్రం ఆ విషయంపై ఏమి మాట్లాడటం లేదన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లు వద్దని ప్రస్తుతం స్మార్ట్ మీటర్లు కావాలని అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వ విధివిధానలు, మతోన్మాద, లపై మార్చి 23 నుంచి ఏప్రిల్ 14 వరకు దేశవ్యాప్తంగా తన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. అమిత్ షా బహిరంగ సమావేశంలో ఆంధ్ర రాష్ట్రానికి మూడు లక్షల కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందించామని చెప్పారన్నారు. మరో వైపు కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలు రైతులకు పంట పెట్టుబడి కింద రూ . 20వేలు ఇస్తామన్నారని నేటికీ అది అమలు కాలేదు అన్నారు. విద్యార్థులకు సైతం ఫీజు రియంబర్మెంట్ అమలు చేస్తామని హామీ కాలేదని,




స్టూడెంట్ ఫీజు రియంబర్స్మెంట్ పై కొన్ని కళాశాలలో విద్యార్థులు పై ఒత్తిడి చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు ఎత్తు 135 అడుగులకు మాత్రమే నిధులు మంజూరు చేస్తామని కచ్చితంగా చెప్పడం జరిగిందన్నారు . కనీసం 150 అడుగుల ఎత్తు నిర్మిస్తేనే నీరు రాయలసీమ, ఉత్తరాంధ్ర,గోదావరి పుష్కలంగా నీరు వస్తూ 960 మెగావాట్ల విద్యుత్తు వస్తుందన్నారు. ఏపీలో డబ్బులు ఇంజన్ సర్కార్ ఉన్నప్పటికీ అభివృద్ధి శూన్యమన్నారు. జనవరి 25వ తేదీన విడుదల చేసిన జీవోలో ఇంటి పట్టాలు ఇచ్చిన వారికి ఈసారి ఇవ్వడం లేదన్నారు. వైకాపా ప్రభుత్వం గతంలో 32 లక్షల మందికి పట్టాలిచ్చామని చెప్పడం జరిగిందని,అందులో కొంతమందికి పట్టాలు ఇచ్చిన ఇండ్ల నిర్మాణం చేసుకోలేదన్నారు. 26 జిల్లాల్లో ఏకైక కార్యక్రమంలో భాగంగా పట్టణాలలో రెండు సెంట్లు గ్రామీణ స్థాయిలో మూడు సెంట్లు నిర్మాణానికి నాలుగు లక్షలు బదులు ఐదు లక్షల ఇవ్వాలన్నారు. ఈ విషయాలపై గ్రామీణ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు కమిటీలు వేసుకొని పార్టీని బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈనెల 17వ తేదీన పులివెందులలో పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని చేపడుతున్నామని, ఈ నెలాఖరులో సత్య సాయి జిల్లాలో నాలుగు వేలకు మంది పైగా నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు పి నారాయణస్వామి, పుట్టపర్తి జిల్లా సహాయ కార్యదర్శి వేమయ్య, ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి జే రాజారెడ్డి, కౌలు రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాటమయ్య, పాల్గొన్నారు.

# లక్షల డప్పులు.. వేల గొంతుకలు

### – మాదిగల సంస్కృతి భారీ మహా ప్రదర్శన పోస్టర్లు రిలీజ్

**తాడిపత్రి మేజర్ న్యూస్:**పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు యాడికి మండలంలో మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు జి నరసింహులు, మండలఉపాధ్యక్షులు యన్ సూర్యుడు, ఆధ్వర్యంలో హైదరాబాద్ లో ఫిబ్రవరి 7 జరిగే లక్షల డప్పులు వేల గొంతుకలు మాదిగల సంస్కృతి భారీ మహా ప్రదర్శన గోడ పోస్టర్లు రిలీజ్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గోడ పోస్టర్లు రిలీజ్ కార్యక్రమానికి లితాడిపత్రి నియోజకవర్ ఎమ్మార్పీఎస్ కో ఇన్చార్జ్ ఎంపీ పుల్లయ్య మాదిగ , యాడికి మండలం సిపిఐ ప్రధాన కార్యదర్శి జిల్లా మైనార్టీ కార్యవర్గ సభ్యుడు లిజూటూరు రఫీ,స్టాంప్ రైటర్ జూటూరుఅబ్దుల్ రజాక్ ,ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 1994 సంవత్సరం నుంచి నేటి వరకు ఏబిసిడి వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటాన్ని చూసి లిన్యాయదేవతలి నాయపోరాటానికి తీర్పుతోమద్దతు తెలిపినది అనడానికి, గడచిన సంవత్సరం 2024 ఆగస్టు ఒకటో తారీకున అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు7 గురితో కూడిన ధర్మారం జస్టిస్ చంద్రచూడ్ ఏబిసిడి వర్గీకరణ కనుకూలమైన తీర్పు ఇచ్చినారు. అయినా కూడా అమలుపరిచే విధానంలో ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం కమిషన్ పేరుతో కాలయాపన చేస్తున్న తీరుకు మరియు మిగతా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కలయాపన లేకుండా సుప్రీంకోర్టు తీర్పును అమలులోకి తీసుకొని ఏబిసిడి వర్గీకరణ అమలు చేయాలని, ఈనెల ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్షల డప్పులు వేల



గొంతుకలు మహా ప్రదర్శనకు యాడికి మండలంలోని మాదిగ మరియు మాదిగ ఉపకులాల వారు డప్పు కళాకారులు మరియు మాదిగ ఉద్యోగస్తులు కూడా డప్పులు కొని సంకనేసుకుని హైదరాబాద్ లో మోత మోగించాలి డప్పుల మోత శబ్దానికి వ్యతిరేక శక్తుల గుండెల్లో రైలు పరిగెత్తాలి కనుక మన మండలం నుంచి రండి కదలి రండి హైదరాబాదుకు అని పిలుపునివ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో జి కుల్లాయప్ప మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు , జి రామాంజనేయులు మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు, కోన ఉప్పల పాడు గాంధీ మాదిగ, కమలపాడు వెంకట రమణయ్య మాదిగ, కోన ఉప్పలపాడు టైలర్ పుల్లయ్య మాదిగ, వేములపాడు బాలాజీ మాదిగ, పిన్నేపల్లి మారెన్న మాదిగ, పిన్నేపల్లి రాజా మాదిగ, నగరూరు సూరి మాదిగ, కోన ఉప్పలపాడు బాలు మాదిగ, కోన ఉప్పలపాడు వెంకటరాముడు మాదిగ, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.